అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 16-7-2023

సంపుటి : 9 సంచిక : 196 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

కేరళ మరో ప్రత్యేకత

చంద్రయాన్-3 విజయవంతంలో మూడు కేరళ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర



వివరాలు 7లో

పరువునష్టం కేసులో సుప్రీంకు రాహుల్



న్యూఢిల్లీ : మోడీ ఇంటిపేరు వ్యాఖ్యలపై పరువునష్టం కేసులో తనకు విధించిన శిక్షపై స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తూ గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఎందుకు ఉంటోందో... అంటూ 2019 ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ పరువు నష్టం దావా వేశారు. ఈ ఏడాది మార్చి 23న సూరత్ కోర్టు ఈ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీని దోషిగా తేలుస్తూ.. రెండేండ్ల జైలు శిక్ష విధించింది. తీర్పు రావడం, ఆ మరుసటి రోజు అంటే మార్చి 24న ఆయన లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు పడటం అంతా చకచకా జరిగిపోయాయి. దోష నిర్ధారణపై స్టే ఇవ్వాలంటూ రాహుల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా ఆయనకు చుక్కెదురైంది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టు తలుపుతట్టారు. కాగా, సుప్రీంకోర్టు కూడా రాహుల్ శిక్షపై స్టే విధించేందుకు నిరాకరిస్తే ఆయనను అరెస్టు చేసే అవకాశాలున్నాయని, వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాహుల్‌కు ఉండదని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

ఆ మసీదులో నమాజ్ చేయకూడదట!

కలెక్టర్ అసాధారణ ఆదేశం

- అది వివాదాస్పద స్థలమని బుకాయింపు
- హైకోర్టును ఆశ్రయించిన మసీదు ట్రస్ట్, వక్ఫ్ బోర్డు

13లో..



యూసీసీపై సంఘటిత పోరు

ఎన్నికల వేళ కాషాయ కుతంత్రాలు

- ప్రజల్లో చీలిక తేవడమే బీజెపి లక్ష్యం
- కోజికోడ్ జాతీయ సెమినార్‌ను ప్రారంభిస్తూ ఏచూరి



కొజికోడ్ : అడుగడుగునా జీవన వైవిధ్యంతో వికసిస్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న భారతావనిలో దేశ ప్రజలందరికీ వారి సంస్కృతీ, సాంప్రదాయాలను గౌరవించకుండా ఒకే కోడ్ అమల్జేస్తామంటే అది విచ్ఛిన్నానికి దారితీస్తుందని, ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తుందని సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి హెచ్చరించారు. తొమ్మిదేండ్లు నిద్ర నటించి ఇప్పుడు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) పేరుతో బీజేపీ చేస్తున్న కుతంత్రాలను సంఘటిత పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. యూసీసీకి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొజికోడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్‌ను ఏచూరి ప్రారంభించారు. లౌకిక వాదులు, రాజ్యాంగ నిపుణులు, వివిధ సామాజిక తరగతుల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సెమినార్‌నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ .. మత పరంగా సమాజాన్ని చీల్చే లక్ష్యంతోనే బీజేపీ ప్రభుత్వం యూసీసీని ఏకపక్షంగా రుద్దేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశ వైవిధ్యతను పరిరక్షించడం, ఉమ్మడి పౌర స్మృతిని వ్యతిరేకించాలన్నదే సీపీఐ(ఎం) విధానమని స్పష్టం చేశారు. దీన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి ఇతర ఎజెండాలు వున్నాయని, ఇది పక్కా రాజకీయ ప్రణాళిక అని అన్నారు. దేశ బహుళత్వాన్ని పరిరక్షించడానికే ఈ సదస్సు అని పేర్కొన్నారు. వివిధ సామాజిక తరగతులు వారికి సంబంధించిన ...6లో

మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ మణిపూర్ గురించి మాట్లాడండి

ప్రధానిని ప్రశ్నిస్తూ 15 నుంచి 25 వరకు కోటి ఈ-మెయిల్స్, పోస్టు కార్డులు : ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ పిలుపు



వివరాలు 13లో

ఈయూ పార్లమెంట్ చర్చించింది



కానీ ప్రధాని నోట మాట లేదు : మణిపూర్‌పై రాహుల్

వివరాలు 13లో

పవర్ వార్





నువ్వు కరెంటు వైర్లు పట్టుకో అంటే లేదు లేదు నువ్వే కరెంటు వైర్లు పట్టుకో అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కత్తులు దూసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఇక ఎలాంటి ప్రజా సమస్యలు లేనట్టు దీనిచుట్టూనే రాజకీయాన్ని తిప్పుతున్నారు. దానికోసం రోడ్ల మీదికొచ్చి పోటాపోటీగా ఆందోళనలు, దిష్టిబొమ్మల దహనాలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఇలాంటి మాటల తూటాలే పేలాయి. ఉనికిలో లేని బీజేపీని బూచిగా చూపి, ఆపార్టీకి ఎక్కడ లేని క్రేజ్‌ను బీఆర్ఎస్ పార్టీ తెచ్చిపెట్టింది. ఇప్పుడు కర్నాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ విమర్శ, ప్రతివిమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మరింత వేగంగా జనంలోకి వెళ్లాలని ఉవ్విళ్లూరుతుంది. అంతిమంగా ఈ మూడు పార్టీలు ఇప్పటి నుంచే ఎలక్షన్ ఫీవర్‌లోకి వెళ్లిపోయి, జనం సమస్యల్ని గాలికొదిలేయడం గమనార్హం!

కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్తు రద్దే

మూడు గంటల కరెంట్‌పై గ్రామాల్లో చర్చించాలి

- 17 నుంచి రైతువేదికల వద్దే సమావేశాలు : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్ రద్దే. రైతన్నలకు మూడు గంటల విద్యుత్ చాలన్న ఆ పార్టీ విధానంపై ప్రతి గ్రామంలో చర్చ జరగాలి.ఇదే అంశాన్ని విస్తతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ఈనెల17 నుంచి పది రోజులపాటు రైతు వేదికల వద్ద సమావేశాలు నిర్వహించాలి. కాంగ్రెస్ కరెంటు కుట్రలపై ప్రతి గ్రామంలో చర్చ జరగాలి. ఎకరానికి గంట విద్యుత్తుచాలన్న కాంగ్రెస్ నేతల మాటలు రైతులను అవమానించడమే. రైతులను అవమానించిన ఆపార్టీ రైతాంగానికి క్షమాపణ చెప్పేలా తీర్మానాలు చేయాలి. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా? కరెంట్ వెలుగుల బీఆర్ఎస్ కావాలా? తెలంగాణ రైతులు తేల్చుకోవాలని చెప్పాలి' అంటూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు మంత్రి కేటీఆర్ రైతులకు సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులతో శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ విషయంలో ఆ పార్టీ తన అసలు స్వరూపాన్ని బయట పెట్టుకున్నదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 95 శాతం మంది రైతన్నలకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలని, ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకువెళ్లాలని ...13లో

> "'బీఆర్ఎస్ పార్టీ మూడు పంటలు కావాలా?, కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు కావాలా' అనే నినాదంతో కదం తొక్కాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం"

24 గంటల విద్యుత్ ఇచ్చిన సబ్‌స్టేషన్ల పరిధిలో మేం ఓట్లడగం

ఇవ్వని సబ్ స్టేషన్ల పరిధిలో బీఆర్ఎస్ ఓట్లు అడగొద్దు

- వెలుగులు నింపింది నిజమైతే, కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేయాలి
- బీఆర్ఎస్ సిట్టింగ్‌లకే సీట్లు ఇవ్వాలి : రేవంత్‌రెడ్డి సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'మంత్రులు, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నట్టు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే ఆ సబ్‌స్టేషన్‌ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు. 24 గంటల కరెంట్ ఇవ్వని సబ్‌స్టేషన్‌ల పరిధిలో బీఆర్ఎస్ ఓట్లు అడగొద్దు. దీనికి బీఆర్ఎస్ సిద్ధమా? ఈ విషయంలో ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రతి సబ్‌స్టేషన్ దగ్గర గ్రామ సభలు పెడదాం, రచ్చబండ నిర్వహిద్దాం. రైతులతో చర్చ పెడదాం.రండి చర్చకు సిద్ధంగా ఉన్నాం అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ నేతల అరుపుల్లో ఓటమి ఆర్తనాదాలు వినిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ మా సవాలుకు సిద్ధమైతే, తెలంగాణ రాష్ట్రంలో 3500 సబ్ స్టేషన్లు ఉన్నాయనీ, అక్కడే తేల్చుకుందాం రావాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి, చిన్నారెడ్డి, సంపత్, హర్కర వేణుగోపాల్, ప్రీతమ్, రోహిన్‌రెడ్డితో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. రైతాంగానికి ఉచిత కరెంట్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని పునరుద్ఘాటించారు. శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు ...5లో

> "ప్రతి సబ్‌స్టేషన్ దగ్గర గ్రామ సభలు పెడదాం, రచ్చబండ నిర్వహిద్దాం. రైతులతో చర్చ పెడదాం.రండి చర్చకు సిద్ధంగా ఉన్నాం అని రేవంత్‌రెడ్డి సవాల్"

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంపు

ఈనెల నుంచే వర్తింపచేయాలని సర్కారు నిర్ణయం

- రాష్ట్రవ్యాప్తంగా 54,201 మందికి ప్రయోజనం
- నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి
- తొలిమెట్టు విజయవంతం కోసం వార్షిక ప్రణాళిక
- విద్యార్థుల్లో సామర్థ్యాన్ని గుర్తించేందుకు ఏటా అచీవ్‌మెంట్ సర్వే
- వారంలో యూనిఫారాలు అందించకుంటే బాధ్యులపై చర్యలు : అధికారులకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్చరిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. పెంచిన వేతనాలను ఈ నెల నుంచే అందజేయనున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. వేతనాలను పెంచడం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న 54,201 మంది కుక్-కమ్ హెల్పర్లకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయడం ద్వారా ఏడాదికి రూ.108.40 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రస్తుతం నెలకు రూ.వెయ్యి గౌరవ వేతనం పొందుతున్నారు. వారి వేతనాన్ని రూ.రెండు వేలు పెంచుతున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో జులై నుంచి వారి వేతనం పెరుగుతుండడంతో ఆగస్టులో వారు రూ.మూడు వేల గౌరవ వేతనం తీసుకుంటారు. శనివారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో నిర్వహించిన జిల్లా విద్యాశాఖాధికారుల (డీఈవో) సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలనీ, పర్యవేక్షణ పెంచాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో ...13లో

ఏమరపాటొద్దు..ఎక్కడా వెనక్కి తగ్గొద్దు..

ఏ చిన్న అవకాశాన్నీ వదలొద్దు...కాంగ్రెస్, బీజేపీలను ఏకిపారేయండి

- నేతలు,ప్రజా ప్రతినిధులకు గులాబీ బాస్ ఆదేశాలు
- వరస ప్రెస్‌మీట్లు..నిరసనలు, ధర్నాల పరంపర అందులో భాగమే
- ఎన్నికల దాకా బీఆర్ఎస్ వ్యూహమిదే



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి...' అనే నానుడిని ఎవరు ఎంత బాగా ఒంటపట్టించుకున్నారో తెలియదుగానీ... గులాబీ బాస్ కేసీఆర్ మాత్రం ఈ సూత్రాన్ని పక్కాగా పాటిస్తున్నారు. మరో మూడు నాలుగు నెలల్లో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలను ఎక్కడ దొరికితే అక్కడ ఏకిపారేయండంటూ ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారని తెలుస్తోంది. అది రాజకీయమైనా, ప్రజా సమస్యలైనా, విధానపర నిర్ణయాలైనా వదలకుండా ఆ రెండు పార్టీలను గుక్క తిప్పుకోకుండా చేయాలంటూ సీఎం సూచించారు. తనతోపాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొదలుకుని.. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ఇదే సూత్రాన్ని పక్కాగా పాటించి అమలు చేయాలంటూ కారు సారు ఆదేశాలు జారీ చేశారు. అందుకు భిన్నంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించినట్టు వినికిడి.

పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి... ఉచిత విద్యుత్‌పై ఇటీవల అమెరికాలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సంగతి విదితమే. ఈ క్రమంలో ఆయన అక్కడి నుంచి రావటానికి ముందే, క్షణాల మీద స్పందించిన బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఆ పార్టీ వర్కింగ్ ...13లో

జీపీ కార్మికుల గోడు

వినూత్న రూపాల్లో నిరసన — రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన సమ్మె

నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం వినూత్న రూపాల్లో ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. తమ గోడు వినాలని.. వేడుకున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 10వ రోజుకు చేరుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరులో కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేశారు. అశ్వారావుపేటలో 10 సంఖ్య ఆకారంలో కూర్చుని నిరసన తెలిపారు. బూర్గంపాడులో బిక్షాటన చేపట్టారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో వంటావార్పు నిర్వహించారు.ఆసిఫాబాద్‌లో పచ్చగడ్డి తిని నిరసన తెలిపారు. ఇంద్రవెల్లిలో కార్మికులకు మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మద్దతు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో అంబేద్కర్‌చౌక్‌లో పంచాయతీ ...13లో





మోదానీ నుంచి దేశాన్ని కాపాడండి

న్యాయవ్యవస్థ సకాలంలో స్పందించాలి

- మేం ఆందోళన జీవులమే...
- ప్రముఖ పర్యావరణ వేత్త మేధాపాట్కర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"భారతదేశ ఆర్థిక వ్యవస్థ కేవలం అదానీ, అంబానీలది మాత్రమే కాదు. దేశ సంపదను వారికి దోచిపెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ శక్తివంచన లేకుండా తాపత్రయపడుతున్నారు. కరోనా టైంలోనూ వారికే దేశ ఆర్థిక వ్యవస్థను ధారాదత్తం చేశారు. ఈ దేశ ఆర్థిక వ్యవస్థ పీడిత, తాడిత ప్రజలది కూడా. ఆ విషయాన్ని ప్రధాని మోడీ మర్చిపోయారు. దాన్ని గుర్తుచేయాల్సిన అవసరం వచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆ దిశగా చైతన్యవంతులు అవ్వాలి. దానికోసం మేం ఆందోళన జీవులుగానే బ్రతుకుతాం" అని నేషనల్ అలయెన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్ నాయకురాలు, ప్రముఖ పర్యావరణవేత్త మేధాపాట్కర్ అన్నారు. రాంమనోహర్ లోహియా సమతాన్యాస్, లోహియా విచార్ మంచ్ సంయుక్తాధ్వర్యంలో శనివారంనాడిక్కడి శ్రీకృష్ణదేవరాయ భాషా నిలయంలో 'రాజకీయాల్లో మధు ద్వయం' (తెలుగు, ఆంగ్లం) పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ప్రముఖ సోషలిస్ట్ నాయకులు మధు లిమాయే (1922-1995), మధు దండావతే (1924-2005) శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ పుస్తకాన్ని ప్రచురించారు. ఈ సందర్భంగా మేధాపాట్కర్ మాట్లాడుతూ ఆనాటి రాజకీయ పరిస్థితులు, విలువలను గుర్తుచేశారు. కుల, మత, వర్ణ, వర్గ, లింగ భేదం లేని సమాజాన్ని సోషలిస్టులు కాంక్షిస్తున్నారని తెలిపారు. కానీ ఇప్పటి రాజకీయాలు దీనికి పూర్తి భిన్నంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్‌బ్యాంక్ రాజకీయాలు పెరిగాయనీ, విధానాలు లేని రాజకీయాలు అధికారంలోకి వస్తున్నాయని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ కంటే ఇప్పుడు మరింత ప్రమాదకరమైన ఎమర్జెన్సీ దేశంలో నడుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని చెప్పారు. "ఇప్పుడు ఇక్కడ ఉన్నాం. రేపు ఏ జైలులో ఉంటామో తెలీదు" అని కేంద్రం అమలు చేస్తున్న 'ఉపా' చట్టాన్ని ప్రస్తావిస్తూ అన్నారు. ఎలాంటి ట్రయల్స్ లేకుండా ఆదివాసీ నేతలు మొదలు ఢిల్లీ ప్రొఫెసర్ల వరకు ఈ చట్టం ద్వారా ఏండ్ల తరబడి జైళ్లలో వేస్తున్నారనీ, ఇంతకంటే దుర్మార్గం ఏముందని ప్రశ్నించారు. విధాన వ్యతిరేకతను కేంద్రంలోని ...13లో

నవతెలంగాణ

హస్తానికి అవకాశమిస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే..

'కరెంటు'ను పట్టుకున్న కాంగ్రెస్‌కు షాక్ తగిలింది..:

మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి ఎద్దేవా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశమిస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరవుతుందని మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'కరెంటు'ను పట్టుకున్న ఆ పార్టీకి ఇప్పుడు షాక్ తగిలిందంటూ పీసీసీ చీఫ్ రేవంత్‌ను ఉద్దేశించి వారు ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ తదితరులతో కలిసి మంత్రులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ హయాంలో ఆనాటి విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా మొదట చంద్రబాబుకు లేఖ రాసింది కేసీఆరేనని గుర్తు చేశారు. ఆ విషయంలో ఆయన చంద్రబాబుతో విబేధించారని తెలిపారు. అప్పుడే తెలంగాణ ఉద్యమానికి పునాది పడిందని చెప్పారు. ఇలాంటి వాస్తవాలన్నింటినీ విస్మరించిన కాంగ్రెస్ నేతలు... అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో హస్తం పార్టీ ఏలుబడిలో రైతులు, ప్రజలు ఎంతగా కరెంటు కష్టాలను అనుభవించారో అందరికీ తెలుసునన్నారు. ఆనాడు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల పరిస్థితేంటి..? ఈనాటి విద్యుత్ వెలుగుల ప్రస్థానమేంటో తెలియదా? అని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో జానారెడ్డి ఒకప్పుడు 24 గంటల కరెంటుపై తమ ప్రభుత్వానికి సవాల్ విసిరి, ఆ తర్వాత నాలుక్కరుచుకున్నారని విమర్శించారు. కొన్ని సాంకేతిక కారణాలతో పదిహేను నిమిషాలో, అరగంటో కరెంటు పోతే లాగ్ బుక్కులంటూ కాంగ్రెస్ నేతలు రాజకీయం చేయటం శోచనీయమన్నారు. కరెంటు కొనుగోళ్లనేవి పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో కొనసాగుతాయని వివరించారు. అందువల్ల పైరవీలు, దందాలు, కమీషన్లకు అసలు ఆస్కారమే ఉండబోదని స్పష్టం చేశారు. ఇలాంటి విషయాలు తెలియని కాంగ్రెస్ నేతలు మూర్ఖుల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు అధిష్టానాలు ఢిల్లీలో ఉంటాయనీ, అందు వల్ల హైకమాండ్ ఏది చెబితే అది చేయటమే ఆ పార్టీల పనంటూ విమర్శించారు. కానీ బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణాయే ఆత్మని తెలిపారు.

జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్, తద్వారా చంద్రబాబు తెలంగాణను వదిలిపోవటానికి కారణమయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తన అవగాహనా రాహిత్యంతో కాంగ్రెస్‌కు ఇక్కట్లు తెచ్చి పెడుతున్నారని అన్నారు. ఒకరకంగా ఇది మంచిదేననీ, ఎన్నికల కంటే ముందే ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ వైఖరిని ఆయన బయటపెట్టారని తెలిపారు. అసలు కాంగ్రెస్ హయాంలో 24 గంటల విద్యుత్‌ను ఎప్పుడైనా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. వైఎస్ హయాంలో సైతం పది గంటలకు మించి కరెంటు సరఫరా చేయలేదన్నారు. కాంగ్రెస్‌కు ఉచిత విద్యుత్ అనేది పేటెంట్ కాదు.. ఆ పార్టీకి అవినీతి పేటెంట్ అంటూ విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 24 గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తామంటున్న కాంగ్రెస్ నేతలు.. ముందు తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దాన్ని అమలు చేసి చూపించాలంటూ సవాల్ విసిరారు. లాగ్ బుక్కుల గురించి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విసిరిన సవాల్‌పై స్పందిస్తూ... ఆయన గతంలో కూడా అనేకసార్లు సవాళ్లు విసిరారు.. అంతే తప్ప ఆయన విమర్శల్లో నిజం లేదని కొట్టిపారేశారు. విద్యుత్ టెండర్లలో గోల్‌మాల్ జరిగిందంటూ చెబుతున్న కాంగ్రెస్ నేతలు... ఎప్పుడు, ఎక్కడ ఎంత గోల్‌మాల్ జరిగిందో చెప్పాలంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత ఆదిత్య పథకంలో చేరతారా? అని అడగ్గా... 'రాష్ట్రానికి, ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ఉంటే ఓకే.. లేదంటే మెడపైన కత్తి పెట్టినా చేరబోం...' అంటూ సమాధానమిచ్చారు. నష్టాల్లో ఉన్న డిస్కాములను లాభాల్లో తీసుకు రావటానికి ఏం చేయబోతున్నారని అడగ్గా... 'ప్రభుత్వరంగ సంస్థలకు లాభాలే పరమావధి కాదు.. అవి ప్రజలకు సేవ చేయటానికే ఉన్నాయి...' అని వ్యాఖ్యానించారు.

జర్నలిస్టుల కొరకు ఎం.ఏ జర్నలిజం కోర్సు :మీడియా అకాడమీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మీడియా అకాడమీ- బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్వహిస్తున్న ఎం.ఏ (జర్నలిజం) 2023-24 విద్యా సంవత్సరం కోర్సులో చేరే వర్కింగ్ జర్నలిస్టులకు మొత్తం ఫీజులో 50 శాతం ఫీజును అకాడమీ భరిస్తుందని మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కోర్సులో చేరే ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును జూలై 31లోగా పంపాలి. జర్నలిస్టు తాను పంపిన దరఖాస్తు వివరాల కాపీని కార్యదర్శి, మీడియా అకాడమి, ఇంటి నెంబర్ 10-2-1, యఫ్డీసీ బిల్డింగ్, రెండో అంతస్తు, సమాచార భవన్, ఏ.సీ.గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ - 500 028నకు అందజేయాల్సి ఉంటుంది. తొలుత దరఖాస్తు చేసుకున్న 25 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుంది. రెండు సంవత్సరాల ఈ పీజీ కోర్సుకు బీ.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం ట్యూషన్ ఫీజు రూ.7,800, రెండో సంవత్సరం ఫీజు రూ.7,500లుగా యూనివర్సిటీ నిర్ణయించింది. వర్కింగ్ జర్నలిస్టు తాను పని చేసే సంస్థ నుంచి గుర్తింపు ఆధారాలను ఆన్‌లైన్‌లో సమర్పించిన వారు అకాడమీ అందించే 50 శాతం రాయితీని పొందగలుగుతారు. మిగతా 50 శాతం ఫీజును యూనివర్సిటీ వారు తెలిపిన విధంగా అందజేయాలి. దరఖాస్తు చేయాలనుకున్న జర్నలిస్టులు ఇతర వివరాలకు అంబేద్కర్ యూనివర్సిటీ వెబ్‌సైట్www.braouonline.in, www.braou చూడాలని సూచించారు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	శ్రీ బసవేశ్వర ట్రేడింగ్ కంపెనీ, ఎం.సంతోష్ కుమార్, రమాదేవి మల్లాపురం& ప్రకాష్ రావు మల్లాపురం/ షాపు నెం.352/బి శ్రీ కృపా మార్కెట్, హైదరాబాద్-500036/ 059605500683.	ఆస్తికి సంబంధించి షాపు నెం.352/బి, సర్వే నెం.127/1 మహబూబ్ మేన్షన్, మలక్‌పేట్, హైదరాబాద్ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.352, షెడ్యూల్ సి దక్షిణం: ప్లాట్ నెం.352 షెడ్యూల్ ఎ తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి యొక్క ఆస్తి అన్ని రకాల భవనాల నిర్మాణాలు, హక్కులు, బిగింపులు, ఫిట్టింగ్స్, ప్లాంట్ అండ్ మెషినరీని కలుపుకొని వర్తమానంలో మరియు భవిష్యత్‌లో భూమికి అటాచ్ చేయబడివి కలుపుకొని పేర్కొనబడినది/ భౌతిక స్వాధీనతా తేది: 12,జూలై,2023	28-10-2022 Rs. 81,87,187.00/-	మహబూబ్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:15,జులై, 2023
ప్రదేశం:హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఇంటర్ విద్యలో బదిలీలు చేపట్టాలి

సీఎం కేసీఆర్‌కు టిగ్లా లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియేట్ విద్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు (బోధన, బోధనేతర) బదిలీలు చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియెట్ లెక్చరర్ల అసోసియేషన్ (టిగ్లా) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ లేఖ రాశారు. ఉద్యోగులకు ఐదేండ్లుగా బదిలీలు జరగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతూ మానసిక వేదనను అనుభవిస్తున్నారని తెలిపారు.

ఉద్యోగులకు బదిలీలతో వ్యక్తిగత అవసరాల తోపాటు, వృత్తి నిర్వహణ సామర్థ్యం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం 2018, జూన్ చివరలో ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదిలీలకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. అప్పుడు దాదాపు 500 మంది ఉద్యోగులకు బదిలీలతో న్యాయం జరిగిందని తెలిపారు. 2016, 2017లో జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు వచ్చాయని పేర్కొన్నారు. బదిలీలకు కనీస సర్వీసు రెండేండ్లు ఉండటం వల్ల 2018లో నిర్వహించిన బదిలీల్లో వారికి అవకాశం రాలేదని వివరించారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయస్సును 58 ఏండ్ల నుంచి 61 ఏండ్లకు పెంచిందని తెలిపారు.

317 జీవో అమలు చేయడం వల్ల కుటుంబాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య పరంగా, ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం గత 23 ఏండ్లుగా కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తున్న 3,600 మందిలో 3,096 మంది రెగ్యులరైజ్ అయ్యారని వివరించారు. వారు బదిలీల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా 1,400 మంది జూనియర్ లెక్చరర్ల పోస్టులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిందనీ, నియామక పరీక్షలను సెప్టెంబర్‌లో నిర్వహిస్తుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం బదిలీలపై సానుకూలంగా స్పందించి ఇంటర్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదిలీలకు అవకాశం కల్పించకపోతే వారు తీవ్రంగా నష్టం జరిగే అవకాశముందని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు 'జీరో సర్వీస్'తో బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు.

పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

- రెండు ఐటీ ఉద్యోగాల్లో ఒకటి తెలంగాణలోనే
- ఎన్ఆర్ఐలకు ఎమ్మెల్సీ కవిత పిలుపు
- ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్‌లో బోనాల ఉత్సవాలకు హాజరు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'దేశంలో రెండు ఐటీ ఉద్యోగాలు ఉంటే అందులో ఒకటి తెలంగాణలోనే ఉంటుంది. స్వదేశానికి తిరిగి వచ్చి తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం' అంటూ ఎన్ఆర్ఐలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అన్ని సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్‌లో భారత్ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన ఎన్ఆర్ఐల నివాసాల్లో బోనాలను అలంకరించుకుని స్థానిక దేవాలయానికి భారత్ జాగృతి కార్యకర్తలతో కలిసి కవిత చేరుకున్నారు. అక్కడ బోనాలను సమర్పించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ నాటికి ఐటీ పరిశ్రమలో తెలంగాణలో 3.5 లక్షల ఉద్యోగాలు ఉంటే ప్రస్తుతం 9.5లక్షలకుపైగా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపదను పెంచి నిరుపేదలకు పంచుతున్నదన్నారు. జీఎస్డీపీలో జాతీయ సగటు కంటే తెలంగాణ ఎక్కువ నమోదు చేసిందని చెప్పారు. ఆ దేశ చట్టాలను గౌరవిస్తూ ఉన్నతంగా జీవించాలని, సామాజిక సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆస్ట్రేలియా రాజకీయాల్లో భారతీయులు రాణిస్తుండడం గర్వకారణమన్నారు. బోనాల ఉత్సవాల్లో తెలంగాణ జాగృతి ఆస్ట్రేలియా విభాగం అధ్యక్షులు శ్రీకర్‌రెడ్డి అందెం, బీఆర్ఎస్ ఆస్ట్రేలియా విభాగం అధ్యక్షులు కాసర్ల నాగేందర్‌రెడ్డి, బీటీపీ ప్రెసిడెంట్ కిషోర్, నాయకులు విజయ్ కోరబోయిన, స్వప్నదోమ, విరించిరెడ్డి పాల్గొన్నారు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	నైలపు రాజేశ్వర్/ సతీష్ నైలపు/ LBHYD00004910821	(లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన విధంగా/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం పాక్షికంగా నిర్మాణం పూర్తయిన అపార్ట్‌మెంట్ నెం.206, రెండో అంతస్తు, బ్లాక్-సి, విస్తీర్ణం 579చ.అ. నిర్మిత విస్తీర్ణం 162చ.అ. కామన్‌ఏరియా, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 26చ.గ. స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎ.4.00గుంటలు,మరియు రిజర్వ్ సింగిల్ కారు పార్కింగ్ స్లాట్ నెం.సి47, గ్రూప్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ "లోటస్ హెరామ్స్" సర్వే నెం.1,2 మరియు 88, అహ్మద్‌గూడ గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. ఫ్లాట్ యొక్క హక్కులు పైన పేర్కొన్న విధంగా ఉన్నవి మరియు దీని బయటి భాగానికి ఎలాంటి హక్కు లేకుండా ఉన్నవి, మొత్తం విస్తీర్ణం ఎ.4.00 గుంటలు, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 26చ.గ. మొత్తం కలుపుకొని ఈ డీడ్ ప్రకారం నిర్మాణం పేర్కొనబడింది (విస్తీర్ణం యొక్క కొలతలు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గ్రామం మరియు సర్వే నెం.15, తూర్పు: సర్వే నెంబర్లు 6,7 మరియు 12లోని స్థలం, పడమర: రోడ్డు/ భౌతిక స్వాధీనతా తేది: 10-07-2023.	25.06.2021 Rs. 19,21,921.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:15,జులై, 2023
ప్రదేశం:హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఫారం యుఆర్‌సి-2

ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వాటాల ద్వారా కంపెనీ (ప్రైవేట్‌గా కంపెనీల చట్టం, 2013 లోని ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఎల్ఎల్‌పి నమోదుకాబడుతున్న మెస్సర్స్ శ్రీ వైష్ణోయి ప్రాజెక్ట్ కొల్లూరు ఎల్ఎల్‌పికు సంబంధించి రిజిస్ట్రార్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వారి కార్యాలయం, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానేసర్, గుర్గామ్, హర్యానా, ఇండియా-122052 వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించడమైనది కంపెనీలచట్టం, 2013లోని సెక్షన్ 366లోని ఉప-సెక్షన్ (2)నకు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

2) కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు : గోయింగ్ కన్సర్న్ ఆధారంగా మెస్సర్స్ శ్రీ వైష్ణోయి ప్రాజెక్ట్ కొల్లూరు ఎల్ఎల్‌పి (ఎల్ఎల్‌పి) యొక్క ప్రస్తుతమున్న వ్యాపారాన్ని కొనసాగించుటకు మరియు నిర్వహించుటకు.

3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ముసాయిదా ప్రతిని ఆఫీసు 1వ అంతస్తు, ప్లాట్ నెం.11& 12, అమర్ సొసైటీ, గుల్బలబేగంపేట్, కావూరి హిల్స్, యుకుత్‌పురా, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500023 వద్ద పరిశీలించుకోవచ్చును.

4) ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక (21 రోజుల) లోపల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వారి కార్యాలయం, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్అఫైర్స్ (ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మానేసర్ జిల్లా, గుర్గామ్, హర్యానా, ఇండియా-122052 వారికి వ్రాతపూర్వకంగా కంపెనీకి దీని ఆఫీసుకు వద్ద ఒక ప్రతితో మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ రాష్ట్రం కొరకు 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500068 వారికి తెలియజేయవలెను.

దరఖాస్తుదారు పేరు
మెసర్స్ శ్రీ వైష్ణోయి ప్రాజెక్ట్ కొల్లూరు ఎల్ఎల్‌పి
సం/-
రవి ప్రసాద్ యలిసాల
డిసిగ్నేటెడ్ పార్ట్‌నర్
డిపిఐఎన్: 01711023

తేది: 15 జులై, 2023

ఫారం A
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

"కెఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్" యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

1	కార్పొరేట్ డెటార్ పేరు	కె ఎల్ ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్
2	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	11/01/2011
3	ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డుచేసిన కార్పొరేట్ డెటార్ క్రింద అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు	U45400TG2011PLC072158
5	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	ఇ.నెం.2-56/డి/213/9ఎ & 9బి, ఫ్లాట్ నెం.4బి, కెఎల్ఎస్ఆర్ టవర్స్, అయ్యప్ప సొసైటీ, మదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500081
6	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	14.07.2023, ఎన్సీఎల్టీ, హైదరాబాద్‌చే ఉత్తర్వు ప్రకటన తేది (ఉత్తర్వు కాపీ ఎన్సీఎల్టీ వెబ్‌సైట్‌లో 14.07.2023న అప్‌లోడ్ చేయబడినది)
7	ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	10/01/2024 (14.07.2023 నుండి 180 రోజులు)
8	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	పేరు: మంజీత్ బుచ్చ ఐపి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-002/IP-N00808/2019-2020/12551
9	బోర్డుతో నమోదుచేయబడ్డట్లు ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: 5-9-91& 93, డోర్ నెం.204, 2వ అంతస్తు, శక్తిసాయి కాంప్లెక్స్, ఉదయ్ క్లినిక్ దగ్గర, చాపెల్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ-500001. Email: cirp.klsr@gmail.com Telephone No.:+919346955001
10	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	మంజీత్ బుచ్చ, కంపెనీ సెక్రటరీ, 5-9-91& 93, డోర్ నెం.204, 2వ అంతస్తు, శక్తిసాయి కాంప్లెక్స్, ఉదయ్ క్లినిక్ దగ్గర, చాపెల్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ-500001. E-mail: cirp.klsr@gmail.com Telephone No.:+919346955001
11	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	28/07/2023
12	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాజు (బి)లో క్రెడిటార్ల తరగతులు, ఏదైనా ఉన్నచో	ఈ స్టేజిలో క్రెడిటర్ల తరగతి నిర్ధారించబడలేదు
13	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు	వర్తించదు
14	సంబంధిత ఫారాలు మరియు అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	ఎ) ఫారాలను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు https://ibbi.gov.in/home/downloads బి) వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 14.07.2023న మెసర్స్ కె ఎల్ ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఆదేశించింది. (ఉత్తర్వు 14.07.2023న అప్‌లోడ్ చేయబడినది)

మెసర్స్ కె ఎల్ ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 28-07-2023న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలసినదిగా తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారిక్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంద్వారా దాఖలుచేయాలి.

ఎంట్రీ నెం.12 ఎదురుగా పేర్కొన్న లిస్ట్‌చేసినట్లుగా తరగతికి చెందిన ఫైనాన్షియల్ క్రెడిటర్, ఫారం సిఏ లో (స్పెసిఫై క్లాస్) యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీ నెం.13కు ఎదురుగా లిస్ట్‌చేసిన ముగ్గురు ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క ఎంపికను సూచిస్తుంది.

తప్పుడు లేదా తప్పుదోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

మంజీత్ బుచ్చ
IBBI/IPA-002/IP-N00808/2019-2020/12551
ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్
కె ఎల్ ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో
ఏఎఫ్ఏ చెల్లుబాటు 21.11.2023 వరకు

తేది: 15-07-2023
ప్రదేశం: హైదరాబాద్

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-I

3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001
at: Hyderabad
Case No.O.A. /22/2023

Between:
UNION BANK OF INDIA
stressed Asset Management Branch, Sultan Bazar, Koti, Hyd. ...Applicant

and

Sri T.V.Sandeep Kumar Reddy and others ...Defendants

To,
1. Smt. D. Anitha Reddy (D.6) W/o. Sri Prakash Reddy Aged: Major, Occ: Business H.No.8-2-618, Road No.11 Banjara Hills, Hyderabad-500 034.

SUMMONS

Whereas the OA No. 22 of 2023 was listed before the Hon'ble Presiding officer on 07.07.2023.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/ Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.341,15,73, 066.44 ps., (Rupees Three hundred and Forty One Crores Fifteen Lakhs Seventy Three thousand Sixty six and Forty Four paise only)**

in accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:-

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to desclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under seiral number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or desclosed under serial number 3A of the original application whithout the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and desposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the writeen statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, / **P.O. 17.08.2023 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

// BY COURT ORDER DRT-I //
Sd/- Registrar,
Debts Recovery Tribunal-I

IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.S. NO. 1092 OF 2020

Between :
M/s. ICICI Bank Limited Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep. by its Manager & P.O.A, Holder, Mr. Karthik Punna, S/o. Krishna Punna, Aged 29 years, Occ. Manager, R/o. Hyderabad. ...Plaintiff

And

Jangaiah Kondakalla
To,
Jangaiah Kondakalla
S/o. Lingaiah
Aged about : 59 years, Occ: Private Employee, R/o: H.No. 18-1-297/95/1, Uppuguda, Beside Panta Maisama Temple, Shivaji Nagar Charminar, Hyderabad-500053 **...Defendant**

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **14-08-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE HONURABLE COURT)
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 82

PUBLIC NOTICE

Loss of Id cards:-

This is to bring to the notice of the general public that, 1) ID Card of Mr. Malyala Teja Kumar, Field Executive issued by ICICI Bank Ltd., having ID Card No.2333858, has been found missing and /or lost on 13 th July 2023 and ID Card of 2) Ms. Madhavi Gajula, Telecaller issued by ICICI Bank Ltd., having ID Card No. 2308273 has been also found missing and /or lost on 13 th July 2023 and 3) ID Card of Mr. Akula Ramesh, Field Executive issued by ICICI Bank Ltd., having ID Card No. 2307683, has been foundmissing and /or lost on 13 th July 2023 and 4) ID Card of Mr. Mohammed Sabur Furqhan, Field Executive Issued by ICICI Bank Ltd., having ID Card No 2333440 has been Found Missing and/ or lost on 13 th July 2023. Anyone, who finds the said ID Cards, is requested to return the said ID Cards to the Manager M/s Coll-Man Services, Somajiguda, Hyderabad. Therefore, all the customers of ICICI Bank Limited are hereby notified not to make any payments to any unauthorized persons holding the said ID Card No.2333858, and ID Card No. 2308273, ID Card No. 2307683, ID Card No.2333440, Please take further notice that anybody making payment to any persons holding the said ID Cards shall do so at his/her own Costs, risk and peril and Coll-Man Services shall not be bound and/or responsible for any payments.

Date: 15-07-2023
Place: Hyderabad

Authorized Signatory
For Coll-Man Services

BEFORE THE HON BLE DEBTS RECOVERY TRIBUNAL-1 AT HYDERBAD

LA.No. 689 & 690 OF 2023
IN
OA No 736 OF 2019

Between
State Bank of India, Stressed Assets Recovery Branch, 2d Floor, TSRTC Commuter Amenity Center, Bus Terminal Complex. Koti, Hyderabad-500095, Represented by its Chief Manager ...Petitioner/Applicant Bank

And
1) Sri Ramesh Kumar Gotia (Died) ...Respondent/Def.No.1
2) Smt.G.Sujatha Ramesh W/o. Late Sri Ramesh Kumar Gotla ...Respondent No.2/ Proposed Def. No.2

SUBSTITUTED SERVICE OF NOTICE

To
R-2) Smt.G Sujatha Ramesh
W/o. Late Sri Ramesh Kumar Gotla, R/o.B-4, BSNL Quarters, Vinay Nagar Colony, Saidabad, Hyderabad-500 059.
Cell No.9703673362

Whereas, the Petitioner Bank filed IA No.689/2023 & IA No.690/2023 in OA No.736/2019 seeking to set aside the abatement and seeking to bring the legal heirs on record. The Notices sent in both the IAs have been returned undelivered and hence the Hon'ble Tribunal ordered paper publication in "Nava Telangana", Telugu daily and posted the case to 8.8.2023.

Given under my hand and the seal of this Tribunal on this 15th day of July. 2023

ASST REGISTRAR
Debts Recovery Tribunal-1:
5 Floor, Triveni Complex
Abids, Hyderabad-500 001

IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.S. NO. 1322 OF 2020

Between :
M/s. ICICI Bank Limited Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep. by its Manager & P.O.A. Holder, Mr. Karthik Punna S/o. Krishna Punna, Aged 29 years, Occ. Manager, R/o. Hyderabad. ...Plaintiff

And

Nilagiri Murthy
To,
Nilagiri Murthy S/o. Ravinder Nilagiri, Aged about : 33 years, Occ. Private Employee, R/o. #11-3-377/4/4/1/4, Bapuji Nagar, Near Lalitha Medical Shop, Parshigutta, Secunderabad-500061 **...Defendant**

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **14-08-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HONURABLE COURT//
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
#H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 82

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst We'll take you home

CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద సెక్యూర్డు ఆస్తుల అమ్మకం-(రూల్ 8(6) క్రింద నోటీసు) క్రింది సంతకందారులు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (హోమ్ ఫస్ట్) యొక్క అధీకృ అధికారిగా మాకు మీరు చెల్లించాల్సిన బాకీపడిన బకాయిలతో కలుపుతూ సబ్జెక్టు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాలను ప్రకారం షెడ్యూల్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోబడినది. పేర్కొన్నట్లు నిర్ణయించిన రిజర్వు ధరచే దిగువ పేర్కొన్న దినపత్రికలో మేము ప్రచురించిన వేలం ప్రకటనలో సమాచారం ఉన్నది, అది దిగువ పేర్కొన్న తేది నాటి నోటీసును దయచేసి పరిశీలించండి. దిగువ పేర్కొన్న తేదిన వేలం షెడ్యూల్ చేయబడినది. ఎవరైనా బిడ్డరుదారు కొరత ఉంటే వేలం సఫలీకృతం కాదు. ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా షెడ్యూల్‌లో పేర్కొన్నట్లు సెక్యూర్డు ఆస్తి(లు) "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రతిపాదికన" కంపెనీ యొక్క బకాయిలను రాబట్టుటకు కంపెనీకి అంగీకరించే నియమాల ప్రకారం ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం అందుబాటులో ఉంటుంది. కావున, చట్టంలోని నియమాలు మరియు దానిలోపేర్కొన్న రూల్స్‌ను అనుసరించి, ఈ నోటీసు తేది నుండి 15 రోజుల్లోపు కంపెనీకి మొత్తాలు బకాయిలను మీరు చెల్లించి మరియు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను తిరిగి తీసుకొనుటకు మేము ఈ నోటీసు జారీచేస్తున్నాం, విఫలం చెందితే బకాయిలను తీర్చుటకు ఆస్తులు విక్రయించబడును. సబ్జెక్టు చట్టం లేదా అమలులోవున్న ఏదేని ఇతర చట్టం క్రింద కంపెనీకి అందుబాటులోగల ఏదేని ఇతర హక్కులకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంది. ఆసక్తిగల పార్టీలు వారి ఆఫర్లను సమర్పించుటకు తదుపరి వివరాలు/ స్పష్టీకరణల కొరకు అధీకృత అధికారిని సంప్రదించండి. అమ్మకం అనునది సర్ఫేసి చట్టం/రూల్స్ లోని నియమాలను అనుసరించి ఉంటుంది.

క్ర. సం.	ఖాతా/ హామీదారుల పేరు	ఆస్తి వివరాలు/ ఆస్తి యజమాని	డిమాండ్ నోటీసు నాటికి బాకీపడిన మొత్తం(రూ.లలో)	అమ్మకపు నోటీసు తేది	దిన పత్రిక	ఇ-వేలం తేది	రిజర్వు ధర (రూ.లలో)	అధీకృత అధికారి నెం.
1.	కోరని దామోదర్, కోరని హరివర్థన్	గొడుమెట్ల గ్రామం, మేడ్చల్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-501401 వద్దగల గ్రామకంఠంలోపు నెం.4-66 కలిగిన కూలిపోయిన ఇంటి యొక్క మొత్తం భాగం.	10,22,871	13-06-2023	బిజినెస్ స్టాండర్డ్ + నవ తెలంగాణ (ఇంగ్లీష్ + తెలుగు)	14-07-2023	48,11,000.	9590480471

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు

రుణగ్రహీత/హామీదారులను ఈ నోటీసు తేది నుండి 15 రోజుల ముందుగా తాజా వడ్డీ మరియు సహాయక ఖర్చులతోపాటుగా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను చెల్లించాల్సిందిగా కోరుతున్నారు, విఫలం చెందితే ఆస్తి వేలం వేయబడును/ విక్రయించబడును మరియు మిగిలిన బకాయిలు ఏవేని ఉన్నచో, వడ్డీ & ఖర్చులతో రికవరీ చేయబడును.

తేది: 16-07-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

VIRINCHI LIMITED

CIN: L72200TG1990PLC011104
Registered Office: 8-2-672/5&6, 4th Floor, Ilyas Mohammed Khan Estate Road#1, Banjara Hills, Hyderabad - 34, Telangana, 040-48199999. Email: investors@virinchi.com, www.virinchi.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు విరించి లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో ఈక్విటీ షేర్డాటాలు మినహా)

క్ర సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 రిఫర్ నోట్ 2	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2022 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8,030.46	7,793.86	7,597.38	31,193.51
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	389.20	1,465.37	102.96	2,069.19
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	389.20	1,465.37	102.96	2,069.19
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	440.99	1,214.35	-180.98	1,271.58
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమీకృత ఆదాయం (పన్ను తరువాత)	446.31	1,214.10	-178.44	1,284.90
6	ఈక్విటీ వాటా మూలధనం	8,809.60	8,363.90	7,946.05	8,363.90
7	ఇతర ఈక్విటీ	-	-	-	32462.93
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిపివేయిన ఆపరేషన్ల కొరకు)				
	i. బేసిక్	0.51	1.47	-0.22	1.56
	ii. డైల్యూటెడ్	0.51	1.47	-0.22	1.56

గమనికలు :
1. 30 జూన్, 2023తో ముగిసిన మొదటి త్రైమాసికం కొరకు పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 జులై, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు అనునవి 31 మార్చ్, 2023తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరం ఆడిట్‌చేసిన అంకెలు మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరాల 3వ త్రైమాసికం వరకు ప్రచురించిన సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు అవి కంపెనీ చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
3. మెయిన్ కంట్రిబ్యూటింగ్ సబ్సిడరీ కంపెనీలు అనగా విరించి హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు కెస్పెర్‌క్యూస్ ఐఎన్‌సి కన్సాలిడేటెడ్ ఫలితాలు అనునవి అన్ని సబ్సిడరీల ఫలితాలతోసహా కలిపినవి.
4. కంపెనీ మరియు దీని సబ్సిడరీల ఆపరేట్స్ అనగా 4 మేజర్ సెగ్మెంట్స్ అనగా సాస్ బిజినెస్ (యుఎస్ ఫిన్‌టెక్), ఐటీ & ఐటి సర్వీసెస్, హెల్త్ కేర్ సర్వీసెస్ మరియు పేమెంట్ & క్రెడిట్ సర్వీసెస్ (ఇండియా ఫిన్‌టెక్)ను నిర్వహిస్తున్నది.
5. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నవి. 30జూన్, 2023తో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.virinchi.com పై అందుబాటులో ఉంటాయి.
6. కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ ఫైనాన్షియల్ సమాచారం దిగువ విధంగా ఉన్నది.

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 రిఫర్ నోట్ 2	ముగిసిన త్రైమాసికం 30.03.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3,328.88	3,262.85	3,103.26	12,696.65
పన్నుకు ముందు లాభం	338.97	307.88	356.57	1,390.82
కాలవ్యవధి కొరకు లాభం	303.77	296.22	323.67	1,242.98

తేది: 14-07-2023
ప్రదేశం: హైదరాబాద్

For Virinchi Limited
సం/- ఎం.వి. శ్రీనివాస రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ.
DIN: 00816334

ఏకపక్ష మాయజాలం

- తొలి టెస్టులో టీమ్ ఇండియా జయకేతనం
- ఇన్నింగ్స్ 141 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- వరుసగా 150, 130 పరుగులకే విండీస్ ఆలౌట్
- టెస్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో భారత్



ఐసీసీ 2025 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ వేటను టీమ్ ఇండియా ఘనంగా మొదలుపెట్టింది. కరీబియన్ గడ్డపై వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించిన టీమ్ ఇండియా డబ్ల్యూటీసీ పాయింట్ల ఖాతా తెరిచింది. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (12/131), రవీంద్ర జడేజా (5/64) రెండు ఇన్నింగ్స్‌ల్లో వెస్టిండీస్‌ను మాయలో పడేశారు. తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 130 పరుగులకే కరీబియన్ జట్టు కుప్పకూలగా.. భారత్ ఇన్నింగ్స్ 141 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యం సాధించింది.

నవతెలంగాణ-రోజో



ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (2025)లో భారత్ బోణీ కొట్టింది. డొమినికాలో వెస్టిండీస్‌తో తొలి టెస్టులో ఇన్నింగ్స్ 141 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. స్పిన్నర్ల మాయజాలంతో వెస్టిండీస్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ స్వల్ప స్కోరుకే కుప్పకూల్చిన టీమ్ ఇండియా.. ఐసీసీ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో ఖాతా తెరిచింది. యశస్వి జైస్వాల్ (171, 387 బంతుల్లో 16 ఫోర్లు, 1 సిక్స్), రోహిత్ శర్మ (103, 221 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (76, 182 బంతుల్లో 5 ఫోర్లు) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌ను 421/5 వద్ద భారత్ డిక్లరేషన్ ప్రకటించింది. 271 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన వెస్టిండీస్ 130 పరుగులకే చేతులెత్తేసింది. అశ్విన్ (7/71) విదేశీ టెస్టుల్లో అత్యుత్తమ ప్రదర్శన చేయగా.. రవీంద్ర జడేజా (2/38) మ్యాజిక్‌లో భాగమయ్యాడు. 50.3 ఓవర్లలోనే పది వికెట్లు చేజార్చుకున్న వెస్టిండీస్ మూడు రోజుల్లోనే భారత్‌కు లొంగిపోయింది. అరంగేట్ర టెస్టులోనే 171 పరుగుల మెగా ఇన్నింగ్స్‌తో కదం తొక్కిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. భారత్, వెస్టిండీస్ రెండో టెస్టు జులై 20 నుంచి పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో జరుగనుంది.

> **1** భారత్ తరపున అరంగేట్ర టెస్టులో 150 ప్లస్ పరుగులు బాదిన అత్యంత పిన్న వయస్కుడిగా యశస్వి జైస్వాల్ (21 ఏండ్ల 196 రోజులు) రికార్డు నెలకొల్పాడు. జావెద్ మియాందాద్ (19 ఏండ్ల 119 రోజులు) పేరిట ప్రపంచ రికార్డు ఉంది.

విండీస్ విలవిల

271 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ లోటు వెస్టిండీస్‌ను మానసికంగా ఓటమికి సిద్ధం చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు నుంచి ఎటువంటి ప్రతిఘటన కనిపించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో అరంగేట్ర ఆటగాడు ఆలిక్ ఆతానెజ్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ అతడే విండీస్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. టాప్ ఆర్డర్ నుంచి టెయిలెండర్ల వరకు వెస్టిండీస్‌లో ఎవరూ క్రీజులో నిలదొక్కుకోలేదు. ఆరంభం నుంచీ మాయజాలానికి రంగం సిద్ధం చేసిన టీమ్ ఇండియా.. వరుసగా వికెట్లు కూలగొట్టింది. ఓపెనర్ చందర్‌పాల్ (7), రేమన్ రీఫర్ (11)ను రవీంద్ర జడేజా వెనక్కి పంపించగా.. ఆ తర్వాతే ట్రంప్‌కార్డ్ స్పిన్నర్ అశ్విన్ మాయ మొదలైంది. ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వేట్ (7), జెర్మైన్ బ్లాక్‌వుడ్ (5), అలిక్ ఆతానెజ్ (28), అల్జారీ జొసెఫ్ (13), రహీం కార్న్‌వాల్ (4), కీమర్ రోచ్ (0), జోమెల్ వారికన్ (18)లు అశ్విన్ మాయలో పడ్డారు.

> **1** ఓ టెస్టులో ఎక్కువసార్లు పది వికెట్లు కూల్చిన భారత బౌలర్లలో కుంబ్లే అగ్రస్థానంలో నిలువగా.. అశ్విన్ అతడి సరసన నిలిచాడు. కుంబ్లే, అశ్విన్‌లు ఎనిమిది టెస్టుల్లో 10కి పైగా వికెట్లు పడగొట్టారు.

టీ విరామ సమయానికి 19 ఓవర్లలో 27/2తో నిలిచిన వెస్టిండీస్.. చివరి సెషన్లో ఎనిమిది వికెట్లు కోల్పోయింది. కొద్దిసేపటికే విండీస్ 71/5తో పతనానికి సిద్ధం కాగా.. ఫలితం తేల్చి మ్యాచ్‌ను ముగించేందుకు అంపైర్లు ఆటను మరో 30 నిమిషాలు పొగించారు. చివర్లో జేసన్ హోల్డర్ (20), వారికన్ (18), అల్జారీ జొసెఫ్ (13) పరుగులు చేయకుంటే వెస్టిండీస్ మరింత దారుణ పరాజయం చవిచూసేదే. పేసర్ మహ్మద్ సిరాజ్ (1/16) ఓ వికెట్‌తో రాణించాడు.



స్కోరు వివరాలు

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 150/10
భారత్ తొలి ఇన్నింగ్స్: 421/5 డిక్లేర్డ్
వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: బ్రాత్‌వేట్ (సి) రహానె (బి) అశ్విన్ 7, చందర్‌పాల్ (ఎల్బీ) జడేజా 7, రీఫర్ (ఎల్బీ) జడేజా 11, బ్లాక్‌వుడ్ (ఎల్బీ) అశ్విన్ 5, ఆతానెజ్ (సి) యశస్వి (బి) అశ్విన్ 28, జోషువ (ఎల్బీ) సిరాజ్ 13, హోల్డర్ నాటౌట్ 20, అల్జారీ జొసెఫ్ (సి) గిల్ (బి) అశ్విన్ 13, కార్న్‌వాల్ (సి) గిల్ (బి) అశ్విన్ 4, కీమర్ రోచ్ (బి) అశ్విన్ 0, వారికన్ (ఎల్బీ) అశ్విన్ 18, ఎక్స్‌ట్రాలు : 4, **మొత్తం : (50.3 ఓవర్లలో ఆలౌట్) 130.**
వికెట్ల పతనం: 1-8, 2-22, 3-32, 4-2, 5-58, 6-78, 7-100, 8-108, 9-108, 10-130.
బౌలింగ్: మహ్మద్ సిరాజ్ 6-1-16-1, జైదేవ్ ఉనద్కత్ 2-1-1-0, అశ్విన్ 21.3-7-71-7, రవీంద్ర జడేజా 21-5-38-2

కోహ్లి అర్థ సెంచరీ

ఓవర్‌నైట్ స్కోరు 312/2తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన యశస్వి జైస్వాల్ (171), విరాట్ కోహ్లి (76) విలువైన ఇన్నింగ్స్‌లు నమోదు చేశారు. 15 బౌండరీలతో 360 బంతుల్లో యశస్వి జైస్వాల్ 150 పరుగుల మైలురాయి అందుకోగా.. విరాట్ కోహ్లి రెండు ఫోర్ల సాయంతో 147 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. విరాట్ కోహ్లి నెమ్మదైన ఇన్నింగ్స్‌తో విండీస్ క్రికెటర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. జైస్వాల్, కోహ్లి నిష్క్రమించినా.. అరంగేట్ర బ్యాటర్ ఇషాన్ కిషన్ (1 నాటౌట్)కు అవకాశం ఇవ్వటం కోసం కెప్టెన్ రోహిత్ శర్మ డిక్లరేషన్ ప్రకటించలేదు. రవీంద్ర జడేజా (37 నాటౌట్, 82 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. కిషన్ తొలి పరుగు తీయగానే తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 421/5 పరుగుల వద్ద డిక్లరేషన్ ప్రకటించింది.

> **23** టెస్టు మ్యాచ్‌లో గెలుపు వికెట్ పడగొట్టడం అశ్విన్‌కు ఇది 23వ సారి. షేన్ వార్న్ (22) రికార్డును భారత స్పిన్నర్ అధిగమించాడు.

విజేత వొండ్రుసోవ

- వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్ కైవసం
- ఫైనల్లో జాబెర్‌పై మెరుపు విజయం



లండన్ : చెక్ రిపబ్లిక్ అమ్మాయి అద్భుతం చేసింది. అన్‌సీడెడ్‌గా బరిలో నిలిచి ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ గెల్చుకుని రికార్డు సృష్టించింది. మార్కెట వొండ్రుసోవ వింబుల్డన్ మహిళల సింగిల్స్ చాంపియన్‌గా అవతరించింది. శనివారం సెంటర్ కోర్టులో జరిగిన టైటిల్ పోరులో ఒన్స్ జాబెర్ (ట్యూనిషియా)పై మార్కెట వొండ్రుసోవ మెరుపు విజయం సాధించింది. 6-4, 6-4తో వరుస సెట్లలో ఆరో సీడ్ జాబెర్‌పై గెలుపొందిన వొండ్రుసోవ.. కెరీర్ తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కౌగిలించుకుంది. నేడు జరిగే మెన్స్ సింగిల్స్ ఫైనల్లో జకోవిచ్, అల్కరాజ్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

అన్‌సీడెడ్ వొండ్రుసోవ అదరగొట్టింది. వరుస సెట్లలో ఫేవరేట్ జాబెర్‌ను చిత్తు చేసింది. జాబెర్‌పై ఆరు బ్రేక్ పాయింట్లు సాధించిన వొండ్రుసోవ.. ప్రత్యర్థికి నాలుగుసార్లు మాత్రమే సర్వీను కోల్పోయింది. వొండ్రుసోవ 10 విన్నర్లే కొట్టగా.. జాబర్ 25 విన్నర్లతో మెరిసింది. వొండ్రుసోవ 13 అనవసర తప్పిదాలు చేయగా.. జాబెర్ 31 అనవసర తప్పిదాలో మూల్యం చెల్లించుకుంది. పాయింట్ల పరంగా 68-57తో జాబెర్‌పై వొండ్రుసోవ పైచేయి సాధించింది. 1968లో టెన్నిస్‌లో ఓపెన్ శకం ఆరంభం కాగా.. అన్‌సీడెడ్ క్రీడాకారిణీ ఎవరూ వింబుల్డన్ ఫైనల్‌కు చేరుకోలేదు. చివరగా 1963లో బిల్లీ జీన్ సింగ్ అన్‌సీడెడ్‌గా వింబుల్డన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. శనివారం టైటిల్ పోరును బిల్లీ జీన్ కింగ్ సెంటర్ కోర్టు నుంచి వీక్షించటం గమనార్హం.

హైదరాబాద్‌లో అంతర్జాతీయ చెస్ టోర్నీ

- ఫిడె రేటింగ్‌తో తొలి ఓపెన్ టెస్ టోర్నమెంట్

నవతెలంగాణ-హైదరాబాద్ : అంతర్జాతీయ టెస్ టోర్నీకి హైదరాబాద్ వేదిక కానుంది. ఫిడె రేటింగ్‌తో కూడిన అంతర్జాతీయ ఓపెన్ టెస్ టోర్నమెంట్ తొలిసారి తెలుగు రాష్ట్రాల్లో జరుగనుంది. జులై 21 నుంచి 25 వరకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరుగనున్న అంతర్జాతీయ ఓపెన్ టెస్ టోర్నీని తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం సహకారంతో స్లాన్ స్పోర్ట్స్ నిర్వహిస్తోంది. భారత్ సహా అమెరికా, శ్రీలంక, స్విట్జర్లాండ్, సైప్రస్ దేశాల నుంచి 500కు పైగా చెస్ క్రీడాకారులు ఈ టోర్నీలో ఎత్తులకు పై ఎత్తులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. 'అంతర్జాతీయ చెస్ టోర్నీకి హైదరాబాద్ వేదికగా నిలువటం సంతోషంగా ఉంది. హైదరాబాద్‌లో జరుగుతున్న మెగా చెస్ టోర్నీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి చక్కటి సహకారం లభిస్తుంది' అని స్లాన్ స్పోర్ట్స్ ఫౌండర్ ఎస్‌పీవీఎం సుబ్రమణ్యం తెలిపారు. 'ఫిడె రేటింగ్ చెస్ టోర్నీలో ఓవరాల్‌గా రూ.10 లక్షల నగదు బహుమతి అందిస్తున్నాం. ప్రథమ స్థానంలో నిలిచిన చెస్ మాస్టర్ రూ.1 లక్ష నగదు బహుమతి దక్కించుకుంటారని' స్లాన్ స్పోర్ట్స్ సీఓఓ నవీన్ వెల్లడించారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ టోర్నమెంట్ బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఓపెన్ టెస్ టోర్నీలో పోటీపడాలను కునే రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కొరకు 9885979740 నంబర్‌ను సంప్రదించగలరు.



వ్యక్తిగత బంధాలు వదిలేయాలి!

- సెలక్షన్ కమిటీకి సందీప్ పాటిల్ సూచన

చెన్నై : జాతీయ జట్టును ఎంపిక చేసే సమయంలో వ్యక్తిగత బంధాలను పక్కన పెట్టాలని మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ సందీప్ పాటిల్ అన్నారు. 'సెలక్షన్ కమిటీ బాధ్యతలు వేరు. ఆటగాళ్లను ఎంపిక చేస్తే సెలక్టర్లతో బాగుంటారు. వేటు వేస్తే సెలక్షన్ కమిటీ సభ్యులను శత్రువులుగా భావిస్తారు. ఇది అందరికీ వర్తిస్తుంది. నేను సెలక్షన్ కమిటీలో పని చేయడానికి ముందు ఆటగాళ్లతో మంచి సంబంధాలు ఉండేవి. తర్వాత క్రికెటర్లతో బంధాలు క్షీణించాయి. పదేండ్ల తర్వాత భారత క్రికెట్ మళ్లీ తరం మార్పిడి దశలో ఉంది. సెలక్షన్ కమిటీ ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఒకేసారి 3-4 ఆటగాళ్లను తొలగించవద్దు. సీనియర్ క్రికెటర్లతో సరైన సమాచారం పంచుకుని.. పద్ధతిగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలి. చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలిసి అగార్కర్ భారత జట్టుకు ఆడారు. జట్టును ఎంపిక చేసే సమయంలో అజిత్‌కు అది ఉపకరిస్తుంది' సందీప్ పాటిల్ అన్నారు.



హైదరాబాద్‌కి స్వాతంత్ర్యం తెచ్చిన కథ

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'రజాకార్'. ఈ సినిమా పోస్టర్‌ను శుక్రవారం చిత్ర యూనిట్ విడుదల చేసింది.

ఈ సందర్భంగా జరిగిన వేడుకలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, జితేందర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, విఠల్, కె.ఎల్.నారాయణ, కె.ఎస్.రామారావు, సుద్దాల అశోక్ తేజ, బాబీ సింహా, వేదిక తదితరులు పాల్గొన్నారు. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, 'చరిత్ర నేపథ్యంలో చేసిన ఈ సినిమాను చూసి అందరూ ఎంకరేజ్ చేయాలి. ఇలాంటి చరిత్ర భావి తరాలకు తెలియాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.'జరిగిన చరిత్రను మతం కోణంలో కాకుండా జరిగింది జరిగినట్లు చూపెట్టటానికి దర్శక, నిర్మాతలు ప్రయత్నం చేశారు. మనకు ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం అనే సంగతి తెలిసిందే. కానీ హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం వచ్చింది మాత్రం సెప్టెంబర్ 17. నీచమైన నిజాం చరిత్ర గురించి ఎవరికీ తెలియదు. దాన్ని తెలియజేసే ప్రయత్నమే ఈ సినిమా' అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చెప్పారు. గీత రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ, 'ఈ సినిమాను నిర్మించటానికి చాలా గట్స్ కావాలి. నా తల్లిదండ్రులు సుద్దాల హనుమంతు, జానకమ్మ.. ఇద్దరూ రజాకార్స్, నైజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాటం చేసినవారే. ఒకరు పెన్‌తో పోరాటం చేస్తే.. మరొకరు గన్‌తో పోరాటం చేశారు. అందుకే ఈ సినిమాలో పాటలు రాసే అవకాశం దక్కిందని నేను భావిస్తున్నాను' అని తెలిపారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని నెలల తర్వాత హైదరాబాద్‌కి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిసి ఆశ్చర్యపోయాను.. అలాంటి చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాను అందరూ ఆదరించాలి' అని హీరోయిన్ వేదిక అన్నారు.

> 'తెలంగాణవాదిగా, నా హక్కుగా, భారతీయుడిగా భావించి ఈ సినిమా చేశాను. అంతే తప్పు..నేను ఎవరినీ కించపరచటానికి ఈ సినిమా చేయలేదు.
> **- నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి**
>
> విమోచన, విముక్తి కోసం చేసిన పోరాటం స్ఫూర్తిగా చేసిన సినిమా ఇది. 800 మంది హీరోలున్న చరిత్ర ఇది. హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం తెచ్చిన కథ.
> **- దర్శకుడు యాటా సత్యనారాయణ**

సీట్ ఎడ్జ్ థ్రిల్లర్

అశ్విన్ బాబు హీరోగా అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్ పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'. నందితా శ్వేత కథా నాయికగా నటిస్తోంది. ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈనెల 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరోయిన్ నందితా శ్వేత మీడియాతో మాట్లాడుతూ, 'డైరెక్టర్ అనీల్ చెప్పిన కథ చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఇది వరకు నేను కొన్ని థ్రిల్లర్స్ చేశాను. కానీ ఇది చాలా డిఫరెంట్ యూనిక్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. ఇందులో పోలీస్ రోల్‌లో కనిపిస్తా. ఇందులో నాది హీరోకి ఈక్వెల్‌గా ఉండే చాలా బలమైన పాత్ర. మెంటల్‌గా, ఫిజికల్‌గా సవాల్‌తో కూడిన పాత్ర చేశా. అలాగే దర్శకుడు ఐపీసి సెక్షన్స్ గురించి కొన్ని డైలాగ్స్ రాశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఈ పాత్ర చేయడం చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. అశ్విన్ చాలా హార్డ్ వర్క్ చేస్తారు. ఆ కష్టం ట్రైలర్‌లో మీకు కనిపించింది. ప్రస్తుతం అజయ్ భూపతి 'మంగళవారం' సినిమా చేస్తున్నా. అలాగే తమిళంలో మూడు, తెలుగులో రెండు చిత్రాలు చేస్తున్నా' అని తెలిపారు.



నందితా శ్వేత

నవచిత్రం

తండ్రికి తగ్గ తనయ

సేవా కార్యక్రమాల్లో తండ్రి మహేష్‌బాబుకి తగ్గ తనయగా సితార మంచి మనసుని చాటుకుంటోంది. నటించిన తొలి వాణిజ్య ప్రకటనకు వచ్చిన పారితోషికాన్ని ఛారిటీకి అందజేసి శభాష్ అనిపించుకుంది. శనివారం పిఎంజె జ్యువెల్స్ సంస్థ నిర్వహించిన సమావేశంలో తల్లి నమ్రతతో కలిసి సితార పిఎంజె జ్యువెల్స్ సితార సిగ్నేచర్ కలక్షన్స్‌తో లుక్ బుక్‌ని కూడా ఆవిష్కరించింది. అలాగే సితార నటించిన 'ప్రిన్సెస్' షార్ట్ ఫీచర్ ఫిల్మ్‌ని కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సితార మాట్లాడుతూ, 'సినిమాలన్నా, సినిమాల్లో నటించడమంటే చాలా ఆసక్తి. ఈ సిగ్నేచర్ కలక్షన్స్ ప్రారంభించడం పట్ల మా నాన్న మహేష్ బాబు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఆయన ఈ యాడ్ వీడియో చూసి చాలా ఎమోషనల్ అయ్యారు' అని తెలిపింది. నమ్రత మాట్లాడుతూ, 'నా కొడుకు గౌతమ్ సినిమాల్లోకి రావచ్చు. అయితే ప్రస్తుతం తనకి చదువుపై ఆసక్తి ఉంది' అని చెప్పారు.

శౌర్య పరువు దర్శకత్వం వహించిన ఈ షార్ట్ ఫిల్మ్‌ని అధికారికంగా ఈనెల 19 నుంచి రిలీజ్ పిఎంజె జ్యువెల్స్ సంస్థ రిలీజ్ చేయనుంది. జ్యువెల్స్ ప్రిన్సిపల్ డిజైనర్ డైరెక్టర్ దినేష్ జైన్, డైరెక్టర్ రక్షిత జైన్, నిమేష్, కిరణ్, సీమ, శిల్ప తదితరులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సితార

కలియుగం పట్టణంలో..

నాని మూవీ వర్క్స్ అండ్ రామా క్రియేషన్స్ పతాకంపై విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరో, హీరోయిన్లుగా రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటంరమేష్ ప్రొడక్షన్ నెం. 1గా నిర్మిస్తున్న చిత్రం 'కలియుగం పట్టణంలో'. శనివారం ఈ చిత్ర టైటిల్ లోగో పోస్టర్ ఏపీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా చేతుల మీదుగా రిలీజ్ అయింది.

ఈ ఈవెంట్‌కు రాజంపేట్ పార్లమెంట్ ఇంచార్జ్, పొలిట్ బ్యూరో మెంబర్ రెడ్డప్పగిరి శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఇండస్ట్రీస్ అడ్వైజర్ రాజోలి వీర రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగా రెడ్డి, నాగార్జున స్కూల్ ఛైర్మన్ శివ శంకర్ రెడ్డి, ఆర్ ఎల్ టీ గ్రూప్ చైర్మన్ అమీర్ బాబు, ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఏ కే జెడ్ జువెల్లర్స్ చైర్మన్ అఫ్జల్ ఖాన్, చిన్నప్ప రెడ్డి, టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.



నా జాన్ నవ్వులే.. నా మూన్ నవ్వులే..

పవన్ కళ్యాణ్-సాయి ధరమ్ తేజ్ ద్వయం మొదటిసారి కలిసి నటిస్తున్న సినిమా 'బ్రో'. జీ స్టూడియోస్‌తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సముద్రఖని దర్శకుడు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించిన ఈ సినిమా ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం 'బ్రో' నుండి రెండవ పాట 'జాణవులే' విడుదలైంది.

తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. స్వరకర్త స్వయంగా కె ప్రణతితో కలిసి ఆలపించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అద్భుతమైన సాహిత్యం అందించారు. సాయి ధరమ్ తేజ్, కేతిక శర్మపై చిత్రీకరించిన ఈ పాటకు భాను చక్కటి నృత్యరీతులను సమకూర్చారు. ఈ పాట విడుదల కార్యక్రమం తిరుపతిలో అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ, 'మా గురువు, మేనమామ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రేమ, ఆశీస్సులు మాపై ఎల్లప్పుడూ ఉంటాయి. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈనెల 28న థియేటర్లలో గోల చేయడానికి సిద్ధంగా ఉండండి' అని అన్నారు. 'సాయి ధరమ్ తేజ్‌తో కలిసి పని చేయడం ప్రతిరోజూ పండగలా ఉంటుంది. బిగ్ బ్రో కళ్యాణ్‌కి థ్యాంక్స్ సినిమాలో ఆయన దేవుడిలా దిగి వస్తారు. త్రివిక్రమ్ అన్నయ్యకి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌కి ధన్యవాదాలు. జీవితంలో మరిచిపోలేని సినిమా ఇది' అని దర్శకుడు సముద్రఖని అన్నారు.



సాయి ధరమ్ తేజ్, కేతిక శర్మ

హ్యాట్రిక్ హిట్ కోసం..

'తమిరభరణి' 'పూజై' వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత హీరో విశాల్, దర్శకుడు హరి కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం సెట్స్‌పైకి వచ్చింది. ఈ చిత్రాన్ని స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ , జీ స్టూడియోస్ సౌత్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇన్వెనియో ఆరిజిన్ అలంకార్ పాండియన్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్ర పూజా కార్యక్రమం శనివారం గ్రాండ్‌గా జరిగింది. అలాగే శనివారం నుంచే రెగ్యులర్ షూటింగ్ కూడా ఆరంభమైంది.

చెన్నై, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరణ జరుపుకోనున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. విశాల్‌కి 34వ సినిమాగా నటిస్తున్న ఈ చిత్రం గురించి స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ నిర్మాత కార్తికేయన్ సంతానం మాట్లాడుతూ,' విశాల్, హరి కాంబినేషన్‌లో సినిమా చేయడం నిర్మాతలుగా మాకు ఎగ్జైటింగ్‌గా ఉంది. అన్ని వర్గాలను మెప్పించే సినిమా ఇది' అని అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఎం. సుకుమార్, ఎడిటింగ్: టి.ఎస్.జై, ఆర్ట్ డైరెక్టర్: కాళి, ప్రేమ్‌కుమార్, స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్, సాహిత్యం: వివేకా.



విశాల్, హరి

ప్రేక్షకులకు కృతజ్ఞతలు

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఎస్‌కేఎన్ నిర్మించిన చిత్రం 'బేబీ'. సాయి రాజేష్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా మొదటి రోజు రికార్డ్ కలెక్షన్లను రాబట్టి గ్రాండ్ సక్సెస్ సాధించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ, 'ప్రేక్షకులు ప్రతీ సీన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు' అని తెలిపారు. 'మెజార్టీ ఆడియెన్స్‌కు సినిమా నచ్చితే సక్సెస్ అవుతుంది. అలా మా బేబీ సినిమా సక్సెస్ అయింది' అని నిర్మాత ఎస్ కే ఎన్ చెప్పారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, 'చిన్న సినిమాల్లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ వచ్చిన సినిమా ఇది. ఇంత మంచి విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్' అని అన్నారు. 'జూలై 14న మా జీవితాంతం గుర్తుండిపోతుంది' అని నాయిక వైష్ణవి చైతన్య తెలిపారు. కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, 'కల్ట్ క్లాసిక్ అంటున్నారు. కలెక్షన్లు చూసి మాకే షాకింగ్‌గా అనిపించింది' అని అన్నారు. మరో హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ,'ఈ విజయాన్ని చూస్తే ఎంతో ఆనందంగా, సంతృప్తిగా ఉంది' అని చెప్పారు.



విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, ఆనంద్ దేవరకొండ



"ఈసారి అధికార పార్టీని ఓడించకపోతే దేశం మొత్తం మణిపూర్‌లా మండుతుంది" అని అన్న మాజీ గవర్నర్ సత్యపాల్‌మాలిక్ మాటలు అక్షర సత్యాలు. ఒకవైపు కొన్ని నెలలుగా మహిళా మల్లయోధులు తమకు న్యాయం కావాలని వేడుకున్నా ఉలుకూ పలుకూ ఉండదు. వరదలొచ్చి చస్తున్నా స్పందనుండదు. మంటల్లో ప్రాణాలు పోతున్నా తన రాజకీయం తనే చేసుకుంటూ పోతుంటే ఎవరు నన్ను ప్రశ్నిస్తారనే ధీమానా! ప్రశ్నిస్తారు. నిలదీస్తారు. నిలబడకుండా పక్కకు తోసేస్తారు.

నీరోను మించినోడు...

సంపాదకీయం

మన ఏలికల తీరు చూసినప్పుడల్లా నీరో చక్రవర్తి గుర్తుకువస్తాడు. అతని ఫిడేలు రాగాన్ని గురించీ చెప్పుకుంటాం. ఒకవైపు రోము తగలబడిపోవడం, రెండోవైపు సంగీత సాధన చేయటం. నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఎప్పుడూ చెప్పుకుంటున్న పాతపోలికే. ఫిడేలు వాయించుకోవడం, వ్యక్తిగత అభిరుచో, కళాపిపాస అనో, ఏదో కావొచ్చని రెండోవైపు నుంచి ఒకశాతం చెప్పుకోవచ్చేమో కానీ ఒకవైపు ప్రాణాలు పోతూ మంటలెగుస్తూవుంటే, తన అధికార రాజకీయ ఎత్తుల్లో, ప్రతిపక్షీయులను చిత్తుచేయడంపై తీరికలేకుండా తిరుగుతున్న మన అధినాయకుడి తీరు నీరోకన్నా మరీ దుర్మార్గంగా కనిపిస్తూ ఉన్నది. ఆయన ఆందోళనంతా రాబోయే 2024 ఎన్నికలలో తన గ్రాఫ్ తగ్గినదానిపైనే ఏకాగ్రమైవున్నది. ఒకవైపు తగ్గితే, ఇంకోవైపు పెంచుకోవటమెలాగోనని ప్రణాళికలు వేస్తూ తీరికలేకుండా ఉన్నారు. ఇలాంటి నాయకుడికి నీరో పోలిక కొద్దిగ తేలికైనదిగానే ఉందనిపిస్తుంది. ఇంకో దుష్టపోలికనేదో వెతుక్కోవాలేమో!

మణిపూర్‌లో గత రెండున్నర నెలలుగా మారణహోమం జరుగుతోంది. రెండు బృందాల మధ్య చెలరేగిన విద్వేషంలో వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వేలాది ఇండ్లు ధ్వంసమయ్యాయి. పచ్చని కొండలూ లోయలు గల రాష్ట్రంలో మంటలు చెలరేగుతున్నాయి. ఈ నాయకుడు ఆశిస్తున్న డబుల్ ఇంజిన్ సర్కారే ఆ రాష్ట్రంలోనూ ఉంది. చక్కదిద్ది చల్లబరచాల్సిన నాయకుడు అటువైపు చూడనుకూడా చూడడు. మాట్లాడడు. ప్రజల మధ్య పెరిగిన కక్షలను పోగొట్టి పరిష్కారం చేయాల్సింది ఎవరు! యాభైఆరు అంగుళాల ఛాతీగల నాయకునికి ఆమాత్రం సామర్థ్యం లేదా! అక్కడ రెండు సమూహాల మధ్య సామాజిక వైరుధ్యం ఏర్పడింది. సంస్కృతిపరమైన వైవిధ్యాల కారణం, ఆర్థిక పరమైన వ్యత్యాసాలూ స్పర్ధలకు తావిస్తున్నప్పుడు సావధానంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వాటిని మరింత పెంచి పోషించడం దీనికి ప్రధాన కారణం. అయితే ఇంకోవైపు దేశమంతా ఒకే విధమైన సాంస్కృతిక జీవనముండే విధంగా ఉమ్మడి పౌరస్మృతిని తీసుకువస్తామని గొప్పలు చెబుతున్నారు. ఒక్క చిన్న రాష్ట్రంలో రెండు సమూహాల మధ్య వచ్చిన వివాదాన్ని, విధ్వంసాలు జరగకముందే పరిష్కరించలేని నాయకులు అనేక వైవిధ్యాలతో సంస్కృతులతో జీవనం సాగించేవారిని ఏకరూపంలో తెస్తామని చెప్పి, సాంస్కృతిక విద్వేషాలను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అంటే నీరో చక్రవర్తిలా నిర్లక్ష్యంగా ఉండలేదు, లక్ష్యం ప్రకారమే విధ్వంస రచన చేస్తున్నారు. వీరి నిర్లక్ష్యమూ లక్ష్యంలో భాగమే. విదేశాలకు తిరుగుతారు, ఉపన్యాసాలు దంచుతారు. పొగడ్తలకు ముసిముసిగా నవ్వుకుంటూ లోలోపలే ఆనందపడతారు. వాటన్నింటినీ ప్రచారం చేసుకుంటారు. కానీ దేశంలో అలజడి రేగుతున్న ప్రాంతాన్ని సందర్శించరు.

రాజకీయంగా బలహీనమవుతున్న తమ పార్టీని బలోపేతం చేసుకోవటానికి దిశానిర్దేశం చేయటానికి తెలంగాణలోని వరంగల్ సభకు రావటానికీ, అందరితో మాట్లాడటానికి సమృద్ధిగా సమయముంటుంది. కానీ మణిపూర్ మాత్రం వెళ్లడు. తన అధికార, విద్వేష ప్రచారానికి తోడ్పడే సినీ ప్రముఖులనూ కలువగలుగుతాడు. మన్‌కీ బాత్‌లూ, ఫొటో షూట్‌లు అన్నీ చేయగలడు కానీ ప్రాణాలుపోతున్నా ఆవైపునకు తొంగిచూడడు. అబద్దాల కేరళస్టోరీని ప్రమోట్ చేస్తాడు కానీ ఆదివాసీ పేదపై అహంకారం మూత్రం పోస్తే మాత్రం మాటన్నా మాట్లాడడు. ఇక వరద బీభత్సంతో ఉత్తరాది అతలాకుతలమవుతుంటే, మన నాయకుడు విదేశీ విందు భోజనాలలో తిరుగుతున్నాడు. ఢిల్లీలో వరద ముంచెత్తింది. యమున పొంగి ప్రవహిస్తోంది. ఉత్తరాఖండ్, హిమాచల్, హర్యానా, యూపీ, పంజాబ్ మొదలైన రాష్ట్రాల్లో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. దాదాపు రెండువందల మంది చనిపోయారు. వేలకోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగింది. నాయకుడెక్కడున్నాడు! ఏం చేస్తున్నాడు! ప్రజలంటే వారి బాధలంటే పట్టించుకోనివాడు నాయకుడెట్లా అవుతాడు! వారి పార్టీ అధ్యక్షులను మార్పుచేసుకుని ఎన్నికల కోసం సమాయత్తమవటమే ఆయన ముందున్న మొదటి కర్తవ్యంగా కనపడుతున్నది.

కాబట్టి నీరో చక్రవర్తికి మించిన నాయకున్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైంది. ఎక్కడో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్నది, మనకు చాలా దూరమని అనుకుంటే రేపు మనముందుకూ వస్తుంది. మణిపూర్ హింసను ఆపమని యురోపియన్ యూనియన్ పార్లమెంట్ తీర్మానం చేసిందంటే పరిస్థితి ఎంత దాకావచ్చిందో అర్థం చేసుకోవాలి. దేశ ప్రజలంతా నిలదీసి అడగాలి. దేశానికి నేతగా ఎన్నుకోబడినవాడు సమస్యను పరిష్కరించేందుకు పూనుకోవాలి. కనీసంగా మాట్లాడాలి. "ఈసారి అధికార పార్టీని ఓడించకపోతే దేశం మొత్తం మణిపూర్‌లా మండుతుంది" అని అన్న మాజీ గవర్నర్ సత్యపాల్‌మాలిక్ మాటలు అక్షర సత్యాలు. ఒకవైపు కొన్ని నెలలుగా మహిళా మల్లయోధులు తమకు న్యాయం కావాలని వేడుకున్నా ఉలుకూ పలుకూ ఉండదు. వరదలొచ్చి చస్తున్నా స్పందనుండదు. మంటల్లో ప్రాణాలు పోతున్నా తన రాజకీయం తనే చేసుకుంటూ పోతుంటే ఎవరు నన్ను ప్రశ్నిస్తారనే ధీమానా! ప్రశ్నిస్తారు. నిలదీస్తారు. నిలబడకుండా పక్కకు తోసేస్తారు.

చాలా కాలం గడిచిన తర్వాత ఇప్పుడు ప్రభుత్వం డిపిడిపి పేరిట ఈ బిల్లు ముసాయిదా విడుదల చేసింది. ఈ నెలలో మొదలయ్యే పార్లమెంటు సమావేశాల్లో దీన్ని ప్రవేశపెడతారని భావిస్తున్నారు. సామాన్య పౌరులు కూడా తమ డేటా ఎవరో సంగ్రహించారని అనుమానం కలిగితే నిపుణుల కమిటీకి ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. కాని ఇందులో ప్రభుత్వానికి మాత్రం ఎలాంటి ఆంక్షలు లేకుండాచేసింది. దీనిపై అనేక అభ్యంతరాలు, అనుమానాలు వచ్చాయి. మరెవరో కాకుండా సాక్షాత్తూ జస్టిస్ శ్రీకృష్ణ తీవ్ర విమర్శ చేశారు. 'ఈ బిల్లు వ్యక్తిగత ఆంతరంగిక డేటాలో ప్రభుత్వం తల దూర్చడానికి ఎక్కడలేని అవకాశమిస్తుందని' ఆయన వ్యాఖ్యానించారు.

హైకోర్టు అడిగినట్టు తాము చెప్పిందే సత్యమని, తమ తప్పులను విమర్శించేదంతా అసత్యమని పిఐబి ద్వారా కేంద్రం నియంత్రణ చేయడం అనుమతించరానిది. ఎన్నికల సమయంలో మరీ ప్రమాదం. ఈ కేసు విచారణ సరైన తీర్పుకు దారితీస్తుందని ఆశించాలి. కనుక డేటా రక్షణ అన్నా సత్యశోధన అన్నా జరిగేది మాత్రం స్వేచ్ఛకు ఎసరు పెట్టడమే. అందుకు వ్యతిరేకంగా పోరాడితేనే ప్రజాస్వామ్యం వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోగలం.

అటూ ఇటూ స్వేచ్ఛకే దెబ్బ


తెలకపల్లి రవి

వేమన అన్నట్టు చిత్తశుద్ధి లేకుండా చేసే పనిఏదైనా పక్కదోవపట్టడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా దేశాన్ని పాలించే ప్రభుత్వాధినేతల విషయంలో ఇది మరింత సత్యం. విధానాలు చట్టాల రూపకల్పనలో మౌలికంగా ఉద్దేశం మంచిదైతే ఫలితం ఉపయోగకరంగా ఉంటుంది. భవిష్యత్తుకు మార్గదర్శకమవుతుంది. దుర్నీతితో వ్యవహరిస్తే చెప్పేదొకటి చేసేదొకటిగా పరిణమిస్తుంది. నరేంద్రమోడీ ప్రభుత్వ హయాంలో చాలాసార్లు ప్రకటిత లక్ష్యాలకు, కనిపించే ప్రభావాలకు పొంతనలేకుండా పోవడం రివాజుగా మారింది. దేశభక్తి, ప్రజాశ్రేయస్సు వంటి గంభీరోక్తులతో తీసుకొచ్చే చట్టాలు, చేసే నిర్ణయాలు ఆచరణలో ప్రజాకంటకంగా తయారవుతున్నాయి. వీటిపై పోరాటాలు చేయవలసి వస్తున్నది. అందులోనూ దేశపౌరుల ప్రాథమిక హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛలకు అడుగడుగునా ఆటంకాలు తప్పడం లేదు. భిన్నమైన కోణాలలో తీసుకొస్తున్న రెండు చట్టాల రూపురేఖలు కూడా ఆచరణలో ప్రజాస్వేచ్ఛకు, హక్కులకు భంగకరంగా మారడం ఈ క్రమంలో తాజా పరిణామం. మొదటే చెప్పినట్టు అసలు ఉద్దేశం కుట్రపూరితం గనక జరుగుతున్న విపరీతమిది. ఈ రెండు చట్టాలు కూడా ప్రజారక్షణ స్వేచ్ఛ పేరుతోనే తీసుకురావడం మరింత విపరీతం. ఇందులో ఇకటి డిపిడిపి అనే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్2023. మరొకటి ఫ్యాక్ట్‌చెక్ యూనిట్ (ఎఫ్‌సియు) ముసాయిదా. వీటిపై న్యాయస్థానాలు, న్యాయమూర్తులే ఆందోళన వెలిబుచ్చుతున్న పరిస్థితి.

డేటా పరిరక్షణ సవాలు

ముందు డేటా పరిరక్షణ చట్టం తీసుకుందాం. ఇదిప్పుడు అంతర్జాతీయ సమస్య. మామూలు మనుషుల నుంచి ప్రముఖుల వరకూ ప్రతిఒక్కరి వ్యక్తిగత వివరాలు చిన్నచిన్న అంశాలతో సహా డేటా అపహరించబడుతున్నది. మనం ఒక చొక్కా కొంటే వెంటనే మనకు మరిన్ని బ్రాండ్ల చొక్కాల గురించి సమాచారం వచ్చేస్తుంది. మనం యూట్యూబ్‌లో ఒక విడియో చూస్తే మరుక్షణంలో అలాంటి విడియోలే వరుసగా వచ్చేస్తున్నాయి. ఒక బ్యాంకులో రుణంకోసం ప్రయత్నిస్తే మేము అప్పిస్తామంటూ మరిన్ని సందేశాలు. ఒక రోజు టికెట్ బుక్‌చేసుకుంటే వెంటనే దానికి సంబంధించిన మెసేజ్‌లు. మందుల గురించీ, ఇండ్ల గురించి. ఒకటేమిటి... రాజకీయంగానూ మీ భావాలను బట్టి సందేశాలు. కొన్నిసార్లు ఫోన్‌కాల్స్, ఇదంతా ఎలా జరుగుతుంది? బిగ్ డేటా చౌర్యం వల్లనే, ఆధార్ కార్డు సమాచారం అమ్ముతామని బేరాలు పెట్టి దొరికిపోయిన వారిగురించి చూశామంటే ఈ కారణం వల్లనే, పెగాసిస్ మాల్‌వేర్ గురించిన కథనాలు కొంతకాలం కిందట ప్రపంచ వ్యాపితంగా సంచలనమయ్యాయి. దానిపై సుప్రీంకోర్టు విచారణ జరిపి వేసిన కమిటీ ఏదో సాంకేతికమైన నివేదిక ఇచ్చి ముగించింది. ప్రభుత్వం నేరుగా చెప్పకుండా తప్పించుకుంది. పాత్రికేయులు మీడియా వ్యక్తులు ప్రతిపక్ష నాయకుల డేటా పైన నిఘా వేసేందుకే ఇజ్రాయిల్ దగ్గర పెగాసిస్ కొన్నట్టు వెల్లడైంది. చివరకు ఇది ఆ దేశ పార్లమెంటులోనూ రభసకు దారితీసింది. ఈ డేటాతో ఎన్నికల మార్కెటింగ్, వాణిజ్య, వివిధ రకాల సేవలందించే సంస్థలు మన వివరాలు తెలుసుకుంటున్నాయనేది అందరికీ అనుభవమే. సోషల్ మీడియాలో పాలకపార్టీలు వాటితో యుద్ధం చేసుకుంటాయి. అయితే ఈ క్రమంలో పౌరుల వ్యక్తిగత వివరాలు కూడా బహిర్గతమై గోప్యత అంటూ లేకపోవడం అభద్రతకు కారణమైంది. దాంతో డేటా పరిరక్షణ బిల్లు ముసాయిదా రూపొందించడానికి సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బిఎన్ శ్రీకృష్ణ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. (ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యపై కమిటీకి ఈయనే నాయకత్వం వహించారు) ఈ కమిటీ అనేక సూచనలు సిఫార్సులు చేసింది. 2018లో వారు తమ నివేదిక సమర్పించారు. దానిపై విస్తారమైన చర్చ జరిగింది. కాని ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకోలేదు. తర్వాత దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపారు. ఈలోగా పెగాసిస్ వంటి సంచలనాలు బయిటకువచ్చాయి. ఆ సమయంలో జస్టిస్ శ్రీకృష్ణ మాట్లాడుతూ డేటా పరిరక్షణ బిల్లు గనక అమలు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఎందుకంటే డేటా పరిరక్షణకు అందులో ఒక పటిష్టమైన యంత్రాంగాన్ని కొన్ని పద్ధతులను ప్రతిపాదించారు.

ప్రాథమిక హక్కులకే భంగం

చాలా కాలం గడిచిన తర్వాత ఇప్పుడు ప్రభుత్వం డిపిడిపి పేరిట ఈ బిల్లు ముసాయిదా విడుదల చేసింది. ఈ నెలలో మొదలయ్యే పార్లమెంటు సమావేశాల్లో దీన్ని ప్రవేశపెడతారని భావిస్తున్నారు. సామాన్య పౌరులు కూడా తమ డేటా ఎవరో సంగ్రహించారని అనుమానం కలిగితే నిపుణుల కమిటీకి ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తున్నట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. కాని ఇందులో ప్రభుత్వానికి మాత్రం ఎలాంటి ఆంక్షలు లేకుండాచేసింది. దీనిపై అనేక అభ్యంతరాలు, అనుమానాలు వచ్చాయి. మరెవరో కాకుండా సాక్షాత్తూ జస్టిస్ శ్రీకృష్ణ తీవ్ర విమర్శ చేశారు. 'ఈ బిల్లు వ్యక్తిగత ఆంతరంగిక డేటాలో ప్రభుత్వం తల దూర్చడానికి ఎక్కడలేని అవకాశమిస్తుందని' ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థల జోక్యానికి మినహాయింపు ఇవ్వడం చాలా ఆందోళన కలిగిస్తున్నది. ఇందులో డేటా గోప్యతకు సంబంధింది వ్యక్తుల స్వేచ్ఛకు. ప్రాథమిక హక్కుకు రక్షణ



ఇవ్వడం కంటే ప్రభుత్వ విశృంఖల జోక్యానికి అవకాశమే ఎక్కువగా ఉందని ఆయనన్నారు. ఈ యంత్రాంగానికి బాధ్యుడుగా నియమించబడే అధికారి ప్రభుత్వ కీలుబొమ్మలా ఉండాల్సిందే. 2018 ముసాయిదాలో మేము క్రియాశీలమైన, స్వతంత్రమైన నియంత్రణాధికారి ఉండాలని ప్రతిపాదించాం. కాని ఇందులో వారి అర్హతపదవీ కాలం ప్రతిదీ ప్రభుత్వ నిర్ణయం మేరకే జరగాల్సి ఉంటుంది. ఇదిగత బిల్లుకన్నా దారుణంగా ఉంటుంది అని స్పష్టం చేశారు. ఏదైనా నేరాన్ని లేదా చట్ట ఉల్లంఘనను అడ్డుకోవడానికి, దర్యాప్తు చేయడానికి అవసరమైన సందర్భాల్లో ఈ చట్టం వర్తించదు. న్యాయస్థానంలో ట్రిబ్యునల్‌లో లేదా మరేదైనా న్యాయసంబంధమైన వ్యవహారంలో కూడా డేటా తీసుకోవచ్చునని వెసులుబాటు కల్పిస్తున్నది. ఇంతా చేసి ఒకవేళ ఏదైనా ఉల్లంఘన జరిగితే జరిమానా 500రూపాయలు మాత్రమేనట!

సర్కారు చెప్పేదే సత్యమా?

ఇది స్వయంగా ముంబాయి హైకోర్టుకు వచ్చిన సందేహం. మీడియాలో సోషల్ మీడియాలో ఫేక్ వార్తలను నియంత్రించే పేరిట ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి), ఫ్యాక్ట్ చెక్ యూనిట్(ఎఫ్‌సియు) ఏర్పాటు చేసేందుకు అధికారమిస్తున్న నిబంధనపై హైకోర్టు విచారణ చేపట్టింది. సోషల్‌మీడియా ఇంతగా విస్తరించకముందు ఇన్ఫర్మేషన్ చట్టం 2000 సెక్షన్69(1) పనిచేస్తూ వచ్చింది. మారిన పరిస్థితులలో ఆ చట్టం సరిపోలేదని 2019లో ఫేక్ వార్తల అదుపునకు పిఐబి కమిటీని వేశారు. 2021లో కొత్త సవరణ తీసుకొచ్చారు. వాటి ప్రకారం బనాయించిన అనేక కేసులు సుప్రీం కోర్టు ముందు విచారణలో ఉన్నాయి. చాలాసార్లు అత్యున్నత న్యాయమూర్తులే వీటిపై విమర్శలు చేశారు. కేంద్రం తన వైఖరి చెప్పాలని తాఖీదులిచ్చారు. కేంద్రం ఆరునెలల గడువు కోరింది. ఈ కాలంలో ఆ ఆంక్షలు అమలులో ఉండవని సుప్రీంకోర్టు ప్రకటించింది. మరోవైపు 2021 సమాచార సాంకేతిక పరిజ్ఞానం నిబంధనల సవరణ ముసాయిదాలో వ్యూహాత్మకంగా కేంద్రం కొత్త ఎత్తు ఎత్తింది. ఆ ప్రకారం పిఐబి నియమించే ఫేక్‌వార్తల నియంత్రణ కమిటీ లేదా ప్రభుత్వం అందుకోసం నియమించే మరేదైనా కమిటీకి ఏకపక్ష నిషేధ అధికారం కల్పించారు. పైకి చెప్పడానికి ఆన్‌లైన్ గేమింగ్ నిరోధించడానికి ఈ చట్టం తెచ్చామన్నారు. కానీ సోషల్ మీడియా వేదికలలో అంటే యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, ఓటిటి వంటివాటిలో వచ్చిన వార్తా కథనాలు(కంటెంట్) అవాస్తవమైతే వాటిని తొలగించే అధికారం పిఐబికి ఉంటుందని ప్రతిపాదించారు. వాటిని తీసేయవలసిందిగా ఆదేశిస్తే మధ్యంతర వ్యవస్థలైన అగ్రిగేటర్లు (యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, ఓటిటి సంస్థలు) అమలు చేయవలసి ఉంటుంది. కాని ఏది నిజమో, ఏది బూటకమో నిర్ణయించేది ఎవరు? వాటికి కొలబద్దలేమిటి? ఇదే ప్రశ్న హైకోర్టు అడిగింది. మీరుచెప్పిందే సత్యమా? సత్యానికి ప్రభుత్వం గుత్తాధిపత్యం కలిగివుందా అని నిలదీశారు న్యాయమూర్తి గౌతంపటేల్. భిన్నాభిప్రాయాలు వస్తే వివరణ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. అంతేగాని నిజానిజాలను భిన్న విధానాలు విలువలను నిర్ధారించే అధికారం రాజ్యాంగం ఇవ్వడం లేదు. ఇప్పుడు ఎన్నికలు రాబోతున్నాయి. నచ్చని పార్టీల అభిప్రాయాలను అడ్డుకున్న ఉదాహరణలు గతంలో ఉన్నాయి. ఆ ప్రకటనలు సరైనవికావని ఎవరైనా ఎడిటర్ నిర్ధారణ చేసి వాటిని ఆపితే మీ ఫ్యాక్ట్‌కమిటీ ఆ నిర్ధారణను తోసిపుచ్చవచ్చు కదా! అప్పుడేమవుతుంది? అని జస్టిస్ భాటియా ప్రశ్నించారు. విచారణకు హాజరైన మీడియా సంస్థలతరపు న్యాయవాది కూడా ఇది స్వేచ్ఛకు భంగకరమైన ఆలోచన అని గట్టిగా వాదించారు. ప్రభుత్వ తరపు న్యాయవాది సమర్థనకు తంటాలు పడ్డారు. సోలిసిటర్ జనరల్ కూడా పాల్గొనబోతున్నారు.

గతంలో జరిగిందేమిటి?

ఈ చర్చ ఇంత లోతుగా జరగడానికి బలమైన కారణాలున్నాయి. గతంలో నియమితమైన పిఐబి కమిటీ అనుభవం తీసుకుంటే చాలా దారుణంగా ఉంది. అనేకసార్లు ఈ కమిటీ కొన్ని వార్తలు ఫేక్ బూటకమని ప్రకటించింది. కాని దాని ప్రకటనలే అవాస్తవాలని తేలింది. 2020 డిసెంబరులో కేంద్ర నిఘా విభాగం(ఐబి) తరపున విడుదలైన నియామకాలకు సంబంధించిన అడ్వర్‌టైజ్‌మెంట్ బూటకమని గొప్పగా ప్రకటించింది. తర్వాత చూస్తే అది అధికారికంగా ఇచ్చిందేనని తేలింది. పిఐబి తన ట్వీట్‌నే తొలగించుకోవాల్సి వచ్చింది. కరోనా సమయంలో అర్నాబ్ గోస్వామి వంటివారు వలస కార్మికులు తరలిపోతున్న ఫొటోను మసీదు బ్యాక్‌గ్రౌండ్‌తో ఇవ్వడం ఎంత కలవరం కలిగించిందో గుర్తుండే ఉంటుంది. కరోనా కాలంలో ఢిల్లీలోని తబ్లీగీ జమాయత్ మర్కజ్ సంస్థలో ఏమి జరిగింది? ఈ విషయంలో అప్పట్లో ప్రధానితో సహా చేసిన వ్యాఖ్యలు, ప్రకటనలు ఎలావున్నాయి? మతాల మధ్య చిచ్చు పెట్టడానికి, తప్పుడు కథనాలు వదలడంపై చివరకు సుప్రీం కోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. హత్రాస్ ఘటనలోనూ బూటకపు చిత్రాలు వచ్చాయి. నిజమైన ఫొటోలు మార్ఫింగ్ ఫొటోలు పక్కపక్కనే చాలాసార్లు ప్రచురితమైనాయి. (ఇలాంటి దారుణమైన అనుభవాలు తెలుగు రాష్ట్రాలలోనూ ఉన్నాయి. వాటిలోకి వెళితే ఎవరు ఏమిటి అన్నది మరో వివాదమవుతుంది.) విచిత్రమేమంటే పిఐబి ఏర్పాటు చేసిన కమిటీ పరివార్ ప్రచారాల వాటి జోలికి పోయిందే లేదు. హైకోర్టు అడిగినట్టు తాము చెప్పిందే సత్యమని, తమ తప్పులను విమర్శించేదంతా అసత్యమని పిఐబి ద్వారా కేంద్రం నియంత్రణ చేయడం అనుమతించరానిది. ఎన్నికల సమయంలో మరీ ప్రమాదం. ఈ కేసు విచారణ సరైన తీర్పుకు దారితీస్తుందని ఆశించాలి. కనుక డేటా రక్షణ అన్నా సత్యశోధన అన్నా జరిగేది మాత్రం స్వేచ్ఛకు ఎసరు పెట్టడమే. అందుకు వ్యతిరేకంగా పోరాడితేనే ప్రజాస్వామ్యం వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోగలం. ■

అరంజోతి సుక్క

మనువాడడానికి మంచి పోరికి ఇంకో మంచి పోరడు గావాలె, మంచి పోరడికి ఇంకో మంచి పోరి గావాలె. పెద్దోళ్ళు కూసొని ఇసయాలు మాట్లాడుకుంటారు తరువాత. ఇసయాలంటే ఇసయాలే వేరే చెప్పే పనేలేదు. అంతేనా, ఇంగా ఏమేమి గావాలె అని ఆరా తీస్తే మంచి హాలు గావాలె, పురోహితుడు గావాలె. లగ్గం అదే అయిపోతది.

అవుండాలె ఇవుండాలె అని చెప్పేవాళ్ళే కాని ఆ తెచ్చినవన్నీ అంటే ఓ రెండు లేదా మూడు నెల్లు కష్టపడి తెచ్చిన వస్తువులన్నీ ఒకే ఒక గంటలో అయ్యోరు ఐపోజేస్తాడు. ముహూర్తం టయానికి జీలకర బెల్లం పెట్టేస్తాడు. అంతే అక్షింతలు చల్లేసి, ఆశీర్వదించేసి, బహుమానం ఇచ్చేసి, భోజనం చేసేసి అతిధులు వెళ్ళిపోతారు. తరువాత ఆ పూజలు ఈ పూజలు చేయించి అరంజోతి సుక్క అదే అరుంధతీ నక్షత్రం చూపించి ఇగ మీ సంసారం మీరే చూసుకోవాలని పురోహితులవారు ఇనాం తీసుకొని తనంతకు తాను పోతాడు. పొద్దున చూపినా కూడా అరజోతి సుక్క కనిపించిందని చెప్పాలె. మొన్న ఓ పెళ్ళికి పోతే కనీసం ఆకాశం కూడా చూపకుండా రేకుల కిందినించే అరంజోతి సుక్కను చూపించినాడు సామి. ఎటూ కనిపించని దాన్ని ఎక్కడ చూపించినా ఒక్కటే కదా అని అందరూ సర్దుకున్రు. మైసూరు పాకులో మైసూరుండదు, వెన్న బిస్కట్లలో వెన్న ఉండదు, ఇదీ అంతే అనుకున్నారు ఇంకొందరు.


జంధ్యాల రఘుబాబు

ఆ మధ్య మా బావ ఓ కథ చెప్పాడు. ఓ రాజుకు తన రాజ్యం, తాను ఆక్రమించిన రాజ్యాలూ అన్నీ చూడాలనిపించింది. మంత్రినడిగాడు చూపించమని. ఆయనేం చేశాడంటే ఆ కనిపించేదంతా నీ రాజ్యమే మహారాజా అన్నాడు. దానవతల ఏముంది అన్నాడు రాజుగారు. ఆ తరువాత సముద్రముంది అన్నాడు అమాత్యులవారు. దానవతల ఏముంది అన్నాడు రాజు మళ్ళీ. దానవతల ఇంకో రాజ్యముంది అన్నాడు. అదెవరిది అన్నాడు తిరిగి. యుద్ధానికి పోదామంటాడేమో అని అదీ మనదే మహారాజా అన్నాడు మహా మంత్రి. అయితే ఓకె అన్నాడు చక్రవర్తి.

అలా కనిపించేవన్నీ మనవేనని, కనిపించనివి కూడా మనవేనని అనుకుంటే పరవాలేదు. కానీ కనిపించేదంతా మిథ్య అనే వారు తమ తెలివినంతా ఉపయోగించి మన తెలివి పనిచేయకుండా చేస్తుంటారు. ఆ విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి మనం. రాజు గారి గుడ్డలు కనిపించకున్నా కనిపించాయి మహారాజా అనేరోజులు కావివి. అలాగే రాజుగారు ఎంత ఖరీదైన గుడ్డలు వేసుకుంటున్నాడు అని నిలదీసి అడుగుతున్న రోజులు. దేశంలో ఇబ్బంది పడే రాజు విదేశాలకు పోయి అక్కడంతా బాగుంది అనే రోజులు. ఆరోగ్యం, పత్రికా స్వాతంత్ర్యం మొదలైన అంశాల్లో ప్రపంచ జాబితాల్లో ఎక్కడో చివర్లో ఉండే మనల్ని చంద్రయాన్ మాదిరి ఎక్కడో పైపైకి పోతున్నామని చెప్పేరోజులు. ఇప్పుడు చంద్రయాన్ గురించి గొప్పగా చెబుతున్నారు. అది పూర్తిగా సైన్సుకు సంబంధించిన అంశం. సైన్సును నమ్మని వాళ్ళు, ఆ సైన్సు కనిపెట్టిన యానిమేషన్లతో దేవుడి సినిమాలు, దెయ్యాల సినిమాలు, సీరియళ్ళు తీసి, తమ ఎన్నికల వీడియోలు తీసి వాడుకునేవాళ్ళూ కోకొల్లలు.



అసలు ఆ శాస్త్రీయ విజ్ఞానం పెంచే సంస్థల్ని మొదటి ప్రధాని నెహ్రూ నుండి నేటివరకూ ఎవరు ఎన్ని స్థాపించారు, ఎవరు ఎన్ని ఆపేశారు అన్న విషయం బయటకు మాట్లాడితే అన్ని వివరాలూ బయట పడతాయి. మసిపూసి మారేడు కాయచేసే జనాల మాటలు ఇక చెల్లుబాటు అయ్యే కాలం లేదు. మా మిత్రుడొకాయన హనుమంతుడు చంద్రయాన్ రాకెట్టును అంతరిక్షంలోకి సురక్షితంగా తీసుకు పోతున్నట్టు ఉన్న ఫొటో ఒకటి పంపాడు. అతని నమ్మకం మీద ఎటువంటి కామెంట్ చేయలేదు. ఎవరి నమ్మకాలు వాళ్ళవి. ఎవరైనా సైన్సును నమ్మాల్సిందే చివరికి. ఎంత భక్తి ఉన్నవాడైనా అవసరమొస్తే ఆసుపత్రిలో ఆక్సిజన్

సురుకు

పెట్టుకోవలసిందే తప్ప నేను పెట్టుకోను అనడు. చంద్రయాన్ విజయం దేశం విజయం. దేశ ప్రజలందరి విజయం. మీది మాది మనందరిది అన్నట్టు సమిష్టి విజయం. దాన్ని పక్కదారి పట్టించి అదేదో మా పుణ్యఫలమనో, మా తెలివితేటలనో అంటే ఎవరూ ఒప్పుకోరు.

మంచి విమానాల్లో, హెలికాప్టర్లలో, ఖరీదైన కార్లలో తిరిగేవాళ్ళు సైన్సు గురించి తక్కువగా కాకున్నా అదేదో మానవాతీతశక్తి అనంటేనే కోపమొస్తుంది. అన్నం తినే ముందు దేవుడిని మొక్కుకుంటారే కాని రైతన్నను మొక్కుకోవాలి వాస్తవంగా. బస్సుల్లో, రైళ్ళలో ప్రయాణం చేసేవాళ్ళు లైట్లు వేస్తే దేవుణ్ణి మొక్కుకుంటారు. అక్కడ మొక్కవలసింది బొగ్గుగనుల్లో, జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో, విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికుల్ని. ఖరీదైన కారు కొన్నప్పుడు పూజ చేయించుకోమనండి అంటారు. ఎవరి ఇష్టం వారిది. అయితే పూజ చేయవలసింది ఆ కారు రోడ్డు మీదికి రావడానికి కారణమైన కార్మికులకు, మొక్కవలసింది టెక్నాలజీకి. మనకు పుష్పక విమానాలు ముందునుండే ఉన్నాయి అని చెప్పడం మాత్రమే టెక్నాలజీ కాదు. అమెరికానుండి ఎఫ్ పదహారు విమానాలని, ఫ్రాన్స్ నుండి రఫైల్ ఫైటర్సును తెచ్చుకుంటున్నామని మరవరాదు. మేక్ ఇన్ ఇండియా పోయి మళ్ళీ మేడ్ ఇన్ ఇండియా వచ్చినప్పుడే మళ్ళీ మన కాళ్ళపైన మనం నిలబడ్డామని చెప్పగలం.

టెక్నాలజీ పెరిగిపోతోంది, రియల్ ఎస్టేట్ వ్యాపారమూ పెరిగిపోతోంది. రెండింటినీ కలిపి చంద్రుడిపై ప్లాట్లు కూడా వేసే పనిలో ఉంటారు ఆ జనాలు. అంతేనా అరంజోతి సుక్క పైన కల్యాణ మండపాలు కట్టి అక్కడ పెళ్ళిళ్ళు చేస్తామని చెప్పినా చెప్పొచ్చు. అవెప్పుడో చేశామని చెప్పినా చెప్పొచ్చు జనాలు. మానవుడే మహనీయుడు అని ఆరుద్ర రాశారు కాని ఆ లిస్టులోకి పోయే మహనీయులు కొందరే. గ్రహతారలను అధికమిస్తామని చెప్పేవారే కాని వాళ్ళ మనసులు కుంచించుకుపోతున్న మరుగుజ్జు గోళాల్లా తయారవ్వడమే కాదు, ప్రజల మనసులను కూడా అలాగే చేసేస్తున్నారు. ఆ మాయలో పడినోళ్ళను బయటకు తేవడమే ఇప్పుడు కావలసిన ఇంటెలిజెన్సు అంటే తెలివన్న మాట. అదేదో కృత్రిమ తెలివని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు అనీ ఈ మధ్య తెగ ఇదైపోతున్నారు మనుషులు. అసలు నిజమైన తెలివికే తట్టుకోలేకపోతున్నామనుకుంటూ ఉంటే మధ్యలో ఇదొకటా అని తలబాదుకునే వాళ్ళూ ఉన్నారు. అదేదైనా ప్రజలకు ఉపయోగపడితే మేలు.

సెల్:9849753298

ఏకరూపత వర్సెస్ సమాన హక్కులు

(నిన్నటి సంచిక తరువాయి)

ఈ నాగాలాండ్ ఉదాహరణ దేనిని రుజువు చేస్తుంది? మొదటిది, మహిళా హక్కుల కోసమే ఈ ఏకరూప పౌరస్మృతి అనే ప్రచారం, బీజేపీ సిద్ధాంత కపటత్వాన్ని తెలియజేస్తుంది. "నాగా బిడ్డలు" డిమాండ్ చేసినప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 1/3 వంతు రిజర్వేషన్లను మహిళలకు నిరాకరించడం ద్వారా నాగాలాండ్‌లో మహిళలపై పురుషుల ఏకరూప హక్కుల్ని బీజేపీ అంగీకరించింది. రెండు, నాగాలాండ్‌లో ఆచార చట్టానికి పితృస్వామిక భాష్యాన్ని చెప్పిన మతఛాందసవాదులకు బీజేపీ అండగా నిలిచింది. మూడు, మార్పు కోసం, ముఖ్యంగా మహిళలతో పాటు మహిళా సంఘాలతో సంప్రదింపులు జరపడం అవసరం. కుటుంబ చట్టంతో పాటు గిరిజన వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పించే రాజ్యాంగ నిబంధనలకు మద్దతిస్తూ సంస్కరణల ద్వారా సమాజంలోని మహిళలందరికీ సమాన హక్కులు కల్పించే వారికి సీపీఐ(ఎం) మద్దతిస్తుంది. ఆచార చట్టాన్ని రద్దుచేయాలని కాదు, దానిని సంస్కరించాలనేదే వాదన.

వ్యక్తిగత చట్టాల్లో సంస్కరణ

వ్యక్తిగత, ఆచార చట్టాల్లో సంస్కరణలు తక్షణవసరం. నాగాలాండ్ విషయంలో చూపిన విధంగా ఎటువంటి సంస్కరణనైనా వ్యతిరేకించే వర్గాల్లో రాజకీయ పలుకుబడి ఉన్న వారిని బీజేపీ, ఆ పార్టీ ప్రభుత్వాలు సమర్థిస్తాయి. ఆఖరికి చర్చికి సంబంధించిన సంస్కరణల విషయంలో కూడా బీజేపీ సాంప్రదాయవాదుల పక్షానే నిలబడుతుంది. ముస్లిం మతానికి సంబంధించిన విషయంలోనే బీజేపీ, ఆ పార్టీ ప్రభుత్వాలు ఆ మతాన్ని చాలా దూకుడుతనంతో లక్ష్యంగా చేసుకుంటాయి. అదేవిధంగా బీజేపీ ఆధిపత్య రాజకీయ చట్రం ఆయా మతాల్లోని సంస్కర్తలను ఆత్మరక్షణలోకి నెట్టి వేస్తుంది. ముస్లిం మతంలోని మత ఛాందసవాదులు సంస్కరణల కోసం ముస్లిం మహిళలు చేస్తున్న డిమాండ్లను నిరాకరించారు. అంతేకాక తమను తాము ముస్లిం మత ప్రతినిధులుగా గుర్తించుకునే రాజకీయ శక్తులు సంస్కరణల అవసరం గూర్చి ఏనాడూ మాట్లాడకపోగా, అసమాన యథాతథస్థితిని బలోపేతం చేసేందుకు బీజేపీ ఆధిపత్యాన్ని ఉపయోగించుకున్నారు. అలాంటి తిరోగమన వైఖరులు, తన లక్ష్యాల ప్రచారంలో బీజేపీకే సహాయపడతాయి. అన్నివర్గాల మహిళలందరికీ సమాన హక్కులు అనే నిజమైన, అత్యవసర సమస్యల నుండి దారి మళ్ళించడానికి ప్రయత్నిస్తున్న విభిన్న ధోరణులను ఎదుర్కోవడం అవసరం. చారిత్రాత్మకంగా, ఇది చాలా వివాదాస్పదమైన సమస్య. ఎందుకంటే ఇది మహిళల అదుపు, కుటుంబంలోని మహిళల అధీనంపైన ఆధారపడి ఉంటుంది. మతఛాందసవాద శక్తులతో ఎలాంటి రాజీ ఉండకూడదు, కానీ సంస్కరణల ప్రక్రియ ముందుకు పోయేందుకు ఆయా సంఘాలతో యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ ప్రక్రియకు సీపీఐ(ఎం) కట్టుబడి ఉంటుంది. మహిళా వ్యతిరేక సాంప్రదాయాలు, వ్యక్తిగత చట్టంలోని ఆచారాలను అంతం చేయడానికి ముస్లిం మహిళలతోపాటు అన్ని



వర్గాల మహిళల డిమాండ్లను సీపీఐ(ఎం) సమర్థిస్తుంది.

గోవా పౌరస్మృతి ఉదాహరణ

బీజేపీ, గోవా పౌరస్మృతిని చాలా ముఖ్యమైనదిగా భావిస్తుంది. ఇటీవల రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉత్తరాఖండ్‌లో ఒక బహిరంగసభలో రాష్ట్రంలో ఏకరూప పౌరస్మృతికి చొరవ చూపినందుకు ముఖ్యమంత్రిని అభినందించాడు. ఆయన "గోవాలో ఏకరూప పౌరస్మృతి ఉన్నప్పుడు దేశంలోని మిగతా ప్రాంతంలో ఎందుకు ఉండకూడదని" అడిగాడు. ఇలాంటి వాదన చేయడానికి ముందుగా ఆయన వాస్తవాల్ని అధ్యయనం చేయాలి. వాస్తవంగా అలాంటి కోడ్ పని చేయదు అనడానికి గోవా సివిల్ కోడ్ చక్కని ఉదాహరణ. గోవా కోడ్‌లోని కొన్ని అంశాల్లో ఉమ్మడి చట్టాలు వర్తిస్తున్నప్పటికీ, ఇతర అనేక అంశాల్లో అసమానమైన భిన్న సమాజాల కుటుంబ చట్టాల ప్యాకేజిగా ఉంది. ఉదా:- వివాహ రుజువు విషయంలో క్యాథలిక్‌లకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. చర్చిలలో వివాహం చేసుకున్నవారు పౌరచట్టం ప్రకారం విడాకుల నిబంధనల నుండి మినహాయించబడతారు. ముస్లింలు బహుభార్యాత్వపు వివాహాలు చేసుకోకూడదు, కొన్ని పరిస్థితుల్లో హిందూ పురుషులను ద్విభార్యత్వపు వివాహాలు చేసుకోడానికి అనుమతిస్తారు. ఇది గోవా కోడ్ లోని ఒక ప్రత్యేక విభాగ మైన "ద జెంటైల్ హిందూ కస్టమ్స్ అండ్ యూసేజెస్ కోడ్" ప్రకారం జరుగుతుంది. దీని నిబంధనలు అత్యంత తిరోగమనం. హిందువు అయిన ఒక భార్య తాను 25సంవత్సరాల కంటే ముందు బిడ్డకు జన్మనివ్వడంలో విఫలమైతే, లేదా ఆమె తన 30వ యేటకు ముందే మగబిడ్డకు జన్మనివ్వడంలో విఫలమైతే, అప్పుడు హిందువు అయిన భర్త రెండవ భార్యను వివాహం చేసుకోవచ్చు. ఒక హిందూ మహిళ వ్యభిచారం చేస్తే, విడాకులకు అది కారణం కావచ్చు కానీ, అదే పని హిందూ పురుషుడు చేస్తే అది విడాకులకు కారణం కారాదు. అందుకే బీజేపీ, గోవా కోడ్‌ను ఉదహరిస్తుందా? వారే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఎందుకు ఈ మహిళా వ్యతిరేక నిబంధనలు ఇంకా చట్టాలుగానే మిగిలి ఉంటున్నాయి? అన్ని వర్గాల మహిళలు, వారి సంఘాలు సామాజిక, న్యాయపరమైన సంస్కరణల కోసం నిర్వహించిన సాహసోపేత పోరాటాల ద్వారా సీపీఐ(ఎం) వైఖరి ఏమిటో తెలిసింది. మహిళల సమాన చట్టపరమైన హక్కుల సమస్యను మతతత్వంతో ముడిపెట్టడం, ఏకరూప పౌరస్మృతి పేరుతో సమాజాన్ని విభజించే బీజేపీ చర్యల్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తుంది. అన్ని వర్గాల మహిళలకు సమాన హక్కులు సాధించడమే సీపీఐ(ఎం) ప్రధాన లక్ష్యం. ఏకరూపత సమానత్వంతో సమానం కాదు. పోరాటాన్ని ముందుకు తీసుకొని పోయేందుకు 21వ "లా కమిషన్ నివేదికొ ప్రాతిపదికగా ఉండాలి. ఈ కమిషన్ నివేదికను చర్చించడానికి బీజేపీ ప్రభుత్వం ఎందుకు తిరస్కరిస్తుందో దేశ ప్రజలకు తెలియజేయాలి. ("పీపుల్స్ డెమోక్రసీ" సౌజన్యంతో)

- బృందాకరత్

అనువాదం:బోడపట్ల రవీందర్, 9848412451

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ప్రమాదంలో బోట్‌మెన్‌ల జీవనోపాధి

- వారణాసిలో గంగా నదిపై వాటర్ టాక్సీ సర్వీస్‌కు ప్రతిపాదన
- గుజరాత్ నుంచి నగరానికి చేరిన వాటర్ ట్యాక్సీలు
- ఇప్పటికే వారం పాటు నిరసన చేసిన బోట్‌మెన్‌లు
- ప్రధాని మోడీ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం



ఆందోళన వ్యక్తం చేస్తున్న బోట్‌మెన్‌లు

లక్నో: ప్రధాని మోడీ సొంత నియోజకవర్గం వారణాసిలో పడవ నడుపుకొని జీవనం సాగించే వారు (బోట్‌మెన్‌లు) ఆందోళనలో ఉన్నారు. వారి జీవనోపాధి ప్రమాదంలో ఉన్నది. కారణం.. వారణాసి మునిసిపల్ కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయం. వారణాసిలో ఉండే గంగా నదిలో ఇప్పటి వరకు పడవ నడిపేవారు యాత్రికులు, పర్యాటకులను తమ పడవల్లో తీసుకెళ్తూ జీవనం సాగించేవారు. అయితే, వారణాసి యంత్రాంగం మాత్రం వారి ఉపాధికి గండి కొట్టే చర్యలకు దిగింది. గంగా నదిలో వాటర్ ట్యాక్సీలను నడపాలని నిర్ణయించింది. ఇక్కడి బోట్‌మెన్‌లను ఆందోళనకు గురి చేస్తున్నది.

వారణాసి మునిసిపల్ కార్పొరేషన్ తీరును వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది తమ జీవనోపాధికి ఆటంకం కలిగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "నేను ఇక్కడ 42 ఏండ్లుగా పని చేస్తున్నాను. మొదటగా.. కోవిడ్ సమయంలో మా ఉపాధి దెబ్బతిన్నది. మేము ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు గుజరాత్ నుంచి వాటర్ ట్యాక్సీలను ప్రవేశపెట్టటం ద్వారా ఉన్నవారి జీవనోపాధిని తొలగించాలని వారణాసి యంత్రాంగం చూస్తున్నది" అని సుజీత్ నిషాద్ (56) అనే బోట్‌మెన్ వెల్లడించారు. తాను 14 ఏండ్ల నుంచి ఈ వృత్తిలో ఉన్నానని చెప్పారు. వాటర్ ట్యాక్సీల వల్ల నిషాద్ లాంటి వారు ఎంతో మంది ఆందోళన చెందుతున్నారు.

పదివేల కుటుంబాలపై ప్రభావం

వారణాసిలో అనేక దశాబ్దాలుగా గంగా నదిపై పర్యాటకులు, యాత్రికులను తీసుకువెళుతున్న 1,500 దేశీయ పడవలు ఇప్పటి వరకు 84 ఘాట్‌లకు సేవలు అందిస్తున్నాయి. గత వారం వాటర్ ట్యాక్సీ ప్రయాణీకులను ఆకర్షించిన తర్వాత దాదాపు పదివేల సంప్రదాయ బోట్‌మెన్ కుటుంబాలపై అనిశ్చితి నెలకొన్నది.

మాకు సమాచారం అందించలేదు

నీటి ట్యాక్సీలు నడిపేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకునే ముందు తమకు సమాచారం అందించలేదని 'మా గంగా నిషాదరాజ్ సేవా న్యాస్' అధ్యక్షుడు ప్రమోద్ మాంఝీ ఆరోపించారు. "వాటర్ టాక్సీలు ఘాట్‌ల వద్ద తిరుగుతుంటే, అవి మా ఏకైక ఆదాయ వనరు అయిన వ్యాపారాన్ని ప్రభావితం చేస్తాయి. కాబట్టి, వాటర్ ట్యాక్సీలను నడపకూడదు" అని మాంఝీ అన్నారు. బోట్‌మెన్‌ల సమస్యలను లేవనెత్తుతూ 'మా గంగా నిషాద్‌రాజ్ సేవా న్యాస్' యూనియన్ బ్యానర్‌లో వందలాది మంది స్థానిక బోట్‌మెన్‌లు గంగా నదిపై ప్రతిపాదిత వాటర్ ట్యాక్సీ సర్వీసుకు నిరసనగా వారం రోజుల పాటు సమ్మె చేశారు. వారు బోట్ల నిర్వహణను నిలిపివేశారు. యాత్రికులు, పర్యాటకులు పడవ ప్రయాణాల పట్ల ఆసక్తి చూపటం లేదు. ఇది భారీ నష్టానికి దారితీసింది.

'మళ్లీ సమ్మెకు దిగుతాం'

వాటర్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించవద్దని తాము అనేకసార్లు కోరినప్పటికీ జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులు తమ గోడును పట్టించుకోలేదని సంఘం ఆరోపించింది. "ఒక మార్గాన్ని కనుగొంటామని అధికారులు మాకు హామీ ఇవ్వడంతో మేము మా సమ్మెను విరమించుకున్నాం. కానీ మా డిమాండ్ నెరవేరే వరకు మేం త్వరలో మరో సమ్మెను ప్రారంభిస్తాం" అని మా గంగా నిషాద్‌రాజ్ సేవా న్యాస్ అధ్యక్షుడు మాంఝీ అన్నారు. వారణాసిలో సుమారు 10 వేల మంది బోట్‌మెన్‌లు పడవ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారనీ, ఇక్కడ 1500 పడవలు పనిచేస్తున్నాయని చెప్పారు. నిషాద్ కమ్యూనిటీకి చెందిన దాదాపు 50,000 మంది సభ్యులు కేవలం బోటింగ్‌పైనే ఆధారపడి జీవిస్తున్నారనీ, గంగా నదిపై వాటర్ ట్యాక్సీలను నడపడం వల్ల వారి జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాంఝీ మాట్లాడుతూ.. "మునిసిపల్ కార్పొరేషన్ యొక్క క్రూయిజ్ సర్వీస్ రూ. 1,500 వసూలు చేస్తున్నది. అయితే బోట్ మెన్ కమ్యూనిటీ అదే రకమైన రైడ్ కోసం రూ. 400 మాత్రమే తీసుకుంటుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ వాటర్ ట్యాక్సీల రాకపోకలను సంఘం అనుమతించబోదు" అని చెప్పారు.

మోడీ మా ప్రయోజనాలను విస్మరించారు

వారణాసికి చెందిన నిషాద్-కశ్యప్ కమ్యూనిటీకి చెందిన బోట్‌మెన్‌లు, ప్రధాని మోడీ నిర్లక్ష్య వైఖరితో సంతోషంగా లేరు. పాలనా యంత్రాంగం తమను మోసం చేసిందని వారు భావిస్తున్నారు. "2014లో వారణాసి నుంచి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అత్యంత నిర్లక్ష్యానికి గురైన సమాజం తమ పరిస్థితి మెరుగుపడుతుందని భావించి మోడీ హృదయపూర్వకంగా మద్దతు పలికారు. అయితే అప్పటి నుంచి తమ ప్రయోజనాలను విస్మరించారు" అని వారు అంటున్నారు. గుజరాత్‌లోని భావ్‌నగర్ నుంచి వాటర్ ట్యాక్సీలుగా వినియోగించుకునేందుకు కనీసం పది మోటార్‌బోట్లు ఇటీవల వారణాసికి వచ్చాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే జూలై 15 నాటికి ట్యాక్సీలు అందుబాటులోకి రానున్నాయి.

ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారు

మరోవైపు, బీజేపీ పేద ప్రజల నుంచి వ్యాపారాన్ని లాగేస్తున్నదని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. బోట్‌మెన్‌లకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. వారి నిరసనను సమర్థిస్తూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని అన్నారు.

ఎస్పీ చీఫ్ అఖిలేశ్



24 క్యారెట్లు	- 60,000	▲ 380
22 క్యారెట్లు	- 55,000	▲ 350
కిలో వెండి	- 81,800	▲ 1800

కూర'గాయాల'కు మియా ముస్లింలే కారణమట!

- అస్సాం సీఎం బిశ్వశర్మ వితండవాదం

గౌహతి : రాష్ట్రంలో కూరగాయల ధరలు పెరగడానికి మియా ముస్లిం వ్యాపారులే కారణమంటూ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కూరగాయలు ఎక్కువగా విక్రయించేది మియా ముస్లింలేనని అంటూ ఒకవేళ అస్సాం ప్రజలు వాటిని అమ్మితే వారు తమ ప్రజల నుండి ఎక్కువ ధరలు వసూలు చేయరని ఆయన చెప్పుకొచ్చారు. 'గ్రామీణ ప్రాంతాలలో రైతులు విక్రయించే కూరగాయల ధరలు ఎక్కువగా లేవు. అయితే అవే కూరగాయలను గ్రామాల నుండి కొనుగోలు చేసి గౌహతికి తీసుకొచ్చి అమ్మితే ధరలు పెరిగిపోతున్నాయి. కూరగాయలను అధిక ధరలకు అమ్మే వారు ఎవరు? వారు మియా వ్యాపారులు. వారే ఎక్కువ ధరకు అమ్ముతున్నారు' అని తెలిపారు. తూర్పు బెంగాల్ మూలాలు ఉన్న ముస్లింలను మియా ముస్లింలు అని పిలుస్తారు. అస్సాం ప్రజల నుండి వారు ఎక్కువ రేటు వసూలు చేస్తున్నారని, గౌహతిలో స్థానిక కూరగాయల మార్కెట్లపై మియాలు పెత్తనం చెలాయిస్తున్నారని బిశ్వశర్మ ఆరోపించారు. బిశ్వశర్మ వ్యాఖ్యలపై ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. 'ఇలాంటి వారు తమ ఇంటిలో గేదె పాలు ఇవ్వకపోయినా, కోడి గుడ్డు పెట్టకపోయినా మియాలే కారణమని నిందలు వేస్తుంటారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నెపం మోపుతారు' అని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై కూడా ఆయన విమర్శలు సంధిస్తూ ప్రధానికి, విదేశీ ముస్లింలకు మధ్య గాఢమైన స్నేహం ఉన్నదని అంటూ వారిని అడిగి టమాటాలు, బంగాళదుంపలు వంటి కూరగాయలను తెప్పించుకోవాలని హితవు పలికారు. బిశ్వశర్మ వ్యాఖ్యలపై ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) అధ్యక్షుడు, ఎంపీ బద్రుద్దీన్ అజ్మల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముస్లింలు, అస్సాం ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బిశ్వశర్మ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. కూరగాయల ధరలు పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని చెప్పారు.

24 గంటల విద్యుత్ ఇచ్చిన సబ్‌స్టేషన్‌ల పరిధిలో మేం ఓట్లు అడగం

(మొదటిపేజీ తరువాయి)

పునరుద్ఘాటించారు. శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి గంగుల కమలాకర్ తదితరులు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. వారి వాదనలో పస లేదని ఎద్దేవా చేశారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లాగ్ బుక్‌లు చూపించి 24గంటల కరెంటు రావడం లేదని నిరూపించారని గుర్తు చేశారు.

విద్యుత్ ఫైల్స్ విడుదల చేస్తాం

విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి, అక్రమాలపై త్వరలోనే విద్యుత్ ఫైల్స్ విడుదల చేస్తామని రేవంత్ హెచ్చరించారు. తాను 20 ఏండ్లుగా ప్రతిపక్షంలో ఉండి ప్రజల కోసం కొట్లాడుతున్నానని తెలిపారు. టీడీపీలో చేరినప్పుడు కూడా ప్రతిపక్షంలోనే ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా ప్రతిపక్షంలోనే ఉండి ఆత్మగౌరవంతో ప్రజల కోసం కొట్లాడిన చరిత్ర నాది అని వ్యాఖ్యానించారు. చత్తీస్‌గఢ్‌లో మిగులు విద్యుత్ ఉన్నా అక్కడ 24 గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వడం లేదన్న బీఆర్‌ఎస్ నేతల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. 'కేసీఆర్ పుట్టిన చింతమడకలో ఇంటికి రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు. మరీ రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు ఎందుకు ప్రకటించలేదు. ఇదే విషయాన్ని కొండారెడ్డిపల్లికి ఎందుకు వర్తింపచేయలేదు. రాష్ట్రాలను బట్టి ప్రాధాన్యతలు మారుతుంటాయి. ఈ విషయం కూడా తెలియని మూర్ఖులు అని ఎద్దేవా చేశారు.

1999 కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉచిత విద్యుత్ హామీ

వైఎస్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉచిత విద్యుత్ అంశాన్ని పెట్టామని గుర్తుచేశారు. అప్పుడు అధికారంలోకి రాలేదు కాబట్టి ఉచిత విద్యుత్ ఇవ్వలేకపోయామని తెలిపారు. అప్పట్లో అధికారంలోకి వచ్చిన టీడీపీ విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పోరాడారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో 25 వేల మంది రైతుల మీద క్రిమినల్ కేసులు పెట్టారనీ, ఆ ఉద్యమం సందర్భంగా చేపట్టిన 'ఛలోఅసెంబ్లీ' కార్యక్రమంపై బషీర్‌బాగ్ వద్ద కాల్పులు జరిపితే ముగ్గురు రైతులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ పార్టీ ఆలోచన చేయక ముందే కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతులకు ఉచిత విద్యుత్ అందించిందని తెలిపారు. మంత్రి పదవి కోసం ఆనాడు కేసీఆర్ చంద్రబాబు చెప్పులు మోసెందుకు సిద్ధమైంది నిజం కాదా? అని ప్రశ్నించారు. తొమ్మిది నెలలైనా చంద్రబాబు కేసీఆర్‌కి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదనీ, తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరావు, బొజ్జలగోపాలకృష్ణారెడ్డి, వేమూరి రాధాకృష్ణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇందుకు ప్రత్యక్ష సాక్షులు అని వ్యాఖ్యానించారు. బొజ్జల ఇచ్చిన కోటి రూపాయాలతో ఆనాడు కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారని ఆరోపించారు.

కామారెడ్డి వైపు ఎందుకు చూస్తున్నారు?

'బీఆర్ఎస్ నాయకులు, మంత్రులు తొమ్మిదేండ్లుగా పాలిస్తున్నారు. చెప్పిన వాటికంటే ఎక్కువ చేశామని వ్యాఖ్యానిస్తుంటారు. అదే నిజమైతే ఇప్పుడు 104 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు ఇవ్వాలి. కేసీఆర్‌కు దమ్ము నెత్తురుంటే తిరిగి గజ్వేల్ నుంచే పోటీ చేయాలి. లేకుంటే కేసీఆర్ మాడ అని ఒప్పుకోవాలి' అని కోరారు. సీఎం కేసీఆర్ కూడా గజ్వేల్‌లో ఓడిపోతారని సర్వేల్లో తేలిందనీ, అందుకే కామారెడ్డిలో సర్వే చేయించుకుంటున్నారని విమర్శించారు. ఇప్పుడున్న సిట్టింగ్‌లకే టికెట్లు ఇస్తానంటూ కేసీఆర్ ఎందుకు చెప్పడం లేదు? అని ప్రశ్నించారు.

పోచారం, గుత్తాకు వయసు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదు

'బీఆర్ఎస్ సర్కారు 24 గంటల కరెంట్ ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 9 గంటల ఉచిత కరెంట్‌నే 2018 వరకు విడతల వారిగా ఇచ్చారు. బీఆర్ఎస్ 2018 మేనిఫెస్టోలో సింగరేణి బొగ్గు గనుల దగ్గర విద్యుత్ ప్లాంట్‌లు పెట్టాలని పొందుపరిచారు. కానీ ఎలాంటి బొగ్గు గనులు లేని యాదాద్రికి పవర్ ప్లాంట్ తరలించారు. అత్యంత అవినీతిపరులే కేసీఆర్ సలహాదారులుగా ఉన్నారు. మంత్రులు ఏ పార్టీలో నుంచి వచ్చారు. కేసీఆర్ సత్య హరిశ్చంద్రుడు అని చెప్పడానికి హరీశ్‌కు సిగ్గుండాలి' అని విమర్శించారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మండలి చైర్మెన్‌కు వయసు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదు. పదవుల్లో ఉన్న గుత్తా, పోచారం రాజకీయాలకతీతంగా ఉండాలి. కానీ ప్రత్యక్ష రాజకీయ నాయకుల మాదిరిగా ప్రతిపక్ష పార్టీల మీద విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ బూట్లు నాకుతున్నారు. పోచారం కొడుకులు కంకర నుంచి ఇసుక వ్యాపారం దాకా చేయని దందా లేదు. తన కొడుకుల కోసమే పోచారం దిగజారి ప్రవరిస్తున్నారు. పంచాయతీకి కూడా పనికిరాని గుత్తా సుఖేందర్‌రెడ్డిని రెండు సార్లు కాంగ్రెస్ ఎంపీని చేసింది. మంత్రి పదవి మీద ఆశతో గుత్తా బీఆర్ఎస్‌లో చేరిండు. ఇప్పుడు గుత్తా తన కొడుకును నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రంగంలోకి దించేందుకు దిగజారి ప్రవర్తిస్తున్నారు. నల్లగొండలో గుత్తాను కోమటిరెడ్డి బండకేసి కొట్టిండు. పోచారం, గుత్తాలను రైతు కులం నుంచి బహిష్కరించాలి. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి వారు రాజకీయాలు మాట్లాడుతున్నారు. పార్టీలకు ద్రోహం చేశారు. నమ్మిన నాయకులను మోసం చేశారు. ఇప్పుడు ప్రజలకు కూడా ద్రోహం చేస్తున్నారు. కొడుకుల కోసం ఇంతగా దిగజారుతారా? వారిని గవర్నర్ వెంటనే పదవుల నుంచి బర్తరఫ్ చేయాలి' అని ఘాటుగా విమర్శించారు.

హైదరాబాద్‌కు వలసొచ్చిన
మొదటి స్థానికేతరులు జైనులు

టీ-హబ్ వ్యవస్థాపకత కలలు రూపుదిద్దుకుంటాయి

- జేఐఐఎఫ్ స్కిల్లాథాన్ ప్రారంభోత్సవంలో ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'హైదరాబాద్‌కు నాలుగో నిజాం కాలంలో వలసొచ్చిన మొదటి స్థానికేతరులు జైనులు. అప్పటి నుంచి జైనులు రాష్ట్ర ప్రగతికి దోహదపడ్డారు. టీ-హబ్‌లో ఇంక్యుబేట్ చేయబడిన స్టార్టప్‌లకు మరిన్ని కార్పొరేట్ అవకాశాలను అందించాలి. వారికి మార్గనిర్దేశం చేసేందుకు సాయం తీసుకొండి. మా ఆవిష్కరణలు, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి టీ-హబ్‌తో భాగస్వామ్యం కండి' అంటూ జైన పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్, టీ-హబ్ కలలు ఇక్కడ రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. జైనా ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ ఫౌండేషన్(జేఐఐఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జేటీఓ) నేతృత్వంలో జైన పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రొఫెషనల్స్‌తో కూడిన సమ్మేళనాన్ని హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో శనివారం రెండు రోజులపాటు 6వ వార్షిక కాన్‌క్లేవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జయేష్‌రంజన్ మాట్లాడుతూ భారతదేశం, దుబాయ్, సింగపూర్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన 400 మందికిపైగా ప్రతినిధులు హాజరుకావడం, ఈ సమావేశం నిర్వహించడానికి ముంబైకి బదులుగా హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో నిర్వహించడంతో తెలివైన నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. వ్యాపారాలను నిర్వహించడంలో ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదనే ప్రజాదరణ పొందిన నమ్మకానికి భిన్నంగా, రాష్ట్రంలో వ్యవస్థాపకతను పెంపొందించే అద్భుతాన్ని సృష్టించడానికి టీ-హబ్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. టీ-హబ్ తమ కిరీటంలో ఒక ఆభరణం. టీ-హబ్‌తో పాటు, తాము నగరంలో మరో 70 వినూత్న స్థలాలను కలిగి ఉన్నామని వివరించారు. ఈ రాష్ట్ర ఇన్నోవేషన్ పాలసీ లక్షణం ఏమిటంటే, స్టార్టప్‌లు ప్రభుత్వానికి సంబంధించిన ఏవైనా ఉత్పత్తులను కలిగి ఉంటే, ప్రభుత్వమే వారి మొదటి కస్టమర్ అవుతుందని చెప్పారు. ప్రభుత్వ విధానాలను అనుసరించకుండా వారి ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ పాలసీ అమల్లోకొచ్చిన తర్వాత తొమ్మిదేండ్లల్లో 60 ఉత్పత్తులను కొనుగోలు చేశామని గుర్తుచేశారు. టీ-హబ్ సీఈఓ ఎం.శ్రీనివాస్‌రావు దేశ జనాభాలో 0.5శాతం ఉన్న జైనులు 24శాతం ఆదాయం పన్ను చెల్లిస్తున్నారని అన్నారు. టీ-హబ్ ప్రయాణం, కార్యకలాపాల గురించి వివరించారు. 30 విభిన్న రంగాలలో 700 స్టార్టప్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాసరావు సమక్షంలో టీ-హబ్, జేఐఐఎఫ్ మధ్య కుదిరిన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ పత్రాలను ఇరువురు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఐఐఎఫ్ చైర్మెన్ రజత్‌మెహతా, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ చైర్మెన్ రిషబ్ సవాన్‌సుఖ్లా, జేటీఓ అపెక్స్ ప్రెసిడెంట్ అభయశ్రీశ్రీమల్, హైదరాబాద్ చాప్టర్ చైర్మెన్ సుశీల్ సంచేటి, వ్యవస్థాపక సభ్యులు, ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

- ఓయూ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రొ. జి.మల్లేష్
- ఓయూలో మహాధర్నా
- పాల్గొన్న అన్ని యూనివర్సిటీల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్



నవతెలంగాణ-ఓయూ

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ఓయూ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జి.మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఓయూలో శనివారం తలపెట్టిన మహాధర్నా విజయవంతమైంది. ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రధాన రహదారి బస్టాండ్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తమను రెగ్యులరైజేషన్ చేసేందుకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మహాధర్నాకు ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొ. జి.మల్లేష్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓయూలో ఎన్నో సంవత్సరాలుగా బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని తెలిపారు. వెంటనే సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని వారిని రెగ్యులర్ చేయాలని తమ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయడం ద్వారా యూనివర్సిటీలను బలోపేతం చేయొచ్చని తెలిపారు. ఓయూ మ్యాథమెటిక్స్ హెడ్ ప్రొ. కిషన్ మాట్లాడుతూ.. రెగ్యులర్ టీచింగ్ ఫ్యాకల్టీతో సమానంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని వివరించారు. యూనివర్సిటీలలో పెద్దఎత్తున ఖాళీలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యార్థి నాయకులు ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అన్ని అర్హతలతో ఎన్నో ఏండ్లుగా యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంటాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పట్ల ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదన్నారు. ఓయూ చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉదన్నారు. ఓయూ బీసీసెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ ఏ.పరశురాం, వర్కింగ్ చైర్మెన్ డాక్టర్ డి.ధర్మతేజ, కో చైర్మెన్ డాక్టర్ రాందాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మహాధర్నా అనంతరం ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ తమను రెగ్యులరైజ్ చేయాలని మరోమారు వారు విజ్ఞప్తి చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దునుకు వేలాద్రి, కాంట్రాక్ట్ అసిస్టెంట్ కాకతీయ యూనివర్సిటీ నాయకులు డాక్టర్ కరుణాకర్ రావు, డాక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ రాజేష్, తెలంగాణ యూనివర్సిటీ నాయకులు డాక్టర్ దత్త హరి, డాక్టర్ నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

టీఎస్‌సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు స్థితప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో ఆదివారం నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగి నరేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఓపీఎస్ సంకల్ప రథయాత్ర జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్‌లో మొదలై రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా, రెవెన్యూ కేంద్రాల్లో ఈనెల 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ముగుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని టీజీవో, టీఎన్జీవో, పీఆర్టీయూటీఎస్, ట్రెసా, జ్యుడీషియరీ, వ్యవసాయ, నీటిపారుదల, వైద్య రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్, టీఎస్టీయూ, టీపీయూఎస్‌తోపాటు ఇతర ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘాలు, అన్ని శాఖల ఉద్యోగ సంఘాలు, సీపీఎస్ ఉద్యోగులే కాకుండా ఓపీఎస్‌లో ఉన్న ఉద్యోగులూ ఈ యాత్రకు మద్దతు ప్రకటించారని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులను అభద్రతాభావానికి గురి చేస్తున్న ఈ సీపీఎస్ అటు ప్రభుత్వానికి, ఇటు సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టపరిచే విధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే దేశంలో ఆరు రాష్ట్రాల్లో ఈ విధానం పట్ల సమీక్షలు చేసి కమిటీలు వేసి సీపీఎస్‌ను సంపూర్ణంగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయని గుర్తు చేశారు. ఈ విధానం కేవలం కార్పొరేట్లకు ఆర్థిక పరిపుష్టి కలిగించేలా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము దాదాపు రూ.ఎనిమిది వేల కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ సొమ్ము పీఎఫ్ఆర్డీఏ ద్వారా ఎన్ఎస్‌డీఎల్ జాబితా కంపెనీల్లో పెట్టుబడులుగా షేర్ మార్కెట్లో ఉన్నాయని వివరించారు. ఈ విధానం రద్దు వల్ల అటు ప్రభుత్వానికి, రాష్ట్రంలోని 1.72 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు, వారికి సామాజిక భద్రత చేకూరుతుందని తెలిపారు. రాష్ట్రంలోనూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

గ్రామ పంచాయతీ భవనాలను వేగంగా పూర్తి చేయాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులకను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి అడిషనల్ కలెక్టర్లు, డీపీఓ, డీఆర్‌డీఓలతో పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హరితహారంలో లక్ష్యాలకనుగుణంగా గ్రామాల్లో మొక్కలు నాటాలని సూచించారు. దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ల పనులలో వేగం పెంచాలని నిర్దేశించారు.

హిమాచల్లో వరద బీభత్సం.. రూ.180 కోట్ల సాయం చేసిన కేంద్రం

నవతెలంగాణ - హిమాచల్ ప్రదేశ్

గత కొన్నిరోజులుగా హిమాచల్ ప్రదేశ్ వరదలతో అతలాకుతలమైన విషయం తెలిసిందే. దాదాపు 100 మంది ఈ వరదల్లో ప్రాణాలు కోల్పోయారు. కోట్లలో ఆర్థిక నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు కేంద్రం అండగా నిలిచింది. రాష్ట్రం వరద ప్రభావం నుంచి కోలుకోవడానికి రెండో విడత సహాయ నిధిని ముందస్తుగా విడుదల చేసేందుకు కేంద్ర మంత్రి అమిత్ షా ఆమోదం తెలిపారు. రూ.180.40 కోట్లను ఎస్‌డీఆర్ఎఫ్ (ఎస్డీఆర్ఎఫ్)కి కేటాయించారు. వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంద్రం హిమాచల్ ఎస్డీఆర్ఎఫ్ కి 2023-24 సంవత్సరంలో విడుదల చేయాల్సిన సహాయ నిధిని ముందుగా విడుదల చేయనున్నట్లు అధికారక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే జులై 10న మొదట విడత కింద రూ.180.40 కోట్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలకు వరదలు సంభవించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలను పరిశీలించడానికి కేంద్రం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ (ఐఎంసీటీఎస్)లను కూడా ఏర్పాటు చేసింది.

ఏపీలో బోరు నుంచి ఎగసిపడుతున్న అగ్నికీలలు

నవతెలంగాణ - అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లోని రాజోలులో బోరులో నుంచి గ్యాస్, మంటలు ఎగసిపడుతున్నాయి. బోరు పైన సుమారు 20 అడుగుల మేర అగ్ని కీలలు ఎగసిపడుతున్నాయి. రాజోలు మండలం శివకోటిలోని ఆక్వా చెరువు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. శనివారం ఉదయం నుంచి గ్యాస్, అగ్నికీలలు ఎగసిపడుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. జనం భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న ఓఎన్జీసీ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం మంటలు ఎగసిపడుతున్న ప్రదేశంలో గతంలో సెస్మిక్ సర్వే జరిగిందని స్థానికులు తెలిపారు. ఆక్వా చెరువుల్లో నీటి కోసం ఆరేళ్ల క్రితం అదే ప్రాంతంలో బోరు వేశారని, రెండు రోజుల క్రితం బోరును మరింత లోతుకు తవ్వారని వివరించారు. ఈ రోజు (శనివారం) ఉదయం ఆ బోరులో నుంచి గ్యాస్, దాంతో పాటే మంటలు ఎగసిపడ్డాయని, అప్పటి నుంచి మంటలు చల్లారటంలేదని తెలిపారు. అయితే, పైప్ లైన్ నుంచి గ్యాస్ లీక్ అయితే వెంటనే ఆపేసే అవకాశం ఉండేదని, భూమిలో నుంచి గ్యాస్ ఎగసిపడుతుండడంతో మంటలు ఆర్పడం కష్టంగా మారిందని ఓఎన్జీసీ అధికారులు తెలిపారు.

అబుదాబికి చేరుకున్న ప్రధాని మోడీ

రెండు రోజుల ఫ్రాన్స్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోడీ యూఏఈలో అడుగుపెట్టారు. అబుదాబి విమానాశ్రయంలో ఆయనకు యూఏఈ అధ్యక్షుడు, అబుదాబి రాజు షేక్ మొహమ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరిద్దరూ సమావేశమయ్యారు. ఈ భేటీలో ద్వైపాక్షిక సంబంధాలతో పాటు పలు అంశాలపై చర్చించనున్నారు. ఎనర్జీ, ఫుడ్ సెక్యూరిటీ, డిఫెన్స్ రంగాలపై ప్రధానంగా చర్చ జరగనుంది. యూఏఈలో ఎక్కువగా భారతీయులే ఉన్నారు. మొత్తం జనాభాలో 30 శాతం మనవాళ్లే నివసిస్తున్నారు.

ఇఎస్‌జి గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో సెంట్రల్ బ్యాంక్



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిబిఐ) ఎండి, సిఇఒ ఎంవి రావు ఇఎస్‌జి గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన ఇఎస్‌జి (ఎన్విరాన్ మెంట్, సోషల్, గవర్నెన్స్) కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన 200 కంపెనీలు, సంస్థలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేగ్వాల్, ఎంవి రావు, సినీనటుడు వివేక్ ఒబేరాయ్ హాజరయ్యారు. ఇందులోని గ్లోబల్ పృథ్వి అవార్డ్స్ జ్యూరీ సభ్యుల్లో ఎంవి రావు కీలకంగా వ్యవహరించారు. బ్యాంక్ ఉద్యోగులో ఇఎస్‌బి సస్టెయిని బిలిటీ పెంచడానికి రామానుజన్ కాలేజీ, ఢిల్లీ యూనివర్శిటీలతో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు పేర్కొంది.

ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై ఇనుప రాడ్లతో దాడి

నవతెలంగాణ - ఆస్ట్రేలియా

ఖలిస్థానీ తీవ్రవాదాన్ని వ్యతిరేకించే ఓ భారతీయ విద్యార్థిపై(23) ఆస్ట్రేలియాలో దాడి జరిగింది. అతడిని ఖలిస్థానీ మద్దతుదారులు ఇనుప రాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సిడ్నీ నగరంలోకి మెర్రీల్యాండ్స్‌లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. ఉదయం 5.30 గంటలకు అతడు తన వాహనంలో బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా అయిదుగురు ఖలిస్థానీవాదులు యువకుడిని చుట్టుముట్టారు. కారులో ఉన్న అతడి దవడపై ఇనుపరాడ్డుతో పొడిచారు. ఈలోపు మరికొందరు వాహనం తలుపు తెరిచి విద్యార్థిని బయటకు లాగి కింద పడేసి ఇనుప రాడ్లతో ఇష్టారీతిన దాడి చేశారు. ఖలిస్థానీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే జరుగుతుందని అతడికి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఘటనను ఓ గుణపాఠంగా భావించాలని యువకుడికి సూచించిన వారు.. అతడి తీరు మారకపోతే ఇలాంటి గుణపాఠాలు మరిన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జేఏసీతో చర్చలు జరపాలి
- సమ్మెను విరమింపజేయాలి
- సీఎంకు సీఐటీయూ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాపితంగా 12,769 గ్రామ పంచాయితీల్లో 50వేల మంది గ్రామపంచాయితీ సిబ్బంది స్వీపర్లు, పారిశుద్ధ్య కార్మికులు, ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లుగా వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్నారనీ వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ శనివారం సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. కార్మికులంతా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన పేదలేనని తెలిపారు. తమ ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ, ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని పేర్కొన్నారు. అనేకసార్లు ప్రభుత్వానికి తమ సమస్యలు మొరపెట్టుకున్నప్పటికీ అవి పరిష్కారం కాలేదనీ, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సమ్మె నోటీస్ ఇచ్చారని తెలిపారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవటంలేదనీ, అనివార్య పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీగా ఏర్పడి జూలై 6 నుంచి రాష్ట్ర సమ్మెను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని జేఏసీ నాయకత్వంతో చర్చలు జరపాలనీ, సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కరి పేరుతో వచ్చే రూ.8500ల వేతనాన్ని ఇద్దరు ముగ్గురు సిబ్బంది పంచుకుంటున్నారని తెలిపారు.దీంతో వీరు అత్యంత దీనస్థితిలో బతుకుతున్నారని పేర్కొన్నారు. కనీస వేతనం, పీఎఫ్, ఆరోగ్య బీమా, గ్రాట్యూటీ, సెలవులు, గుర్తింపు కార్డుల సౌకర్యం లేదని గుర్తుచేశారు. చనిపోయిన సిబ్బందికి కనీసం అంత్యక్రియల ఖర్చు, ఆర్థిక సహాయంకూడా అందించడంలేదని తెలిపారు. రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని గుర్తుచేశారు. చట్టబద్ధంగా జరుగుతున్న పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలిపారు. అధికారులు సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారనీ, పోటీ కార్మికులతో పనులు చేయించే ప్రయత్నం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

మణిపూర్ సమస్య మరింత జటిలం

- ప్రత్యేక రాష్ట్రం కోసం కుకీల పట్టు



ఇంఫాల్ : మణిపూర్‌లో గత 70 రోజులుగా కొనసాగుతున్న హింసాకాండకు ఇప్పుడప్పుడే శుభం కార్డు పడేటట్లు కన్పించడం లేదు. కాగా సమస్య మరింత జటిలమవుతోంది. ఇప్పటి వరకూ తమకు ప్రత్యేక పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చిన కుకీ తెగ వారు ఇప్పుడు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. కుకీ గిరిజనులకు చెందిన అత్యున్నత సంస్థ కుకీ ఇన్పీ మణిపూర్ (కేఐఎం) రెండు రోజుల క్రితం సమావేశమైంది. రాజ్యాంగంలోని మూడవ అధికరణ ప్రకారం తమకు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని డిమాండ్ చేసింది. తమకు, మైతీలకు మధ్య చిరకాలంగా కొనసాగుతున్న విభేదాలను పరిష్కరించడం ఇక సాధ్యం కాదని తెగేసి చెప్పింది. కాగా హింసాకాండ చెలరేగిన తొలి రోజులలో కుకీ-జోమీ తెగ వారు లేవనెత్తిన డిమాండ్‌కు ప్రస్తుత వైఖరి పూర్తి భిన్నంగా ఉంది. తమ తెగ వారు అధికంగా నివసిస్తున్న ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అప్పుడు జోమీలు డిమాండ్ చేశారు. అయితే కుకీలు, మైతీలు సహజీవనం సాగించడం అసాధ్యమని స్పష్టమైపోయిందని, పైగా ప్రత్యేక పాలనా వ్యవస్థ ఏర్పాటుపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేఐఎం ప్రతినిధి తంగ్‌మిలెన్ కిప్‌జెన్ చెప్పారు. ఇప్పుడు బలమైన ఓ నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు.

దళిత యువతి మరణంపై కేసు నమోదు చేసిన రాజస్థాన్ పోలీసులు

జైపూర్ : రాజస్థాన్‌లోని కరౌలి జిల్లాలో ఒక బావిలో 18 ఏండ్ల దళిత యువతి మతదేహం లభ్యం కావటం సంచలనం రేపింది. మృతదేహాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. అయితే ఒక రోజు తర్వాత పోలీసులు ఈ విషయంలో హత్య, సామూహిక లైంగికదాడి కేసు నమోదు చేశారు. అయితే, ఈ కేసులో పోలీసుల వ్యవహారశైలిపై ఆరోపణలు వస్తున్నాయి. పోలీసులు తొలుత ఈ విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. బాధితురాలి మతదేహం గురువారం హిందౌన్ నగరంలోని బిల్‌పాడా రహదారిలోని బావిలో లభ్యమైన విషయం విదితమే. మృతురాలిని కరౌలిలోని మోహన్‌పురా గ్రామ నివాసిగా గుర్తించారు. సదరు యువతి నీటిలో మునిగి చనిపోయినట్టు తెలుస్తున్నదనీ, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ) కింద అసహజ మరణంగా కేసు నమోదు చేసినట్టు పోలీసులు ప్రాథమికంగా తెలిపారు.

శృంగార సంబంధాలను నేరంగా పరిగణించడంతో వ్యవస్థపై భారం : బాంబే హైకోర్టు

ముంబయి : లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) ప్రకారం శృంగార సంబంధాలను (రొమాంటిక్ రిలేషన్‌షిప్స్) నేరంగా పరిగణించడంతో న్యాయ వ్యవస్థపై భారం పడిందని బాంబే హైకోర్టు తెలిపింది. 2016లో బాలికపై లైంగికదాడి చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ న్యాయమూర్తి జస్టిస్ భారతి డాంగ్రే ఈ వ్యాఖ్య చేశారు. నేరం జరిగినప్పుడు ఆ వ్యక్తి వయస్సు 25 సంవత్సరాలు మరియు బాలిక వయస్సు 17 సంవత్సరాల 5 నెలలు. తమ మధ్య అంగీకార సంబంధమే ఉన్నదని బాలిక తెలిపింది. ట్రయల్ కోర్టు 2019 ఫిబ్రవరిలో పోక్సో చట్టం కింద వ్యక్తిని దోషిగా నిర్ధారించి, ఆ వ్యక్తికి పదేండ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. జులై 10న హైకోర్టు ఈ ఉత్తర్వులను కొట్టివేసింది. పోక్సో చట్టం ప్రకారం 17 సంవత్సరాల 364 రోజుల వయస్సు గల బాలికతో ఏకాభిప్రాయంతో లైంగిక చర్యలో పాల్గొన్నందుకు 20 ఏండ్ల యువకుడిని దోషిగా నిర్ధారించవచ్చని న్యాయమూర్తి తెలిపారు. "శృంగార సంబంధాన్ని నేరపూరితం చేయడం వల్ల న్యాయవ్యవస్థ, పోలీసు, పిల్లల రక్షణ వ్యవస్థ గణనీయమైన సమయాన్ని వినియోగించడం ద్వారా నేర న్యాయ వ్యవస్థపై భారం పడుతున్నది" అని కోర్టు వివరించింది.

ఎఫ్‌టిసిసిఐ ప్రెసిడెంట్‌గా మీలా జయదేవా



హైదరాబాద్ : ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టిసిసిఐ) నూతన ప్రెసిడెంట్‌గా మీలా జయదేవా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు ప్రెసిడెంట్‌గా ఉన్న అనీల్ అగర్వాల్ నుంచి శనివారం జయదేవా నూతన బాధ్యతలను స్వీకరించారు. ఇంతక్రితం ఆయన సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఈ హోదాలో కొత్తగా సురేష్ కుమార్ సింఘాలు ఎన్నికయ్యారు. మీలా జయదేవా సుధాకర్ ఇరిగేషన్ సిస్టమ్స్‌కు ఎండిగా, సుధాకర్ పీవీసి ప్రొడక్ట్స్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. 15 ఏళ్లగా ఆయన ఎఫ్‌టిసిసిఐలోని వివిధ నిపుణుల కమిటీలలో కీలకంగా వ్యవహరించారు. కొత్త బాధ్యతల్లో 2023, 2024లలో కొనసాగనున్నారు.

ప్రజల అవసరాలే మా అజెండా

అన్ని వర్గాల ప్రజలు భయంతో బతుకున్నారు

- త్వరలో సెల్ఫీ విత్ ప్రాజెక్టు కార్యక్రమం : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వచ్చిన సమస్యలు, ప్రజల అవసరాలే ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతోందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో మార్పు వచ్చేలా అన్ని అంశాలను మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామన్నారు. సంపద, వనరులు స్వేచ్ఛ ప్రజల కోసం తప్ప పాలకుల కోసం కాదని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షులు, రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొడెం వీరయ్య, పార్టీ సీనియర్ నేతలు వి హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, అంజన్‌కుమార్ యాదవ్, ఆజ్మతుల్లా, సిరిసిల్ల రాజయ్య, అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్‌తో కలిసి భట్టి విక్రమార్క తన పాదయాత్ర వివరాలను మీడియాకు వెల్లడించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆవన్నీ పాలకులకు పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో లేనంత దూరంగా ఉన్నాయనీ, వాటిని ప్రజల చెంతకు చేర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ భూస్వాముల పార్టీ, భారతీయ జనతా పార్టీ క్యాపిటలిస్టుల పార్టీ అని విమర్శించారు. 'మన నీళ్లు మనకే, మన భూములు మనకే' అనే నినాదాన్ని ఇవ్వాల్సిన అవసరముందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో జీడీపీ పెరిగిందని చెబుతున్నారనీ, అది సంపన్నులకా? సామాన్యులకా? అని ప్రశ్నించారు. ఒకవైపు 40 గజాల ఇంటి స్థలం లేక అల్లాడిపోతున్న జనం, మరోవైపు 20 మిలియన్స్ చదరపు అడుగులు ఉన్న అమరేందర్‌రెడ్డి లాంటి సంపన్నులు ఉన్నారనీ, ఇంత వ్యత్యాసం ఉన్నా ఆదాయం సమానమే అని చెప్పడం పాలకులకు సమంజసమేనా? అని ప్రశ్నించారు.పేద, ధనిక వ్యత్యాసం మితిమీరిపోయినప్పుడు బ్యాలెన్స్ చేయాల్సిన బాధ్యత పాలకులకు ఉందన్నారు.

సెల్ఫీ విత్ ప్రాజెక్టు కార్యక్రమం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన ప్రాజెక్టులు వాటికి పెట్టిన ఖర్చు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సెల్ఫీ విత్ ప్రాజెక్టు ద్వారా ప్రజలకు వివరిస్తామని భట్టి తెలిపారు. కాంగ్రెస్ హయాంలో నిర్మాణం చేసిన ప్రాజెక్టులను కుట్రపూరితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతామన్నారు. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి సెల్ఫీ దిగి అక్కడ జరుగుతున్న విషయాలను తెలంగాణ సమాజానికి చూపెడతామని చెప్పారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎనిమిది 64 చెరువులు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేసి పనులు ప్రారంభించిందని తెలిపారు. కాళేశ్వరం ప్యాకేజీలు మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మాణం చేసినట్టు ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తగదనీ, అవి చెక్ డ్యాముల మాదిరిగా కట్టారని విమర్శించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కింద ఉన్న కాంతాలపల్లి రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను పదేండ్లుగా పూర్తి చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు అనుమతులు లేక ఆగిపోయాయని తెలిపారు. ఆ ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు ఇప్పటికీ మొదలు కాలేదని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ నక్కలగండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు కాంగ్రెస్ హయాంలో ఎంతవరకు జరిగాయో అలాగే ఉన్నవి మిగతా పనులు పూర్తి చేయకుండా ఈ ప్రభుత్వం దున్నపోతు నిద్రపోతున్నదని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దయచేసినట్టు గ్లోబల్స్ ప్రచారంతో తెలంగాణ మొత్తం బంగారు కుటుంబాలుగా మారినట్టు కథలతో తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజలను దగా చేస్తున్నదని విమర్శించారు. నీళ్లు, ఇండ్లు, ఇంటి స్థలాలు, కొలువులు రాలేదనీ, పంటలకు మద్దతు ధర దొరకడం లేదనీ, వృత్తులు చేసుకుంటున్న వారికి ఎలాంటి ప్రోత్సాహం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల ఆదివాసులు భూములపై హక్కులు లేకుండా పోయిందన్నారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామనీ, ఆ చరిత్ర కాంగ్రెస్‌కే ఉందని ఒక ప్రశ్న సమాధానంగా చెప్పారు.

స్వేచ్ఛను హరిస్తున్న పోలీసు వ్యవస్థ

ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న పోలీస్ వ్యవస్థ గురించి ప్రతి గ్రామంలో ప్రజలు మాకు ఫిర్యాదులు చేస్తున్నారని విక్రమార్క చెప్పారు. క్షేత్రస్థాయి పోలీసుల నుంచి మమ్మల్ని కాపాడాలంటూ కోరుతున్నారని తెలిపారు. ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు పూర్తిగా ఎస్పీ, డీఐజీ, డీజీపీ ఉన్నతాధికారులతో డీ లింక్ అయ్యి అధికార పార్టీ ఎమ్మెల్యేల ఆదేశాలను అమలు చేసే పోలీసులుగా మారిపోయారని విమర్శించారు. 'ప్రశ్నిస్తే కేసులు, ఎదురుతిరిగితే జైళ్లు... ఇదేమంటే నిర్బంధాలు.. అడిగితే బెదిరింపులు. అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పోలీసులు పని చేస్తున్నారు. మొత్తంగా తెలంగాణ సమాజం భయమనే పడగనీడలో బతుకుతోందని విక్రమార్క ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. దాన్ని నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేస్తామని హామీ ఇచ్చారు.

పీపుల్స్ పాదయాత్ర వివరాలు

'హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై...జులై 2న ఖమ్మం వరకు కొనసాగింది. 109 రోజులపాటు యాత్ర జరిగింది. 1364 కిలోమీటర్లు సాగింది. 36 నియోజకవర్గాల మీదుగా 17 జిల్లాల ద్వారా కొనసాగింది. 700 గ్రామాలు, 100కు పైగా కార్నర్ మీటింగ్స్, మంచిర్యాల, జడ్చర్ల, ఖమ్మంలో భారీ బహిరంగ సభలు జరిగాయి' అని వివరించారు.

బ్రెజిల్‌లో మోర్ డాక్టర్స్ ప్రోగ్రామ్ పునరుద్ధరణ !

- త్వరలో 15వేల మంది డాక్టర్ల నియామకం

బ్రసీలియా : బ్రెజిల్‌లో మోర్ డాక్టర్స్ ప్రోగ్రామ్‌ను పునరుద్ధరించే బిల్లుకు బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా శుక్రవారం ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టంగా మారింది. ప్రజారోగ్య సంరక్షణను విస్తరించాలని ఈ కార్యక్రమం కోరుతోంది. యునిఫైడ్ హెల్త్ సిస్టమ్ (ఎస్‌యుఎస్) ప్రాథమిక సంరక్షణ రంగంలో ప్రధానంగా అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్ల సంఖ్యను పెంచాలని కార్యక్రమం కోరుతోంది. ఎస్‌యుఎస్ అనేది ఉత్తమమైన ప్రజారోగ్య వ్యవస్థ అని లూలా వ్యాఖ్యానించారు. ప్లానాల్టో ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యానికి కేటాయించే డబ్బును ఒక ఖర్చుగా చూడకూదని, ఒక పెట్టుబడిగా చూడాలని లూలా వ్యాఖ్యానించారు. ఆరోగ్య నిపుణులు, స్పెషలిస్టుల సేవలందుకునే ప్రజల హక్కు నిరాకరించబడుతోందని అంటూ వాస్తవానికి ఈ మోర్ డాక్టర్స్ కార్యక్రమం దేశంలోని అత్యంత సుదూర ప్రాంతాలను కలుపుతోందని లూలా అన్నారు. ఈ కార్యక్రమాన్ని పునరుద్ధరించడం ఈ దేశం కోసం తీసుకున్న అసాధారణ చర్యగా ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా ఎస్‌యుఎస్ పట్ల సందేహాలు వున్నట్లైతే కరోనా సమయంలో మన వైద్య రంగ నిపుణులు అందించిన సేవలు చూడాలని ఆయన సూచించారు. ఎస్‌యుఎస్ ప్రాథమిక సంరక్షణలో 15వేలమంది డాక్టర్లను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం 13వేలుగా వున్న సంఖ్యను 28వేలకు పెంచుతున్నారు. వీరు దాదాపు 9.6కోట్ల మంది ప్రజలకు సేవలందిస్తారు. దేశంలోనే శిక్షణ పొందిన డాక్టర్లకు ఈ కార్యక్రమంలో మొదటగా ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఒకవేళ అవసరమనుకుంటే ఇతర దేశాల నుండి నిపుణులను తీసుకుంటామని లూలా చెప్పారు.

22 మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నిన్నటికి నిన్న 31 మంది జిల్లా కలెక్టర్లను బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా 22 మంది మున్సిపల్ కమిషనర్లను కూడా బదిలీ చేసింది. వీరంతా సెలక్షన్ గ్రేడ్‌కు చెందిన మున్సిపల్ కమిషనర్లే కావడం గమనార్హం. మరికొందరికి ఆ గ్రేడ్‌కు పదోన్నతి ఇచ్చి, కమిషనర్లుగా పోస్టింగులు ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి సీ సుదర్శన్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎమ్‌ఏ)లో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న బీ గీతా రాధికను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)కి బదిలీ చేశారు. ఖాళీ అయిన ఆమె స్థానంలోకి బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న టీ కృష్ణమోహన్‌రెడ్డిని నియమించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేస్తున్న బీ సుమన్‌రావును బడంగ్‌పేటకు బదిలీ చేశారు. మీర్‌పేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న సీహెచ్ నాగేశ్వర్‌ను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పంపారు. నాగారం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఏ వాణికి స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి మీర్‌పేటకు బదిలీ చేశారు. పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న సీహెచ్ శ్రీకాంత్‌కు కూడా పదోన్నతి ఇచ్చి తుర్కయాంజాల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కే నారాయణరావును జీహెచ్‌ఎంసీకి బదిలీ చేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఏ స్వామికి పదోన్నతిపై పాల్వంచకు బదిలీ చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ పీ రవీంద్ర సాగర్‌కు పదోన్నతిపై ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న జీ రాజేంద్రకుమార్‌ను నాగారం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. జీహెచ్‌ఎంసీలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హోదాలో పోచారం మున్సిపాల్టీలో పనిచేస్తున్న ఏ సురేష్‌ను అదే హోదాలో జీహెచ్‌ఎంసీకి బదిలీ చేశారు. తుర్కయాంజాల్‌లో పనిచేస్తున్న ఎమ్‌డీ సాబేర్ అలీని ఘట్‌కేసర్‌కు బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఎమ్ పూర్ణచందర్‌ను మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. నందికొండ మున్సిపాల్టీ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎస్ రవీందర్‌రెడ్డిని పెద్ద అంబర్‌పేటకు బదిలీ చేశారు. పెద్ద అంబర్‌పేటలో గ్రేడ్-2 కమిషనర్‌గా పనిచేస్తున్న బీ సత్యనారాయణ రెడ్డిని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు. కొత్తపల్లి కమిషనర్‌గా పనిచేస్తున్న కే వేణుమాధవ్‌ను నందికొండకు మార్చారు. ఘట్‌కేసర్ కమిషనర్‌గా పనిచేస్తున్న పీ వేమన్‌రెడ్డిని పోచారంకు బదిలీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆర్ త్ర్యయంబకేశ్వరరావును రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా నియమించారు. హుస్నాబాద్‌లో పనిచేస్తున్న ఎస్ రాజమల్లయ్యను దమ్మాయిగూడకు బదిలీ చేశారు. ఇబ్రహీంపట్నంలో పనిచేస్తున్న మహ్మద్ యూసుఫ్‌ను పదోన్నతిపై జీహెచ్‌ఎంసీకి బదిలీ చేశారు. సుల్తానాబాద్‌లో పనిచేస్తున్న ఎమ్ఆర్ రాజశేఖర్‌ను హుస్నాబాద్ కమిషనర్‌గా నియమించారు. లక్సెట్టిపేట మున్సిపాల్టీలో గ్రేడ్-3 మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఏ వెంకటేష్‌ను కొత్తపల్లి మున్సిపాల్టీకి బదిలీ చేశారు.

యూసీసీపై సంఘటిత పోరు



చట్టాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటూ ముందుకెళ్లాలని, అంతే కానీ లోపాలున్నాయనే పేరుతో అన్ని సామాజిక తరగతులపైనా ఒకే కోడ్ బలవంతంగా రుద్దడం సరికాదని ఏచూరి నొక్కి చెప్పారు.

వివక్ష పూరిత చట్టాలను సరిదిద్దాల్సిందే..

ఏకరూపత అంటే సమానత్వం కాదని ఆయన వ్యాఖ్యానించారు. వివక్షాపూరితంగా వున్న చట్టాలను సరిదిద్దాల్సిన అవసరం వుందని అన్నారు. యూసీసీని ప్రతి ఒక్కరిపై బలవంతంగా రుద్దడానికి బదులుగా మొత్తంగా ఆయా కమ్యూనిటీతో సవివరంగా సంప్రదింపులు జరిపిన తర్వాతనే అమలు చేయాల్సి వుందన్నారు. 'ఒకే సివిల్ కోడ్ విధించాల్సిన అంశం కాదు, మత పరమైన విభజనే దీని లక్ష్యం. సమాజాన్ని మతాల వారీగా చీల్చడానికి ఇది ఆరంభం. ఎన్నికల ముందు బీజేపీ ఎత్తుగడ ఇది. ప్రపంచం వైవిధ్యం కోసం ప్రయత్నిస్తుండగా, భారతదేశం ఏకీకరణ కోసం పాటు పడుతోంది. ఏకపక్షంగా ఉమ్మడి పౌర స్మృతిని విధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది' అని ఏచూరి పేర్కొన్నారు. సమానత్వం అంటే ఏకీకరణ కాదని అన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరినీ పరిగణనలోకి తీసుకోవాలని, ఏకపక్షంగా యూసీసీ విధించడాన్ని ఎంత మాత్రమూ అనుమతించరాదని ఏచూరి పేర్కొన్నారు. ఈ తరుణంలో యూసీసీ అమలు అనవసరమని 21వ లా కమిషన్ నివేదిక స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఏచూరి గుర్తు చేశారు.

దేశంలోని ప్రతి ఒక్క సామాజిక తరగతికి తమదైన గౌరవం, విలువ వుంటాయని, సమానత్వానికి సిపిఎం మద్దతిస్తుంది, కానీ అది ప్రజాస్వామ్యయుతంగా వుండాలన్నారు. వివిధ సామాజిక తరగతులకు విభిన్నమైన మతాచారాలు, సాంప్రదాయాలు వుంటాయి. పరిపక్వత అంటే వైవిధ్యతను ఆమోదించడమే. రాజ్యాంగం వైవిధ్యతను గుర్తించాలని అన్నారు.

మణిపూర్‌పై మోడీ మౌనమెందుకు?

దేశంలో మారణహోమం అనేది నిత్యకృత్యంగా మారింది. మణిపూర్‌లో ఏం జరుగుతోంది? మతపరంగా ప్రజలను చీల్చే ఉద్దేశంతోనే చట్టాలు అమలు చేస్తున్నారు. ఈ లక్ష్యంతోనే బీజేపీ యూసీసీని చర్చిస్తోంది. దేశంలో దాదాపు రోజూ ముస్లిం గ్రూపులపై దాడులు జరుగుతునే వున్నాయి. ఒకపక్క మణిపూర్‌లో మారణహోమం కొనసాగుతున్నా ప్రధాని మాత్రం ఈ విషయాలపై అసలు నోరు విప్పడం లేదని ఏచూరి విమర్శించారు. భారత రాజ్యాంగం సమానత్వం కోసం నిలబడినట్లే సీపీఐ(ఎం) కూడా సమానత్వం కోసం నిలబడుతుందని అన్నారు. ఆ సమానత్వం కోసమే మనం పోరాడాల్సిన అవసరం వుందని అన్నారు. ముందు మనిషి అని ఆ తర్వాతే మిగతావన్నీ అని ఆయన తెలిపారు. భారతీయులపై యుసిసి కలిగించే ప్రభావం పట్ల ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఏకరూపతను విధించడానికి జరిగే ఏ ప్రయత్నమైనా దేశ సామాజిక కూర్పును చీలుస్తుందని హెచ్చరించారు. కేవలం ప్రజలను విభజించడానికి ఉద్దేశించిన నినాదమే యూసీసీ, అంతేకానీ వాస్తవానికి ఎలాంటి ఏకరూపతను సాధించలేమన్నారు.

సరోవర్ బయోపార్క్ సమీపంలో కాలికట్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన ఈ సెమినార్‌కు లౌకిక వాదులు, వివిధ సామాజిక తరగతుల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమస్త కేరళ జమైతుల్ ఉలేమాతో సహా ముస్లిం కమ్యూనిటీకి చెందిన అనేక సంఘాలు, సంస్థలు, వివిధ క్రైస్తవ సంఘాలు సెమినార్‌లో పాల్గొన్నాయి. ఎంపీలు ఎలమారమ్ కరీం, జోస్ కె.మణి, మంత్రులు పి.ఎ.మహ్మద్ రియాజ్, ఎ.కె.శశీంద్రన్, అహ్మద్ దేవర్‌కోవిల్, వివిధ క్రైస్తవ మతాధిపతులు, బిషప్‌లు హాజరయ్యారు. వివిధ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ సంఘాల ప్రతినిధులు కూడా సెమినార్‌లో పాల్గొన్నారు.

ఇటలీవ్యాప్తంగా ఆగిన రైళ్లు, విమానాలు !

- పని పరిస్థితులను మెరుగుపరచాలని కోరుతూ సమ్మెకు దిగిన యూనియన్లు

గ్రీస్ : మరింత మెరుగైన రీతిలో వర్క్ కాంట్రాక్టులు, షరతులు రూపొందించాలని కోరుతూ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్లు సమ్మెకు పిలుపివ్వడంతో ఇటలీ వ్యాప్తంగా శనివారం వందలాది విమానాలు రద్దయ్యాయి. విమానాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు చిక్కుండిపోయారు. గత రెండు రోజులుగా రైలు సర్వీసులు స్తంభించిన నేపథ్యంలోనే ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్లు కూడా శనివారం సమ్మె చేయడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. పైలట్లు, ఫ్లైట్ అటెండెంట్లు, బ్యాగేజీ హాండ్లర్లు, విమానాశ్రయ సిబ్బంది అందరూ సమ్మెలో పాల్గొన్నారు. ఉదయం 10గంటల నుండి డజన్ల సంఖ్యలో విమానాలు రద్దు చేసినట్లు నాప్లేస్ ఎయిర్‌పోర్ట్ వెబ్‌సైట్ చూపింది. మరోవైపు రైల్వే యూనియన్లు కూడా గురు, శుక్రవారాల్లో రెండు రోజులు సమ్మె నిర్వహించాయి. సిబ్బంది కొరత, అధిక సమయాలు పనిచేయాల్సి రావడం, తక్కువ వేతనాలు, ఇతర పేలవమైన పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తం చేస్తూ దేశంలోని ప్రధాన రైల్వే యూనియన్లు రెండు రోజుల సమ్మెకు పిలుపిచ్చాయి. దాంతో రైళ్ళు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇటలీలో పర్యాటకులు అత్యధికంగా వచ్చే సమయం ఇది. ఈ పరిస్థితుల్లో రవాణా రంగం స్తంభించడంతో తీవ్ర తలనొప్పిగా మారింది.

సరిహద్దుల్లో నిఘా



ఇతర రాష్ట్రాలు, విదేశీ మద్యం లక్ష్యంగా తనిఖీలు

- చెక్ పోస్టులో సీసీ కెమెరాల ఏర్పాటు
- శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనూ ఆలర్ట్
- ఎన్నికల వేళ అక్రమ మద్యం కట్టడికి అబ్కారీ శాఖ చర్యలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అబ్కారీ శాఖ అప్రమత్తమైంది. సరిహద్దులో నిఘా పెంచింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. విదేశీ మద్యంపైనా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆలర్ట్ చేసింది. రాష్ట్రంలో అత్యధికంగా ఆదాయం అబ్కారీ శాఖ నుంచి వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమ మద్యాన్ని అరికట్టేవిధంగా అప్రమత్తంగా ఉండాలని అబ్కారీ శాఖ ఆదేశాలు జారీచేసింది.

తెలంగాణ రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లాల్లో పది డివిజన్లు, 36 సూపరింటెండెంట్ యూనిట్లు, 139 ఎక్సైజ్ పోలీసుస్టేషన్లు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి రోజూ రూ.150కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో అబ్కారీ శాఖ కీలకంగా మారింది. గతేడాది ఈ శాఖ నుంచి రూ.33వేల కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే.

ఆదాయంలో పెద్దన్నపాత్ర

శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో అబ్కారీ శాఖ అప్రమత్తమైంది. ఎన్నికల్లో మద్యం ప్రభావాన్ని తగ్గించడంతోపాటు పక్కరాష్ట్రాల నుంచి మద్యానికి అడ్డకట్ట వేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలకు అవసరమయ్యే నిధులను కూడా అబ్కారీ శాఖనే ఎక్కువగా సమకూరుస్తుందనే ప్రచారమూలేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా వేతనాలు ఇస్తున్న ఏకైక శాఖ అబ్కారీశాఖనే.

సరిహద్దుల్లో నిఘా

తెలంగాణ రాష్ట్రంలోని 10జిల్లాలోని 37 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇతర రాష్ట్రాల సరిహద్దులు ఉన్నాయి. మొత్తం 20 సరిహద్దు చెక్‌పోస్టులు ఉన్నాయి. ఎనిమిది మహారాష్ట్ర, ఎనిమిది ఆంధ్రప్రదేశ్, నాలుగు కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులున్నాయి. ఆరు అటవీశాఖకు సంబంధించిన చెక్‌పోస్టులు ఉన్నాయి.వీటితోపాటు పోలీసు చెక్‌పోస్టులను సైతం వినియోగించాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది. అన్ని చెక్‌పోస్టుల్లో సిబ్బందిని పెంచడంతోపాటు సీసీకెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. మౌలికవసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీచేశారు.

1503లీటర్ల అక్రమ మద్యం

నిరంతరం తనిఖీలు చేయడంతో 14రోజుల్లోనే 1,503లీటర్ల ప్రభుత్వానికి డ్యూటీ చెల్లించని మద్యాన్ని పట్టుకున్నారు. ఢిల్లీ, హర్యాన, చండీఘర్, గోవా రాష్ట్రాలతోపాటు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్నదని అధికారులు గుర్తించారు.దీంతో అబ్కారీ శాఖ అధికారులు శంషాబాద్ ఎయిర్‌పోర్టుతోపాటు సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, వికారాబాద్ జిల్లాలోని కోడంగల్, నిజామాబాద్ జిల్లాలోని సాలూర, రాయచూరు సమీపంలోని నందిని, రంగారెడ్డి జిల్లాలోని రామోజీఫిల్మ్‌సిటీ వద్ద చెక్‌పోస్టులను అప్రమత్తం చేశారు.

1834 కేసులు

అబ్కారీ శాఖ అధికారులు 14రోజుల్లోనే 1834 కేసులు నమోదు చేశారు. 785 మందిని అరెస్టుచేశారు.119 వాహనాలను సీజ్ చేశారు. 2836లీటర్ల సారా, 11,736 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు రూ.16లక్షల విలువైన 318కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఎల్‌స్డే బోల్ట్స్, 50గ్రాముల ఎండీఎం, ఎక్స్‌టాక్స్‌పిల్స్27, యాష్‌ఆయిల్ 24లీటర్ల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. 10ఉమ్మడి జిల్లాలోని అబ్కారీశాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాల్లో ప్రతిరోజూ 80-90 అక్రమ మద్యం బాటిల్స్ దొరుకుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

ఆ రైతులకు రైతుబంధు బంద్

రాష్ట్రంలో గంజాయిని సాగు చేస్తున్న రైతులకు రైతుబంధును నిలిపేయాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపించింది. నాగర్‌కర్నూల్, మహబుబాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్ జిల్లాల్లో 130ఎకరాల్లో గంజాయిని సాగు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. కలెక్టర్ల ద్వారా సీసీఎల్ఏకు పంపించారు. ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అలర్ట్..!

వ్యాధుల నివారణకు వైద్య, ఆరోగ్యశాఖ ప్రణాళిక

- ర్యాపిడ్ యాక్షన్ టీంలు రెడీ
- హైరిస్క్ ఏరియాల్లో వైద్య శిబిరాలు
- ప్రజలు పరిశుభ్రత పాటించాలంటున్న వైద్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం అలర్ట్ అయింది. ర్యాపిడ్ యాక్షన్ బృందాలను రంగంలోకి దించేందుకు మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే దోమలు వృద్ధి చెందకుండా యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానల పరిధిలో రసాయనాలు పిచికారీ చేస్తున్నారు. ఐదేండ్లలోపు చిన్నారులు అతిసార వ్యాధి బారిన పడకుండా ఓఆర్‌ఎస్, జింక్ గోలీలను అందుబాటులో ఉంచారు. మందుల పంపిణీకి రెండు జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉంది.

హైదరాబాద్ జిల్లాలో ఒక జిల్లా ఆస్పత్రి, మూడు ఏరియా ఆస్పత్రులు, 172 బస్తీ దవాఖానాలు, 90 యూపీహెచ్‌సీలు ఉన్నాయి. వీటితోపాటు ఫీవర్ హాస్పిటల్, గాంధీ, ఉస్మానియాలాంటి ధర్మాస్పత్రులు సేవలందిస్తున్నాయి. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జిల్లా, ఏరియా ఆస్పత్రులు ఉన్నాయి. అలాగే మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 100 బస్తీ దవాఖానలు, 47 పల్లె దవాఖానలు, 12 పీహెచ్‌సీలు, 24 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి.

గతేడాదితో పోలిస్తే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఈసారి డెంగ్యూ కేసులు తగ్గగా.. హైదరాబాద్ జిల్లాలో సుమారు 100 కేసులు పెరిగాయి. 2022లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 67 డెంగ్యూ, 21 చికెన్ గున్యా, నాలుగు మలేరియా కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ జిల్లాలో 2,900 డెంగ్యూ, 18 చికెన్ గున్యా కేసులు వచ్చాయి. ఇక రెండు జిల్లాల్లోని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో నమోదైన కేసులను తీసుకుంటే రెట్టింపుగా ఉన్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్ జిల్లాలో గతేడాది జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలను హైరిస్క్ ప్రాంతాలుగా గుర్తించగా.. ఈసారి అమీర్‌పేట, ఎస్‌ఆర్ నగర్ ప్రాంతాలను గుర్తించారు. హైదరాబాద్ జిల్లాలో 100 మంది మెడికల్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ క్లాస్‌లు నిర్వహించి అప్రమత్తం చేశారు.


(ఫైల్)

హైరిస్క్ ప్రాంతాల్లో చర్యలు

హైదరాబాద్ జిల్లాల్లో అమీర్‌పేట, ఎస్‌ఆర్ నగర్, మేడ్చల్-మల్కాజిగి జిల్లాలో ఉప్పల్, బోడుప్పల్‌ను హైరిస్క్ ప్రాంతాలుగా గుర్తించి ఫాగింగ్ చేస్తున్నారు. ఆరోగ్య శిబిరాలు, రక్త నమూనాల సేకరణతోపాటు దోమల నియంత్రణకు మందులు చల్లుతున్నారు. ర్యాపిడ్ యాక్షన్ బృందాలను ఏర్పాటు చేసి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధుల నిర్ధారణ సమాచారం తెలిసిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఈ బృందాలను జిల్లా, డివిజన్, పీహెసీ స్థాయిలో ఏర్పాటు చేశారు.

సీజనల్ వ్యాధులకు కారణాలు..

అపరిశుభ్రత వాతారణం కారణంగా మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. కలుషిత నీరు, ఆహారం ద్వారా అతిసారం, కలరా, రక్త విరోచనాలు, టైఫాయిడ్, కామెర్లు వచ్చే అవకాశం ఉంది. రెండు జిల్లాల్లో మూసీ పరివాహక ప్రాంతంతోపాటు ఆయా సర్కిళ్లలోని బస్తీలతోపాటు పురపాలికల్లో పేరుకుపోయిన పారిశుధ్యంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. బస్తీల్లో పారిశుధ్యం, కాలుష్యం, మురుగు కాల్వల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. అమీర్‌పేట, ఎస్‌ఆర్ నగర్ లాంటి రద్దీ ప్రాంతాల్లోని ప్రయివేటు హాస్టల్స్ శుభ్రత పాటించడం లేదు. ఇలాంటి ఏరియాల్లో వ్యాధులు ఎక్కువగా ప్రబలే ప్రమాదం ఉంది.

జాగ్రత్తగా ఉండాలి



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లలో 134 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. 100 మంది మెడికల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించాం. వీరంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తారు.

- డాక్టర్ జె.వెంకటి, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి.

కరోనా లాగే.. ఇప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలి



కరోనా సమయంలో జాగ్రత్తలు పాటించినట్టుగానే ఇప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. బయటి ఆహారానికి దూరంగా ఉండాలి. వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడున్నాం. ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నాం. పీహెచ్‌సీలల్లో మందులను అందుబాటులో ఉంచాం. కేసులు నమోదై వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రాంతాల్లో తక్షణమే చికిత్స కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి.

నేడు ఇంజినీరింగ్ తొలివిడత సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న తొలివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఆదివారం సీట్లు కేటాయిస్తారు. 75,172 మంది అభ్యర్థులు 49,42,005 వెబ్ ఆప్షన్లను నమోదు చేశారు. ఒక అభ్యర్థి అత్యధికంగా 1,109 ఆప్షన్లను సమర్పించారు. రాష్ట్రంలో 155 ఇంజినీరింగ్ కాలేజీల్లో 1,07,039 సీట్లున్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 76,359 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ప్రజా కళాకారులపై ఉపా కేసులు ఎత్తేయాలి

- ఊపా చట్టాన్ని రద్దు చేయాలి : ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజా కళాకారులపై పెట్టిన ఉపా కేసులను ఎత్తివేసి ఊపా చట్టాన్ని రద్దు చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో 'బీరెల్లి కుట్ర కేసు ఎత్తేయాలి- ఉపా రద్దుకై పోరాడుదాం' అని శనివారం ప్రజా కలాల-గళాల గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ప్రజా కళామండలి కళాకారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, హక్కుల నేతలు, మహిళా ఉద్యమకారిని సంధ్య తదితర 152 మందిపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ప్రజా ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న కళాకారులపై ఉపా కేసులు మోపడం సరైనది కాదన్నారు. సమైక్యాంధ్ర పాలకులు సాహసించని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. అనంతరం పాటల సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొ.జయదీర్ తిరుమలరావు, ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్, ప్రజా గాయని విమల, అరుణోదయ రాష్ట్ర నాయకులు మోహన్ బైరాగి, పోతుల రమేష్, మల్సూర్, రాకేష్, బుర్ర రాఘవులు, కోటి తదితరులు పాల్గొన్నారు.

బోనాలు తెలంగాణ ప్రత్యేక సంస్కృతికి ప్రతిబింబం

- ప్రజలకు గవర్నర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బోనాలు పండుగ తెలంగాణ ప్రత్యేక సంస్కృతికి, జీవన వైవిధ్యానికి ప్రతిబింబమని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మంచి ఆరోగ్యం, ప్రశాంతత, అభివృద్ధినివ్వాలని ఆమె ఎల్లమ్మ దేవతను ప్రార్థించారు.

సెలబ్రిటీ రిసార్ట్ విల్లాలో కాల్పుల కలకలం

- భార్యాభర్తల మధ్య కలహాలే కారణం..!
- పిల్లలను చూసేందుకు వచ్చిన భర్తపై మరో వ్యక్తి కాల్పులు



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెలబ్రిటీ రిసార్ట్‌లో జరిగిన కాల్పులు శనివారం కలకలం సృష్టించాయి. భార్యాభర్తల మధ్య కలహాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. బాలానగర్ డీసీపీ సందీప్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వైజాగ్‌లోని హిందూజా థర్మల్ పవర్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న సిద్దార్థ్ దాస్‌కు స్మిత గ్రాంథితో కొన్నేండ్ల కిందట వివాహమైంది. వారికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉన్నారు. అయితే, దంపతుల మధ్య 2019 నుంచి విభేదాలున్నాయి. దాంతో సిద్దార్థ్ దాస్‌కు దూరంగా ఉంటోంది. పిల్లలను తనవెంటే ఉంచుకుని.. మనోజ్ అనే వ్యక్తితో కలిసి మూడేండ్లుగా శామీర్‌పేట మండలంలోని సెలబ్రిటీ రిసార్ట్ విల్లాలో ఉంటోంది. అలాగే, సిద్దార్థ్ నుంచి విడాకులు కావాలని స్మిత 2019లో కూకట్‌పల్లి ఫ్యామిలీ కోర్టులో అప్లయ్ చేసినట్టు తెలిసింది. ఇదిలా ఉండగా, శనివారం సిద్దార్థ్ తన పిల్లలను చూడటానికి సెలబ్రిటీ రిసార్ట్‌కు వచ్చాడు. ఈ క్రమంలో మనోజ్‌ను విల్లాలో చూసిన సిద్దార్థ్ అతనితో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో మనోజ్ తన వద్ద ఉన్న ఎయిర్‌గన్‌తో సిద్దార్థ్‌పై కాల్పులు జరిపాడు. అందులో బుల్లెట్స్ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సమచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని డీసీపీ తెలిపారు.

కేరళ మరో ప్రత్యేకత

చంద్రయాన్-3 విజయవంతంలో మూడు కేరళ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర

- ఈ మిషన్‌లో భాగమైనందుకు కేరళకు గర్వంగా ఉంది : పి.రాజీవ్, కేరళ పరిశ్రమల మంత్రి

న్యూఢిల్లీ : శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 విజయవంతం కావడంలో కేరళ తన ప్రత్యేకతను చాటుకున్నది. చంద్రయాన్-3లో కేరళ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూలు) కీలక పాత్ర పోషించాయి. మిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు కేరళ స్టేట్ ఎలక్ట్రానిక్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఎస్ఈడీసీ)కి చెందిన కెల్ట్రాన్, కేరళ మినరల్స్ అండ్ మెటల్స్ లిమిటెడ్ (కేఎంఎంఎల్), స్టీల్ అండ్ ఇండస్ట్రియల్ ఫోర్జింగ్స్ లిమిటెడ్ (ఎస్ఐఎఫ్ఎల్), తిరువనంతపురం ఆధారిత కోర్టాస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన వివిధ ఉత్పత్తులు ఈ మిషన్‌లో ఉపయోగించారు. 'ప్రపంచం ముందు భారతదేశం సగర్వంగా నిలుస్తోంది. ఈ మిషన్‌లో భాగమైనందుకు కేరళకు కూడా గర్వంగా ఉంది' అని కేరళ రాష్ట్ర పరిశ్రమల మంత్రి పి. రాజీవ్ అన్నారు. కెల్ట్రాన్ 41 ఎలక్ట్రానిక్ మాడ్యూళ్లను అందించగా, కేఎంఎంఎల్ టైటానియం స్పాంజ్ మెటల్‌ను అందించింది. ఇది క్లిష్టమైన భాగాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ఎస్ఐఎఫ్ఎల్ టైటానియం, అల్యూమినియం ఫోర్జింగ్‌లు, ఇతర భాగాలు అందించింది. వెలిలోని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ప్రాంతంలో ఉన్న ఏరోస్పేస్ తయారీ సంస్థ కోర్టాస్ ఇండస్ట్రీస్ మిషన్ వివిధ దశల కోసం అనేక విడి భాగాలను అందించింది.

నాలుగు సంస్థలు వివిధ ప్రాజెక్టుల కోసం భాగాలను అందించడానికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)తో అనుబంధం కలిగి ఉన్నాయి. అంతరిక్ష ఎలక్ట్రానిక్స్‌లో 30 ఏండ్ల అనుభవం ఉన్న కెల్ట్రాన్, ఈసారి ఉపగ్రహ ప్రయోగ వాహనం ఎల్‌వీఎం-3పై ఇంటర్‌ఫేస్ ప్యాకేజీలు, ఏవియానిక్స్ ప్యాకేజీలు, చంద్రయాన్ కోసం పవర్ మాడ్యూల్స్, ఇతర పరీక్ష, మూల్యాంకన మద్దతును అందించింది. అల్లాయ్ ఫోర్జింగ్‌లను రూపొందించడంలో ఎస్ఐఎఫ్ఎల్ నైపుణ్యాన్ని ఇస్రో బాగా ఉపయోగించుకుంది. ఇస్రో నాణ్యతా నియంత్రణ ప్రమాణాల ప్రకారం అసెంబ్లింగ్, ఫ్యాబ్రికేషన్ ప్రక్రియలను నిర్వహించడంతో కెల్ట్రాన్ మిషన్‌లో భాగమైంది. కరకులంలో కెల్ట్రాన్ ఎక్విప్‌మెంట్ కాంప్లెక్స్, తిరువనంతపురంలోని మన్విలాలోని కెల్ట్రాన్ కమ్యూనికేషన్ కాంప్లెక్స్ ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్నాయి.

త్రిసూర్‌కు చెందిన ఎస్ఐఎఫ్ఎల్ ప్రభుత్వ రంగంలో ఏకైక ఫోర్జింగ్ కంపెనీగా తన ప్రత్యేక నైపుణ్యాన్ని ఉపయోగించి విభిన్న ఉత్పత్తులను సరఫరా చేసింది. పీఎస్‌యూ దేశీయంగా ఎల్‌వీఎం-3, విభజన వ్యవస్థ, వికాస్ ఇంజిన్ (ధ్రువ ఇంధన రాకెట్ ఇంజిన్), సీఈ-20 క్రయోజెనిక్ ఇంజిన్ (ఎల్‌వీఎం-3 లాంచ్ వెహికల్ క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌కి శక్తినివ్వడం) కోసం వివిధ భాగాలను అభివృద్ధి చేసింది. ఇది ఇస్రో మ్యాన్ స్పేస్ మిషన్ అయిన గంగాన్యాన్ కోసం సంక్లిష్టమైన ఫోర్జింగ్‌లకు కూడా దోహద పడుతోంది. కోర్టాస్ ఇండస్ట్రీస్ కూడా పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీఎంకే - 2, ఎల్‌వీఎం-3 వంటి లాంచ్ వెహికల్స్, మ్యాన్-స్పేస్ మిషన్ల కోసం అత్యంత క్లిష్టమైన వ్యవస్థలను సరఫరా చేసింది.

'కెల్ట్రాన్ 300లో దాదాపు 50 ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను చాలా ఉపగ్రహ ప్రయోగ ప్రక్రియల్లో అందిస్తుంది. దీని ద్వారా అంతరిక్ష రంగానికి అవసరమైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీలో కెల్ట్రాన్ కూడా భాగమవుతోంది' అని పీఎస్‌యూ ఒక ప్రకటనలో తెలిపింది.

కొల్లంలోని చవరాలో కేఎంఎంఎల్ టైటానియం స్పాంజ్ ప్లాంట్ భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాలకు అనుగుణంగా 2011లో ప్రారంభించబడింది. అవాంతరాలు ఉన్నప్పటికీ.. ఈ పీఎస్‌యూ చంద్రయాన్-2, చంద్రయాన్-3 రెండింటికీ టైటానియం స్పాంజ్‌ను అందించగలిగింది. 'కేఎంఎంఎల్ మెగ్నీషియంను వేరు చేయడానికి మెగ్నీషియం క్లోరైడ్‌ను రీసైక్లింగ్ చేసే ప్రక్రియలో ఉంది. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీతో పాటు, నావికాదళం కూడా ఇప్పుడు మా ఉత్పత్తిపై ఆసక్తిని కనబరిచాయి' అని కేఎంఎంఎల్ అధికారి ఒకరు తెలిపారు.

యూనివర్సిటీ విద్యార్థుల గోడు పట్టదా..?

- ఇన్‌చార్జి వీసీ.. టీయూను సందర్శించాలి : ఎస్ఎఫ్ఐ టీయూ బంద్ విజయవంతం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

'తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల గోస ప్రభుత్వానికి పట్టదా..? ఇన్‌చార్జి వీసీగా నియమితులైన వాకాటి కరుణ యూనివర్సిటీని వెంటనే సందర్శించి సమస్యలను పరిష్కరించాలి..' అని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ టీయూ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన తెలంగాణ యూనివర్సిటీ బంద్ విజయవంతమైంది. ఆర్ట్స్ కాలేజ్, కామర్స్ బిల్డింగ్‌లను బంద్ చేయించి ర్యాలీగా సెంట్రల్ లైట్ వరకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి శ్రీశైలం మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకపోతే విద్యారంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. స్ట్రీట్ లైట్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ఎన్‌సీసీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో అదనంగా బాలికల హాస్టల్ నిర్మించి సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. అంబులెన్స్, డాక్టర్స్, స్టాఫ్ నర్సెస్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. అదే విధంగా లైబ్రరీని ఆధునీకరించి 24 గంటలు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా పుస్తకాలు అందించాలన్నారు. ఐఎంబి విద్యార్థులకు స్పెషల్ ఫీజును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, తెలంగాణ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్‌లో ఎలక్ట్రానిక్ స్టూడియోను, లాబ్ ఎక్విప్‌మెంట్స్‌ను అందించే వరకు దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించకపోతే నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, యూనివర్సిటీ అధ్యక్షులు ప్రసాద్, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వెంకటేష్, సహాయ కార్యదర్శి దినేష్, చరణ్, నాయకులు పవన్, సంధ్య నీలిమ, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడీ మూడోసారిచ్చిన హామీనైనా నిలబెట్టుకోవాలి

- లేదంటే బీజేపీకి వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం
- ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ : విలేకర్ల సమావేశంలో మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ప్రధాని మోడీ ముచ్చటగా మూడోసారి ఇచ్చిన హామీనైనా నిలబెట్టుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎంఆర్‌పీఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వర్గీకరణ విషయంలో బీజేపీ ఎందుకు జాప్యం చేస్తోందో చెప్పాలని నిలదీశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే..ఆ పార్టీకి వ్యతిరేకంగా రాజకీయ పోరాటాన్ని సాగిస్తామని హెచ్చరించారు. ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహించనున్నట్టు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు, ఉత్తరాది రాష్ట్రాల్లో వర్గీకరణను సమర్థించే వారితో ఈ సభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కేంద్రంతో వర్గీకరణ విషయంలో సంప్రదింపులు చేయాల్సిన బాధ్యత బీజేపీ రాష్ట్ర నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల, రాజేందర్‌దేనని పేర్కొన్నారు. లోక్ సభ... రాజ్యసభ లో... కేంద్రం మీద ఒత్తిడి తెచ్చే విధంగా కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో... ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్య కు 12 శాతం నిధులు కేటాయించాలి : సోషల్ డెమోక్రాటిక్ ఫోరమ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బడ్జెట్‌లో విద్యకు 12శాతం నిధులు కేటాయించాలని సోషల్ డెమోక్రాటిక్ ఫోరమ్(ఎస్‌డీఎఫ్) ప్రతిపాదించింది. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'విద్యా ఎలా ఉండాలి-ఎస్‌డీఎఫ్ ప్రతిపాదనలు' అనే అంశంపై ఎస్‌డీఎఫ్ కన్వీనర్ ఆకునూరి మురళి మాట్లాడుతూ ప్రతి మండలంలో 5 కేంద్రీయ విద్యాలయాల లాంటి బడులు కట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి బడిలో 2000 - 2500 మంది విద్యార్థులు చదువుకునేటట్లు 85 గదులు, ఆటస్థలాలు నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు.

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై దశలవారీ పోరాటం

18,19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు

- ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు
- సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్
- ఏపీ మంత్రి బొత్స వ్యాఖ్యలకు ఖండన
- ఎన్ఈపీ, ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలి
- పీఆర్సీ కమిటీ వేసి వెంటనే ఐఆర్‌ను ప్రకటించాలి : యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై దశలవారీ పోరాటం చేపట్టనున్నట్టు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. శనివారం హైదరాబాద్‌లోని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, టి లింగారెడ్డి, యు పోచయ్య, డి సైదులు, సయ్యద్ షౌకత్ అలీ, కొమ్ము రమేష్, ఎన్ యాదగిరి, బి కొండయ్య, ఎస్ హరికృష్ణ, వి శ్రీను నాయక్, జాదవ్ వెంకట్రావు, వై విజయకుమార్ ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జంగయ్య, అశోక్‌కుమార్, సోమయ్య, పోచయ్య, షౌకత్‌అలీ, కొమ్ము రమేష్, కొండయ్య, హరికృష్ణ, జాదవ్ వెంట్రావ్, విజయకుమార్ మీడియాతో మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18,19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. వచ్చేనెల 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు చేపడతామన్నారు. అదేనెల మూడో వారంలో రాజకీయ పార్టీల నాయకులతో జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని అన్నారు. సెప్టెంబర్ ఒకటిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామనీ, ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయులు సంఘాలకతీతంగా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూఎస్‌పీసీ నాయకులకు చర్చలకు పిలవాలని కోరారు.

ఆగమ్యగోచరంగా ఉద్యోగుల పరిస్థితి

రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని వారు విమర్శించారు. మొదటి పీఆర్సీ గడువు ముగిసినా పూర్తి స్థాయిలో అమలు జరగనేలేదని వివరించారు. ఇంకా రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నియామకం కాలేదన్నారు. గత పీఆర్సీలో 22 నెలల ఆర్థిక ప్రయోజనం నష్టపోయామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసారి అలాంటి నష్టం జరగకుండా ఉండాలంటే పీఆర్సీ కమిటీ వేయాలనీ, ఈనెల ఒకటో తేదీ నుంచి వర్తించేలా మధ్యంతర భృతి (ఐఆర్)ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి హక్కుగా సాధించుకున్న మొదటి తేదీన వేతనాలివ్వాలనీ, ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ క్లైములు, పెన్షనరీ బెనిఫిట్స్, పీఆర్సీ బకాయిలు తదితర బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ పథకాన్ని ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అన్ని యాజమాన్యాల విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని సూచించారు.


రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ఈపీ

విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణలను పెంచి పోషించేదిగా ఉన్న జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020)ని రద్దు చేయాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. భారతదేశ అవసరాలకు అనుగుణంగా లేదనీ,, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యావిధానం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఎన్‌పీఎస్, పీఎఫ్ఆర్డీఏ బిల్లును రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని కూడా రూ.ఎనిమిది లక్షలకు పెంచాలనీ, పొదుపు మొత్తాలపై ఇచ్చే పన్ను రాయితీని రూ.మూడు లక్షలకు పెంచాలని సూచించారు. విలేకర్లు అడిగిన ప్రశ్నకు సంబంధించి ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలను వై అశోక్‌కుమార్ ఖండించారు. అక్కడ పరిస్థితులు వేరు, ఇక్కడ పరిస్థితులు వేరని అన్నారు. బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు వాస్తవమని పోచయ్య చెప్పారు. ఆయన మాటలతో ఏకీభవిస్తున్నామని అన్నారు. జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినా బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించలేదని గుర్తు చేశారు. ఉపాధ్యాయ ఖాళీలు, పర్యవేక్షణ అధికారుల ఖాళీలతో విద్యారంగం కునారిల్లిందని అన్నారు. ఉపాధ్యాయ నియామకాల ఆలస్యమైతే విద్యావాలంటీర్లను నియమించాలనీ, లేదంటే విద్యావ్యవస్థ మరింత నాశనమవుతుందని విమర్శించారు.

విద్యావాలంటీర్లను నియమిస్తేనే విద్యార్థులకు మేలు

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను బదిలీలు, పదోన్నతులు, నియామకాల ద్వారా భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియామకాల ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశమున్నందున తక్షణమే విద్యావాలంటీర్లను నియమించాలని కోరారు. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు. సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యవేక్షణాధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్ సమీక్ష చేయడం లేదన్నారు. కేసీఆర్ మనవడు హిమాన్షు చెప్పినట్టు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ సమస్యలున్నాయని వివరించారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం హడావుడిగా అప్‌గ్రేడ్ చేసిన పండిట్, పీఈటీ పోస్టులపై నెలకొన్న వివాదాన్ని త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సూచించారు. పర్యవేక్షణాధికారుల పోస్టులను అవసరం మేరకు మంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని చెప్పారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించాలన్నారు. మౌలిక వసతులు కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు శ్రమకు తగిన వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. 317 జీవో అమలు కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని, 13 జిల్లాల్లో మిగిలిపోయిన భార్యాభర్తలను ఒక దగ్గరకు చేర్చాలని కోరారు. రాష్ట్రంలోనూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు నియామక ప్రక్రియ ప్రారంభమై ఆ తర్వాత నియామకాలు జరిగిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెరేడ్ నిర్వహించిన వనస్థలిపురం పోలీసులు



నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని నాగార్జున స్కూల్ గ్రౌండ్ లో శనివారం ఉదయం ఆరు గంటలకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌సీసీ నేతృత్వంలో పెరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి, డీఐ వెంకటయ్య, ఎస్ఐలు మాధవరెడ్డి, జగన్, స్వామి, పరమేష్, రవి, నర్సింగ్ రాథోడ్‌తో పాటు 60 మంది పోలీసులు, ఎన్‌సీసీ సిబ్బంది 40 మంది పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ- చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మకు శనివారం ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, బేర బాలకిషన్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ అభివృద్ధే మా ధ్యేయం

• మేయర్ బుచ్చిరెడ్డి



నవతెలంగాణ -బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే మా ధ్యేయం అని మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షతన పాలకమండలి ప్రత్యేక సాధారణ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టడానికి సుమారు 11 కోట్లా 73 లక్షలా 55వేల రూపాయల నిధులను కేటాయిస్తూ పాలక మండలి తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచుతూ.. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేసే అంశంతో పాటు ప్రజలను కుక్కల బెడద నుంచి పరిరక్షించడానికి వాక్సినేషన్ కోసం 16లక్షలా 50 వేల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం రూ.10 లక్షలు, పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన సామాగ్రి కోసం రూ.35 లక్షలను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ.20 లక్షల నిధులను కేటాయించారన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద మరమ్మత్తుల కోసం రూ.10 లక్షలు, రా చెరువు వద్ద ఛట్ పూజల నిర్వహణ కోసం రూ.30 లక్షలు, మరో పది క్రీడా ప్రాంగణాల కోసం రూ.50 లక్షల నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు రూ. 50 లక్షలు రూపాయల చెల్లింపుల కోసం, జలమండలికి నీటి సరఫరా నిర్వహణ, లీకేజీల నియంత్రణ కోసం 135 లక్షల రూపాయల నిధులను కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోద ముద్రవేసిందని వివరించారు. అంతేకాకుండా సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ధోబీ ఘాట్ ను నిర్మించాలని అనుమతి కోసం కౌన్సిల్ ముందు ఉంచినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆలయాల అలంకరణ కోసం రూ.8 లక్షలు కేటాయించారు. 15వ డివిజన్ పరిధిలో ఉన్న లక్ష్మారెడ్డి కాలనీలో డ్రైనేజ్ నిర్మాణం కోసం మంత్రి మల్లా రెడ్డి ఆదేశాల మేరకు రూ.24 లక్షలా 50 వేల నిధులను కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కమిషనర్ జి.వేణుగోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ఎంతో విలువైనది

• యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాంగుప్త



నవతెలంగాణ- చైతన్యపురి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్లో శ్యామ్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో తప్పొప్పులు, అడ్రస్ మార్పుల కోసం అప్లై చేసుకోవచ్చన్నారు. ఓటు హక్కును ఆయుధంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాచారి, లింగ స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, గొడుగు శ్రీనివాస్, కంచర్ల శేఖర్ శ్రీమన్నారాయణ, ఎస్కే మహమ్మద్, అల్లాద్దీన్ పటేల్, ఇస్మాయిల్, రహీం వాజిద్ పటేల్, పగడాల దీపక్, నియోజకవర్గం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

• ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న విజయశ్రీ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది సీసీ టీవీ కెమెరాలను స్థానిక సీఐ జలంధర్ రెడ్డితో ఏసీపీ పురుషోత్తం రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఆయా కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు సమన్వయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. నేరాలను అదుపుచేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి కాలనీలో ఆయా అధ్యక్షుటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ సీఐ వెంకటయ్య, ఎస్ఐలు మాధవరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్

• వైస్ చైర్మెన్ సయ్యద్ యూసుఫ్ పటేల్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని జల్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు శనివారం టీవీలను వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోనే ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపు వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయుం బాయ్, నాయకులు గోరేభాయ్ తదితరులు పాల్గొన్నారు.

నాణేల ఆటాడుతున్న ఐదుగురు అరెస్ట్

• రూ.51,150 నగదు, మూడు నాణేలు, 4 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ- వనస్థలిపురం

మూడు నాణేల ఆట ఆడుతున్న ఐదుగురుని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.51,150 నగదు, మూడు నాణేలు, నాలుగు మొబైల్ స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...శనివారం ఉదయం 9 గంటలకు ఆటోనగర్‌లో మూడు నాణేల ఆట నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. బీఎన్‌రెడ్డి నగర్‌కు చెందిన మతికొండ శీను, బడంగ్‌పేటకు చెందిన జగల అశోక్ కుమార్, కూకట్‌పల్లికి చెందిన మత్తి రామచంద్రరావు, నాగులు జైపూర్ కాలనీకి చెందిన అంబుల ప్రదీప్, సూర్యాపేట చింతలపాలెంకు చెందిన తమ్మిశెట్టి ప్రకాష్‌లు డబ్బులతో మూడు నాణేల ఆట ఆడుతుండగా..పోలీసులు వాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 51,150రూపాయలు, మూడు నాణేలు, 4 స్మార్ట్ మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

కియా ఎస్‌యూవీ విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

కియా ఎస్‌యూవీ శుక్రవారం మార్కెట్‌లోకి విడుదలైంది. సెల్టోస్ 2.0 పేరుతో విడుదలైన ఈ కొత్త కారును కియా షోరూం నిర్వాహకులు వారి జూబ్లీహిల్స్, గచ్చిబౌలిలోని బ్రాంచ్‌లలో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ హెడ్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సెంథిల్ రాజప్ప హాజరై జూబ్లీహిల్స్ బ్రాంచ్‌లో ఈ కారును ఆవిష్కరించగా, గచ్చిబౌలి బ్రాంచిలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్ కియా షోరూం నిర్వాహకులు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ కొత్త సెల్టోస్ కోసం బుకింగ్‌లు జూబ్లీహిల్స్ లేదా గచ్చిబౌలిలో, ఆన్‌లైన్‌లో కియా ఇండియా వెబ్‌సైట్ www.Kia.com చేయవచ్చు అని తెలిపారు.

ఘనంగా బోనాలు





నవతెలంగాణ -నాగోల్



నాగోల్ డివిజన్ సాయి నగర్‌లోని నాగార్జున హైస్కూల్లో బోనాల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మైసమ్మ, పోచమ్మ ఆలయాల్లో అమ్మవార్లకు బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వేసిన వివిధ రూపాల వేషధారణ లను, వారి నృత్యాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఐలయ్య, ఇతర నాయకులు ,ఉపాధ్యాయ, విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్ :



బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని వేద డిగ్రీ కళాశాల యజమాన్యం శ్రీకాంత్ రెడ్డి, ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్.మల్లేష్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ బోనాల ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బంది వివిధ రకాల వేషధారణలతో పాటు, వారు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, డీఐలు, ఎస్ఐలు, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ :

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలో బాలాపూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుండి రేణుకా ఎల్లమ్మ దేవాలయం వరకు బాలాపూర్ యూత్ అసోసియేషన్ సభ్యులు బాలాపూర్ లడ్డు, రజినీకాంత్, జ్ఞానేశ్వర్, సందీప్, రఘుల ఆధ్వర్యంలో పోతురాజుల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, బీఆర్ఎస్ నాయకులు వంగటి లక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, తిమ్మని గిరీష్, కొప్పుల రాజు, వంగేటి మధు సూదన్ రెడ్డి, అహ్మద్ భాయ్, ఆంజనేయులు, మున్నా, యువ నాయకులు అశ్విన్ రెడ్డి పాల్గొన్నారు.

హయత్ నగర్ :



తెలంగాణలో జరిగే బోనాలు గ్రామ దేవతలకు ప్రతి రూపాలు అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం కాటమయ్య బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రాం మోహన్ గౌడ్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, ముద్ద కళ్యాణ్, సభ్యులు శ్రీధర్ గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, జగదీష్, నరేష్, రాజేందర్, నర్సింహాగౌడ్, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజల్ :



తుర్కయంజాల్‌లో శనివారం కాటమయ్య బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలు సామూహికంగా బయలుదేరి కంఠ మహేశ్వరునికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

సంతోష్ నగర్ :



యాకుత్‌పురా నియోజకవర్గం లాల్ దర్వాజా డివిజన్ పరిధిలోని సింహవాసిని శ్రీ మహంకాళి దేవాలయంలో శనివారం బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మ వార్లకు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ సిహెచ్. విజయ్, చార్మినార్ సీఐ సాదిక్ అలీ, ఎస్ఐ రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కొండలరావు ముదిరాజ్, కోశాధికారి సదానంద ముదిరాజ్, కాశీనాథ్ గౌడ్, సలహాదారులు సి. బంగ్లా రాజు యాదవ్ లు, ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను ఉధృతం చేస్తాం : సీఐటీయూ



నవతెలంగాణ- హయత్ నగర్

గ్రామ పంచాయతీ కార్మి కుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్క రించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 10 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఈ. నర్సింహా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ. 15,600 ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వమే రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ఎస్ ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బుర్గుల ప్రభాకర్, కనకయ్య, గుండె శివకుమార్, అంజయ్య, నర్సింహా, లలిత, వెంకటమ్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ -సంతోష్ నగర్

మలక్‌పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మలక్‌పేట్ కృష్ణవేణి స్కూల్, ఫ్రెండ్స్ కాలనీలను శనివారం ఏసీపీ సౌత్ ఈస్ట్ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్‌తో కలిసి సందర్శిం చారు. తర్వాత 'రోడ్డు భద్రత..ట్రాఫిక్ నిబంధనలపై' విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి హైకోర్టు న్యాయవాది శివ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ విద్యతోనే సాధ్యమన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ డంపింగ్ వాహన సిబ్బందితో మాట్లాడారు. ప్రత్యామ్నాయ పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ డంపింగ్ ఆటోల పార్కింగ్ కోసం సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోనాల చెక్కులు పంపిణీ



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం బోనాల పండుగ చెక్కులను పంపిణీ చేశారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌కు సంబంధించిన దేవాలయాల నిర్వాహకులకు, ఆలయ కమిటీ సభ్యులకు బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..దేవాదాయ శాఖ అధికారితో కలిసి బోనాల చెక్కులను అందజేశారు.

టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బింగిదాస్ గౌడ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపెనింగ్ ఎక్స్‌క్యూటివ్ మెంబర్‌గా అబ్దుల్లాపూర్‌మెట్ మండల జడ్పీటీసీ బింగిదాస్ గౌడ్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం బింగిదాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన మధు యాష్కి గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

యువ జూనియర్ కాలేజీలో ఘనంగా ట్రెడిషనల్ డే



నవతెలంగాణ- సిటీ బ్యూరో

వనస్థలిపురంలోని యువ జూనియర్ కాలేజీలో ట్రెడిషనల్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నందికంటి భాస్కర్ మాట్లాడుతూ ట్రెడిషనల్ డే సందర్భంగా విద్యార్థులు దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ వేషధారణలో కళాశాలకు హాజరయ్యారని తెలిపారు. సర్వమత సమ్మేళనం, భిన్నత్వంలో ఏకత్వం తలపించేలా విద్యార్థులందరూ సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా అన్ని విషయాల్లో ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల జీవితంలో కూడా ఇలాంటి ఒక రోజును కాలేజీ యజమాన్యం నిర్వహించడం తమకు చాలా ఆనందాన్ని కల్గించిందన్నారు.ఈరోజును తమ జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా గుర్తుంచుకుంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, అడ్మిన్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెగాసిటీ స్కూల్లో ఇన్వెస్టియర్ సర్మని



నవతెలంగాణ-సిటీ బ్యూరో

మెగాసిటీ స్కూల్లో ఇన్వెస్ట్ఇయర్ సర్మనిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం స్కూల్లో కొత్త కొత్త కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నట్లు చెప్పారు. ఇంకా వారికి చదువుతోపాటు న్యాయకత్వ లక్షణాలు, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఏ విధంగా అధిగమించవచ్చు తెలియజే స్తూ.. ఇప్పటినుండే లీడర్ షిప్ క్వాలిటీస్ గుర్తిస్తున్నట్లు వివరించారు. తర్వాత స్కూల్లో లీడర్స్‌ను ఎన్నుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో స్కూల్ కెప్టెన్, స్కూల్ అసిస్టెంట్ కెప్టెన్, సెక్రెటరీ, గ్రూప్ లీడర్స్‌లను ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు, వైస్ ప్రిన్సిపల్ స్వాతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు'



నవతెలంగాణ- చైతన్యపురి

చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని అనీబిసెంట్ మహిళా కళాశాల చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. జూనియర్ మహిళా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఆర్కేపురంలోని బాబు జగ్జీవన్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారన్నారు. విద్యార్థినులకు కళాశాల దశ ఎంతో కీలకమైందన్నారు. ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన దిశగా పయనించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దయాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఇందిరా, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 15 కేసులు నమోదు

నవతెలంగాణ- సంతోష్ నగర్

చంపాపేట్ చౌరస్తా, యాదిరెడ్డి గార్డెన్ వద్ద మీర్ చౌక్ ట్రాఫిక్ సీఐ సైదిరెడ్డి, సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ విక్రమ్ సింగ్‌ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రెండు పీఎస్‌లో 15 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ సీఐలు తెలిపారు. దీంట్లో ఒక కారు డ్రైవర్, 4 ఆటోలు, 10 ద్విచక్ర వాహనదారుల పై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యనారాయణ, మీర్ చౌక్ ట్రాఫిక్ ఎస్ఐ గణేష్, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : బీఆర్ఎస్ నేత హరత్‌రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని బీఆర్ఎస్ మేడ్చల్ మండల యూత్ అధ్యక్షుడు ఎర్రవల్లి హరత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన జీ.స్వరూపారాణికి మంజూరైన రూ.1లక్ష సీఎం సహాయ నిధి చెక్కు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజబోయిన మహేందర్ చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో సాధ్యం ఇనిస్టిట్యూట్ ఫౌండర్ అండ్ సీనియర్ న్యాయవాది మునగ సతీష్ యాదవ్ 'క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ అండ్ కమ్మిట్టల్ ప్రొసీడింగ్స్' మీద లెక్చర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు డికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- నవతెలంగాణ-సిటీబ్యూరో

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

పంచాయతీకార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సూర్యం అన్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంతో పదో రోజుకు చేరింది.కార్మికులకు సూర్యం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయమైనద న్నారు. కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఘట్కేసర్ ఎంపీడీవోకు, 11 గ్రామాల పంచాయతీ సెక్రటరీలకు కలిసి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, జేఏసీ నాయకులు జయచంద్ర, సబిత, ఈశ్వర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర



మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండలం గోధుమకుంట గ్రామంలో దాదాపు రూ.13లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళ లకు చేయూత నిచ్చేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతు లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు మూడు నెలలు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లను అందజేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ, గోధుమకుంటా సర్పంచ్ అకిటి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ భద్రారెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ కీసర మండల ఉపాధ్యక్షుడు వంగేటి పర్వత్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి
- బీసీ కులవృత్తిదారులకు రూ.లక్ష చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. వెనుకబడిన (బీసీ) కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల అభ్యున్నతికి, వారు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. ఇందులో భాగంగానే రూ.లక్ష పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ పథకం ఎంతో సంతోషకరమని తెలిపారు. శామీర్‌పేటలోని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, బీసీ సంక్షేమాధికారి కేశూరాంతో కలిసి ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులు, చేతివృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయం చెక్కులను 50 మందికి మంత్రి అందజేసి మాట్లాడారు. బీసీ కులవృత్తులు, చేతివృత్తిదారుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాన్ని సరిగ్గా వినియోగించుకుని వారు చేసే వృత్తికి సంబంధించిన ఆధునిక పనిముట్లు, ముడిసరుకు కొనుగోలు చేసుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ అన్ని కులాల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపా రు. అందులో దళితబంధు, మేకలు, గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు దూర ప్రాంతాలకు వెళ్ళి వ్యాపారం చేసుకునేలా వ్యాన్లు, ద్విచక్ర వాహనా లతో పాటు పనిముట్లను సైతం అందించారన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో అందరిని దృష్టిలో ఉంచుకుని ఆర్థికాభ్యున్నతి సాధించేలా పథకాల రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ అనుక్షణం ప్రజల సంక్షేమం, అభివద్ధికి పరితపిస్తుంటారని తెలిపారు. దేశంలోనే బెస్ట్ సీఎం కేసీఆర్ అని మంత్రి కొనియాడారు.



గ్రామాలను అభివృద్ధే లక్ష్యం

ఘట్కేసర్ :

గ్రామాలను అందంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొర్రెములలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, సశ్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. తెలంగాణలోని గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అనంతరం రూ.10 లక్షలతో ఎస్సీ కమ్యునిటీ భవన నిర్మాణంతో పాటు పలు దేవాలయాల్లో అభివృద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో అరుణ, సర్పంచ్‌లు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, కొంతం వెంకటరెడ్డి, వంగూరి శివశంకర్, ఎంపీటీసీ బొడ్డు వినోద, ఉపసర్పంచ్ కందుల రాజు, మల్లారెడ్డి హెల్త్ డైరెక్టర్ చామకూర భద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైఎస్ ఎంపీపీ గ్యార లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-బోడుప్పల్



విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని మెరీడియన్ పాఠశాల ఛైర్మెన్ పెసరు మాధురిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థి పాలక మండలి కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలక్ట్రానిక్స్ మైక్రో వేవ్ అండ్ కమ్యూనికేషన్ సైంటిస్ట్ షఫాలీ టాండన్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం కోసం విద్యార్థి దశ నుండే ప్రయత్నించాలన్నారు. రాజకీయాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రోజపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి పోటీ చేస్తా



- తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-మేడ్చల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తీన్మార్ మల్లన్న తెలిపారు. శనివారం మేడ్చల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండ్లపోచంపల్లి జెడ్పీ పాఠశాలలో తీన్మార్ మల్లన్న తన టీం సభ్యులతో కలిసి తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాటాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా ఎంత భ్రష్టు పట్టిందో స్వయంగా సీఎం కేసీఆర్ మనుమడే బయట పెట్టాడని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను రక్షించుకోని పేద విద్యార్థులకు సరైన విద్య అందెలాగా కృషి చేస్తున్నమన్నారు. మేడ్చల్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో ఈ ఏడాది నాలుగో స్థానంలో నిలిచిందని విచారం వ్యక్తం చేశారు. రానున్న ఏడాదిలో మొదట స్థానంలో నిలవాలని ఆ దిశగా విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని తీన్మార్ మల్లన్న విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలకు త్వరలోనే మంచి రోజులు రాబోతునయన్నారు. ప్రయివేట్ పాఠశాలలు వర్సెస్ ప్రభుత్వ పాఠశాలలుగా మేడ్చల్ నియోజకవర్గంలో మార్పు రాబోతుందని చెప్పారు. రైట్ టూ రీకాల్ అనే సిద్ధాంతంతో ముందుకు అడుగేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, మాజీ సర్పంచ్ సురేష్, టీం సభ్యులు సుదర్శన్, నాగరాజు పటేల్, నవీన్, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-ఉప్పల్

విధులు సక్రమంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ డి.రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఎల్బీన గర్ జోనల్ కమిషనర్ పంకజం, డీసీ అరుణ కుమారితో పాటు వివిధ విభాగాల అధికారులతో కలిసి తనిఖీలు చేశారు. మొదటగా నాగోల్ సెకండరీ కలెక్షన్ ట్రాన్స్ పాయింట్‌ను సందర్శించారు. అనంతరం ఉప్పల్ డివిజన్‌కు సంబంధించిన బీరప్ప గడ్డ, ప్రశాంత్ నగర్, శ్రీనగర్ కాలనీ, చిలుకనగర్ ప్రాంతాలలో జీ.వీ.పీలను తనిఖీ చేశారు. పారిశుధ్య నిర్వహణ అమలు విధానాలను పరిశీలించారు. జీ.వీ.పీ పాయింట్ల విషయమై అవి ఏర్పడటానికి గల కారణాలు, తొలగించడానికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత ఎస్.ఎఫ్.ఎలను. జవాన్లను, స్వచ్ఛ ఆటో వారిని, ఇంటి యజమానులను వివరా లు అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ల లాగ్ బుక్‌లను తనిఖీ చేసి వారికి పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్ల హాజరు, వారి ప్రవర్తన, రోజువారీగా వీధులు శుభ్రం చేస్తున్న వివరాలను కాలనీ వారిని , కాలనీ అసోసియేషన్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఇంటి యజమాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికుల పరిచయం బుక్‌లను పరిశీలించారు. అనంతరం చిలుక నగర్ వార్డు కార్యాలయాన్ని సందర్శించారు. వార్డు కార్యాలయంలో పారిశుధ్య పనుల విషయమై అధికారులు, సంబంధిత సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ మారుతీదివాకర్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ రంజిత్ కుమార్, వెటర్నరీ ఆఫీసర్ జేవియ నాయక్ , డీఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ శ్రీమతి చందన, నీలిమ, వెంకటేష్ , సానిటరీ సూపర్వైజర్స్, సానిటరీ జవాన్లు ఎస్.ఎఫ్.ఏలు రాంకీ విభాగము నుంచి కలెక్షన్ అండ్ ట్రాన్స్‌ర్డు హెడ్ సత్య, ఎల్బీనగర్ జోనల్ హెడ్ రవి నాయక్ పాల్గొన్నారు.



ప్రతీ మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుంది



- అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి
- అట్టహాసంగా పద్మశాలీల గోరింటాకు మహోత్సవం

నవతెలంగాణ-కాప్రా

ప్రతి మగవాడి విజయం వెనుకాల స్త్రీలు ఉంటారని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి కందగట్ల స్వామి, అఖిల భారత మహిళ అధ్యక్షురాలు వనం దుష్మంతల అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో కాప్రా పద్మశాలి భవన్‌లో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవం నిర్వహించారు. తెలంగాణ బతుకమ్మ ఆటపాటలు, గోరింటాకు వేసుకుని మహిళా మణుల నృత్యాలు చేశారు. అనంతరం కందగట్లస్వామి, వనం దుశ్యంతల, చిలువేరు సునీతలు మాట్లాడుతూ.. సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. మహిళా శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా. పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందని తెలిపారు. మహిళలు రాజకీయంగా ముందుకు వచ్చినప్పుడే మహిళలు ఆర్థిక స్వాలంబన సాధిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ మాట్లాడుతూ.. నేడు పద్మశాలి మహిళలు మగవారికి ధీటుగా రాజకీయాల్లో రాణిస్తూ విజయం సాధిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా మహిళా పద్మశాలీ సంఘం కాప్రా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కందగట్ల స్వామి, మచ్చ ప్రభాకర్, వనం దుష్యంతల చిలువేరు సునీత, రాగజ్యోతిలతో పాటు పలువురు మహిళా సంఘం నేతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రంగుల శంకర్, జిల్లా అధ్యక్షులు చిట్టిమిల్ల గణేష్, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు చిట్టిమీల్ల రాగజ్యోతి, రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, కందగట్ల శోభ, పుట్ట బత్తిని అరుణ, గాడిపల్లి సంధ్య, బండారి లక్ష్మి, కుక్కల విజయలక్ష్మి, రమ్యకృష్ణ,, బొమ్మ ప్రవల్లిక వెంగళ పద్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

- సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర
- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం ఎమ్మెల్యే చేపట్టిన పాద యాత్ర శనివారం 11వరోజుకు చేరింద న్నారు. 11వ రోజు ఉప్పల్ డివిజన్ పరిధిలోని హనుమన్ దేవాలయం కుమ్మరి బస్తీ , చాకలి బస్తీ, మాల బస్తీ, భరత్‌నగర్, న్యూ భారత్ నగర్, శ్రీరామకాలనీ ప్రాంతాల్లోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. చాకలి బస్తీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, కుమ్మరి సంఘానికి బోర్వెల్, మెట్లు మరమ్మతు, చేయించాలని అధికారులను ఆదేశించారు. చాకలి బస్తీలో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్,భరత్ నగర్‌లో బోర్వెల్ రిపేర్, మ్యాన్‌హెూల్ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీరోడ్లు , తాగునీరు, బోర్వెల్ రిపేర్, వీధిదీపాలు వేయాలని స్థానికులు కోరగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లకు ప్యాచ్ వర్క్, తాగునీరు సమస్య, ఎత్తయిన ప్రదేశాలలో తాగునీటిలోప్రెజర్ సమస్య ఆసరా పెన్షన్స్, శ్రీరామ కాలనీలో మహిళా భవనం ఏర్పాట్లు, ఉప్పల్ ముదిరాజ్ సంఘం ప్రజలకు భవనం నిర్మించాలని, మౌలిక వసతులు కల్పించాలని స్థానిక కాలనీలవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. ఆయన వెంట నాయకులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్కు సుధాకర్, జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, చింతల నరసింహారెడ్డి, కాటిపల్లి రవీందర్‌రెడ్డి, బేతాళ బాలరాజు, శైలేష్ రెడ్డి, స్థానిక నాయకులు డివిజన్ అధ్యక్షులు, కాసం మైపాల్ రెడ్డి, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, పల్లె నర్సింగరావు, డాక్టర్ బి. వి. చారీ, వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు , కుమారస్వామి, తాండ వాసుదేవ్ గౌడ్, జేసీబీ రాజు, ఈగ సంతోష్, ఉన్నారు.

యాంటీ ర్యాగింగ్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఆధ్య జూనియర్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పైన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ కమ్ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి డి.కిరణ్ కుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులకు యాం టీ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థల చట్టాలు, ఉచిత న్యాయ సహాయం గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఒకటో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, రెండో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వి మహేష్ నాథ్, మల్కాజ్‌గిరి బార్ అసోసియేషన్ ప్రెసిడె ంట్ కోట రామచంద్రా రెడ్డి, జనరల్ సెక్రటరీ రాజు యాదవ్ ఇతర న్యాయవాదులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 105 విద్యార్థులు హాజరయ్యారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జవహర్‌నగర్



ఆపదలో ఉన్న వారికి సాయం అందజేసి మనోధైర్యం నింపాలని జవహర్‌నగర్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్ అన్నారు. కార్పొరేషన్‌లోని గబ్బిలాల్ పేట్‌కు చెందిన శాగ కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న అయ్యప్ప సేవాసమితి ఛైర్మెన్ మేకల అయ్యప్ప అతని కుమారుడు భార్గవ్‌రామ్‌తో కృష్ణకు శనివారం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా భార్గవ్ రామ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు.

బోనాలను ఘనంగా నిర్వహించుకోవాలి

- డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

నవతెలంగాణ-బోడుప్పల్



బోనాల ఉత్సవాలను అత్యంత విజయవంతంగా నిర్వహించుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే బోనాల ఉత్సవాలను ఎలాంటి అవాఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని కోరారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లను పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారని అన్నారు. మేడిపల్లి పోలీసులు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

సొంత డబ్బుతో సీసీ రోడ్డు నిర్మాణం

నవతెలంగాణ-కీసర



రాంపల్లి దాయర గ్రామంలోని జన్నారం కాలనీలో ఒకటో వార్డు సభ్యుడు కందాడి శ్రీకాంత్‌రెడ్డి సొంత డబ్బుతో సీసీ రోడ్డును వేయించారు. ప్రజలకు నడవడానికి ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు కోరడంతో 24 గంటల్లోనే సీసీ రోడ్డు నిర్మాణం చేయడంతో శ్రీకాంత్‌రెడ్డిని పలువురు అభినందించారు. అనంతరం ఆయన మాటాడుతూ.. ఇకముందు ఎలాంటి అభివృద్ధి పనులు ఉన్నా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాంపల్లి దాయర మాజీ ఉపసర్పంచ్ కందాడి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు ముక్క మహేందర్, మామిళ్ల చంద్రకళ, భోగ్య విజయ, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కందడి వెంకట్ రెడ్డి, కౌకుట్ల శ్రీకాంత్ రెడ్డి కాలనీవాసులు నాయక్ చందు, ఆంజనేయులు, కనుకయ్య ఐలయ్య, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి కృషి

- బాలవికాస ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి

నవతెలంగాణ-కీసర



ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి బాల వికాస్ సంస్థ సహకారం అందిస్తామని బాల వికాస్ సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి అన్నారు. శనివారం బాలవికాస ఆధ్వర్యంలో అమెజాన్ వారి సహకారంతో కీసర ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..15ఏండ్లలో సుమారు 550 ప్రభుత్వ పాఠశాల పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. బాలవికాస గత ఐదు సంవత్సరాల నుంచి డిజిటల్ తరగతులు సాంకేతిక బోధన, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి పేద పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. నేటి ప్రపంచం కంప్యూటర్ రంగంలో ఎంతో ముందంజలో పోతున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పేద పిల్లలకు కంప్యూటర్ లో ప్రావీణ్యతను పొందే విధంగా ఆధునీకరణమైన అంగులతో 15 కంప్యూటర్లతో ల్యాబ్ తోపాటు ఒక కంప్యూటర్ టీచర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటని బాలవికాస్ సంస్థ చేస్తుందన్నారు. ఈ కంప్యూటర్ టీచర్ బాధ్యత ఆరు నెలలు బాలవికాస చేపడితే మునుముందు రోజులన్నీ కూడా పేరెంట్స్ కమిటీ నిర్వహణలో సాగే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి దాతలైన అమెజాన్ - లెర్నింగ్ లింక్స్ ఇండియా వారికి బాలవికాస సంస్థ , పాఠశాల యాజమాన్యం ప్రత్యేకమైన ధన్యవా దాలు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస ఐటీ మేనేజర్ శివరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో సమస్యలను పరిష్కరిస్తా ...

- కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పాకలకుంటకు చెందిన వడ్డెర సంగం సభ్యులు తమ ఇళ్ళ స్థలాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హామీనిచ్చారు. ఈ మేరకు శనివారం పాకలకుంటకు చెందిన సభ్యులు ఇళ్ళ స్థలాల సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. రాళ్ళు కొట్టి బతుకుతూ గత పాతికేండ్లుగా తమ పూర్వికుల కుటుంబాలు కూడా ఇక్కడ నివాసం ఉంటున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు ఇక్కడ ఇళ్లు,గుడిసెలు పునర్నిర్మించాలని, తమ పేర్లపై గిఫ్ట్ డీడ్‌లు ఇవ్వాలని కార్పొరేటర్‌ను కోరారు. ఈ సమస్యలను తాను మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

- కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అన్ని వర్గాల వారి సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన బీసీ బంధు పథకం ద్వారా వెంకటాపురం డివిజన్ లబ్దిదారుడు సురేష్‌కు మంజూరైన రూ.1 లక్ష చెక్కును శనివారం మల్కాజి గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ అందజేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..బీసీ వర్గాల వారి అభ్యున్నతికి సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నరన్నారు. దీనిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

50 ఏండ్ల క్రితం కొన్న భూమి కబ్జాకు యత్నం

- సీఎం కేసీఆర్ బంధువుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తున్నారు
- కలెక్టరేట్ వద్ద బొమ్మరాసి పేట రైతుల ధర్నా
- అరెస్ట్ చేసిన పోలీసులు...ఉద్రిక్తత..
- శామీర్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- హై కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని రైతుల డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

50 ఏండ్ల క్రితం కొనుగోలు చేసిన 1050 ఎకరాల తమ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బొమ్మరాసిపేట రైతులు మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగారు. ధర్నాకు దిగిన శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట రైతులను పోలీసులు అడ్డుకున్నారు. బాధిత రైతులను లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లో శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ తరుణంలో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట గ్రామ భూ సర్వే నెంబర్లు 323 నుంచి 409 వరకు ఉన్న దాదాపు 1050 ఎకరాల భూములను కొంతమంది స్థానిక, స్థానికేతర రైతులు కలిసి భూస్వామి శివరామకష్ణ నుంచి 40, 50 ఏండ్ల క్రితం కొనుగోలు చేసినట్టు తెలిపారు. అధికారులు భూ బకాసురులతో కుమ్మక్కై, పట్టాదారుల అనుమతి లేకుండా పాసుబుక్కులు లేకుండా జారీ చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. క్రయవిక్రయాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా వాటిని పట్టించుకోవడం లేదున్నారు.



రాత్రికి రాత్రే కొందరు దళారులకు అనుకూలంగా జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్ మార్పులు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మరాసిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 232 నుంచి 409 వరకు 1050 ఎకరాల భూమి ఉండగా ఇందులో 775 ఎకరాలు పట్టా భూమి ఉందనీ, 255 ఎకరాలు ఇనాం బూమి ఉన్నట్టు తెలిపారు. 1976-77లో ఇనాం భూమికి ప్రభుత్వం నుంచి ఓఆర్‌సీ ఇచ్చినట్టు తెలిపారు. 506 ఎకరాల పట్టా భూమిలో సుమారు 500 మంది రైతులు 50 ఏండ్లుగా పంటలు సాగు చేసుకుంటున్నట్టు చెప్పారు. తమకు ధరణి పాసు బుక్కులు ఉన్నప్పటికీ ధరణిలోని లొసుగులను కొందరు దళారులు అడ్డుపెట్టుకుని తమ భూములను లాక్కునేం దుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. రెండేండ్లుగా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో అప్పు చేసి హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ రెండు రోజుల క్రితం రాత్రి స్లాట్ బుక్ అయ్యేలా కలెక్టర్ సహకరిస్తున్నారని ఆరోపించారు. తమ అనుమతి లేకుండా స్లాట్స్ ఏ విధంగా బుక్ అవుతాయని ప్రశ్నించారు. బుక్ అయిన స్లాట్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తహసీల్దార్ సత్యనారాయణ స్లాట్ బుకింగ్ నిలిపేస్తామని హామీనివ్వడంతో రైతులు శాంతించారు.

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంఘీభావం

ఈ భూమిని సీఎం కేసీఆర్ బంధువుల పేరిట రిజిస్ట్రేషన్



చేస్తున్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగిన బొమ్మరాసిపేట రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారికి మద్దతుగా శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేరుకుని మాట్లాడారు. ధరణిని తీసుకొచ్చింది రైతులకు మేలు చేయడానికా..కొంపలు ముంచడానికా..? అని ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులకు గురి చేయడానికే ధరణి అని చెప్పడానికి సజీవ సాక్ష్యం బొమ్మరాజుపేట భూముల ధర్నా అన్నారు. తాను 41 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్ననీ, ఇక్కడి వారంతా తనకు తెలుసు అని తెలిపారు. ధరణి పేరుతో సీఎం కేసీఆర్, ఆయన బంధువులు, తాబేదారులు 50 ఏండ్ల క్రితం భూములు కొన్న రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు కుర్చీల్లో కూర్చునేది పేద రైతుల కోసమా? బ్రోకర్ల కోసమా? అని ప్రశ్నించారు. రైతులే భు కబ్జా కారులు అని అధికార పార్టీ సొంత పత్రికలో రాస్తున్నారని, ఆ పత్రిక ఎవరికి ఊడిగం చేస్తుందో అందరికీ తెలుసు అన్నారు. సీఎం కేసీఆర్ పేదల కండ్లలో మట్టి కొడుతున్నారన్నారు. ఈ విషయం పై కలెక్టర్ స్పందించకపోతే అంతు చూస్తామని హెచ్చరించారు. ధరణిలో లక్షల మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వైద్య చికిత్స కోసం నన్ను ఆదుకోండి...!



- బాధితుడు శ్రీనివాస్ అభ్యర్థన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కరెంట్ షాక్ గురైన బాధితుడికీ వైద్య చికిత్స కోసం వెస్సో ట్రస్ట్ రూ 32 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సిద్ధిపేట జిల్లా, ఘన్‌పూర్ నివాసి తాటికొండ శ్రీనివాస్ (44) వృత్తి రీత్యా కమ్మరి, ఈయనకు తల్లి, భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. కుల వృత్తితో జరుగుబాటు కష్టమై కుటుంబ పోషణకు ప్రైవేట్‌గా చిన్న చిన్న ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. ఇదే క్రమంలో కొద్ది రోజుల క్రితం ఎలక్ట్రికల్ పని చేస్తూ, దురదృష్టవశాత్తు కరెంటు షాక్ తగిలింది. దీంతో విద్యుత్ స్తంభం మీద నుంచి జారి కింద పడటంతో, వెన్నెముకతో పాటు ప్రక్కటెముకులు విరిగినాయి. వెంటనే బాధితుడిని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య శ్రీ కింద సర్జరీ జరిగింది. అదనంగా మరో రూ 3 లక్షలు ఖర్చు అయింది. అయినప్పటి కీ రెండు కాళ్ళు స్పర్శ లేక చచ్చుబడ్డాయి. దీంతో బాధితుడు నాటి నుంచి మంచానికే పరిమితమైనాడు. ఆయన భార్య బీడీ కార్మికురాలిగా, వ్యవసాయ కూలీగా పని చేస్తూ ఆమె సంపాదించే ఆ కొద్ది పాటి ఆదాయమే ఆ కుటుంబానికి ఆధారమైంది. బాధితుడు శ్రీనివాస్ తిరిగి కోలుకోవాలంటే ఆరు నెలలు ఫిజియోథెరపీ చేయించాలని వైద్యులు సలహా ఇచ్చారు. దానికి అయ్యే ఖర్చుల నిమిత్తం రూ.90,000/ (నెలకు రూ 15,000/- చొప్పున) ఆర్థిక సహాయం చేయమని బాధితుడు నవ తెలంగాణ ద్వారా 'వెస్సో ట్రస్ట్' ని ఆశ్రయించాడు. దీనికి స్పందించిన వెస్సో ట్రస్ట్ రూ. 32,000 ఆర్థిక సహాయం అందజేశారు. జీవన పోరాటంలో ప్రమాదానికి గురై, తిరిగి తన కాళ్ళ మీద తాను నిలబడ టానికి పోరాటం చేస్తున్న తనను ధాతలు తమ చేతనైన ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని శ్రీనివాస్ అభ్యర్థించా రు. ఆర్థిక సహాయం అందచేయబోయే దాతలు తనను ఫోన్ నెంబర్, 8790773302,9030801023, లో సంప్రదించాలని బాధితుడు శ్రీనివాస్ కోరారు.

చెరువు కలుషితం కాకుండా చర్యలు

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని మొండికుంట చెరువులో డ్రైనేజీ నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టేందుకు శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేయర్ కొలను నీల గోపాల్ రెడ్డి, రామకృష్ణ రావు, డివిజన్ కార్పొరేటర్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చెరువులో డ్రైనేజ్ నీరు కలవకుండా చర్యలు, లైన్ ఏర్పాటు, దోమల బెడద, చెరువు అభివృద్ధి ,డ్రైనేజ్ సమస్య నిర్మూలనకు గానూ తగు ప్రణాళికను ప్రెజెంటేషన్ రూపంలో ఇచ్చారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధి, డ్రైనేజ్ ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కా



ర్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసీ, బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు యువ నాయకులు, మహిళా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ ,చిన్న తరహా పరిశ్రమల మెరుగుపరుస్తాం

- బ్యాంక్ అఫ్ ఇండియా సీజీఎం. శార్ధ భూషణ్ రాయ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలోని సూక్ష్మ ,చిన్న తరహా పరిశ్రమల వృద్ధికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా తోడ్పాటునందిస్తామని బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం.(ముంబై) శార్ధ భూషణ్ రాయ్ అన్నారు. జోనల్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల వృద్ధికి, పారిశ్రామిక వేత్తలకు నగరంలోని లకిడికపూల్‌లో గల తెలంగాణ ఫెడరేషన్ చాంబర్స్ కార్యాలయంలో శనివారం సాయంత్రం "వ్యాపార అవగాహన సదస్సు "జోనల్ మేనేజర్ సుభాకర్ మాల్యాబత్తుల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనతోపాటు విశిష్ట అతిథి జనరల్ మేనేజర్ వివేకనంద దూబే, సీజీఎం సూర్యప్రతాప్ రెడ్డితోపాటు కుత్బుల్లా పూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన పారిశ్రామిక ప్రతినిధి, మానస టూల్ టెక్ అధినేత, ప్రముఖ కవి, వాకిటి రామ్ రెడ్డిలు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా తయారీ రంగం, సర్వీసు రంగంలో నూతన పరిశ్రమలు, యువ పారిశ్రామిక వేత్తలకు ఋణ మంజూరి పత్రాలను సీజీఎం. శారధ భూషణ్ రాయ్ వారికి అందచేసారు. ఈ సందర్భంగ ఆ



యన మాట్లడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వత పారిశ్రామిక రంగం శరవేగంగా అభివృద్ధిని సాధిస్తుందన్నారు. నూతన పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నందుకు మా బ్యాంక్ నుండి ఋణాలు పొందుతూ పారిశ్రామిక స్థలాలు తీసుకుంటున్నారని తెలిపారు. జోనల్ మేనేజర్ సుభాకర్ మల్యా బత్తుల మాట్లడుతూ గృహ, ముద్ర ఋణాలు తక్కువ వడ్డీ రేట్లకి ఇస్తున్నామని ఎంఎస్ఎంఈ. పరిశ్రమలకు మా బ్యాంక్ నుండి ఋణాలు అందిస్తున్నామని ముఖ్యంగా నైపుణ్యం గల నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కొరారు. రూ.2000 పాలసీతో ఇరువై లక్షల డెత్ ఇన్సురెన్సు పాలసీ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్, వివిధ ప్రాంతాల్లో గల బ్రాంచి మేనేజర్‌లు, ఇండస్ట్రియల్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, రాజిరెడ్డి, జింకల వెంకటేశ్ ముదిరాజ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఆనందబాగ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బోనాల పండుగ సంబంధించి మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మొత్తం 141 దేవాలయాలకు సుమారు 56 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వెనుకబడిన బీసీ కులవృత్తులకు సుమారు 50 మందికి రూ. లక్ష చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారి పాండురంగా, కార్పొరేటర్లు ప్రేమ్ కుమా ర్, సునీత రాము యాదవ్, సబితా కిషోర్, రాజ్యలక్ష్మీ, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరశురామ్ రెడ్డి, గౌలికర్ దినేష్ పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బాలాజీ నగర్ డివిజన్ ధనలక్ష్మీ సెంటర్ కమ్యూనిటీ హాల్‌లో జరు గుతున్న కార్డు స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ హిళలు స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ఈ రో జుల్లో మరింత మందికి చేయూతనందించేందుకు ఖార్డు సంస్థ అధినేత సుమన్ ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ఈ తరగతులు ద్వారా శిక్షణ పొంది, ఉన్నత స్థానంలోకి వెళ్లేందుకు ఉపయోగపడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉపాధి మార్గం రూపొందించామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 59 పై ప్రభుత్వం పునరాలోచించాలి



- మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 59 పై పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని జగద్గిరిగుట్ట జేఏసీ అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని జేఏసీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జీవో 59 ప్రకటించిన విధంగా 2014 పాత రేట్ల ప్రకారమే 250 చదరపు గజాలకు 25 శాతం, 500 చదరపు గజాలకు 50శాతం , 1000 చదరపు గజాలకు 75శాతం, 1000 కి పైగా చదరపు గజాలు ఉన్నవారికి నోటీసులో వచ్చినంత రుసుమును నిర్ణయిస్తే ప్రతి ఒక్కరు కట్టుకునేందుకు వెసులుబాటుగా ఉంటుందన్నారు. ప్రస్తుతం 2022 ప్రకారం నోటీసులు లక్షల్లో పంపించి కట్టాలని నిర్ణయం తీసుకోవడం తమకు గుదిబండలా మారిపోయిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జేఏసీ ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేయడంలో తాము కూడా కీలక భూమిక పోషించామన్నారు. ఇలాగైతే అప్పులు చేసి మరి కుంపటి నెత్తిమీద పెట్టుకోవాల్సి వస్తుందని వాపోయారు. తక్షణమే 25శాతం రుసుముతో రెగ్యులరైజేషన్ చేసే విధంగా చూడాలని కోరారు. దీనిపై వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, ఉన్నతాధికారులు స్పందించాలని పాత రేటు ప్రకారమె కట్టే విధంగా చొరవ చూపితే దరఖాస్తుదారులందరు కట్టుకునేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.

బీవీఆర్ఐటీ కళాశాల ద్వారా 'దాన్ ఉత్సవ్' కార్యక్రమం అభినందనీయం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ హైదరా బాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ బీవీఆర్ఐటీహెచ్ "దాన్ ఉత్సవ్-ఆనందం అనే కార్యక్రమాన్ని స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అనేక ఆహార దుకాణాలు, ఆటల దుకాణాలు నిర్వహించి డబ్బును సేకరించారు. ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు విద్యార్థులు అధ్యాపకుల ద్వారా కిరాణా సామాగ్రి పాత బట్టలను సేకరించారు. ఈ విధంగా సేకరించిన కిరాణా సామాగ్రి , పాత బట్టలు డబ్బును స్వచ్ఛంద సంస్థకు విరాళంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్. యూనిట్‌తో పాటు సహకరించిన ఉపాధ్యాయులు విద్యార్థుల కృషిని ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎన్.సునీత అభినందించారు. సేవా దృక్ప థంతో ఇటువంటి సేవలు భవిష్యత్తులో సైతం నిర్వహించాలని తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం దీక్ష పాఠశాలలో శనివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తి గీతా లు, అద్భుతమైన సంస్కృతిక ప్రదర్శనలు, పోతురాజుల ఆట లు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి నామస్మరణలతో పరిసరాలు మారుమోగడంతో కార్యక్రమం హోరెత్తింది. దీక్ష పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించారు. ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా డైరెక్టర్, ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ... బోనాల పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించినట్లే, ఈ సంవత్సరం కూడా నిర్వహించినట్లు తెలిపారు... పిల్లలలో ఆధ్యా త్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడు



తాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం, వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపు రూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగ ర్ స్కూల్‌లలో మేనేజింగ్ డైరెక్టర్ టీ. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్య ంలో ఆషాడ మాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో శనివా రం ఘనంగా నిర్వహించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, చి న్నారులకు బోనాల పండుగ ప్రాముఖ్యతను తేలియజేశారు. అమ్మవారికి ప్రీతికరమైన నైవేధ్యాలు సమర్పించి, అనంత రం చిన్నారులు బోనాలు ఎత్తి ఆటపాటలతో అమ్మవారి దిగి వచ్చినట్లుగా నృత్యాలు చేస్తూ ఆనందించారు. తెలంగాణ రాష్ట్ర పండుగల ప్రాముఖ్యతను విలువలను గొప్పతనాన్ని గుర్చి తెలియజేసిన టీచర్స్‌ని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి. కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సురా రవిచంద్ర రె డ్డి అభినందించారు. తిలకించడానికి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు పండగ వాతావరణం నెలకొల్పిన టీవీఆర్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థు లు పాల్గొన్నారు.

నాలెడ్జి ఐకాన్ స్కూల్‌లో బోనాల పండుగను అంగరంగ వైభవంగా శనివారం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల



ఆవరణను రంగ వల్లులు, పూలతో, బోనంను పాఠశాల ఆవరణలో అందంగా అలంకరించారు. అనంతరం భక్తి గీతాలు, అద్భుతమైన సంస్కృతిక ప్రదర్శనలు, పోతరాజుల ఆటలు, డప్పు, వాయిద్యాల, నడుమ అమ్మవారి నామస్మరణలతో పరిసరాలు మారు మోగడంతో కార్యక్రమం హెూరెత్తింది. పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్, ఉపాధ్యాయు ని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... మన తెలంగాణ గొప్ప సంప్రదాయ పండుగను ప్రతి సంవత్సరం పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూరారం 129 డివిజన్, సంజయ్ గాంధీనగర్‌లోని సాధన స్కూల్‌లో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. బోనంను పాఠశాల ఆవరణలో అందంగా అలంకరించారు. అనంతరం భక్తి గీతాలు, అద్భుతమైన సంస్కృతిక ప్రదర్శనలు, పోతరాజుల ఆటలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి నామస్మరణలతో పరిసరాలు మారు మోగడంతో కార్యక్రమం హెూరెత్తింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పాల్గొని పాఠశాల ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మన తెలంగాణ గొప్ప సంప్ర దాయ పండుగను ప్రతి సంవత్సరం పాఠశాలలో ఘనం గా నిర్వహిస్తున్న సాధన స్కూల్ ప్రిన్సిపల్ రాజుని అభినందించారు. పిల్లలలో ఆధ్యా త్మికతను, భక్తి భావాన్ని పెంపొందిం చడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు.. విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల ఆటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యా కిరణ్ మోడల్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా శనివారం భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ఆవరణను రంగవల్లులు, పూలతో అందంగా అలంకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనం ను పాఠశాల ఆవరణలో అందంగా అలంకరించారు. అనం తరం భక్తి గీతాలు, అద్భుతమైన సంస్కృతిక ప్రదర్శనలు, పోతరాజుల ఆటలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి నామస్మరణలతో పరిసరాలు మారుమోగడంతో కార్యక్రమం హెూరెత్తింది .పాఠశాల ప్రిన్సిపల్ కె. పరుశు రాం గౌడ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సత్ గ్యాన్ హైస్కూల్ వెంకటేశ్వర నగర్ లో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా చాలా ఘనంగా జరిగాయి. పోతురాజుల కొలా హలం, శివసత్తుల పూనకాలు, అమ్మవారి వేషధారణతో విద్యార్థిని, విద్యార్థులు ఆకట్టుకోవడం జరిగింది. ఈ



సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ఆచారాలు సాంప్రదాయాలు చాలా విశిష్టమైనవని వాటి ని ఆచరించి కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.

జగద్గిరిగుట్ట: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ ఉత్సవాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. (ఆషాడ మాస బోనాల పర్వదినం సందర్భంగా) శనివారం డివిజన్ పరిధిలోని మగ్దూమ్ నగర్, భగత్ సింగ్ మార్గ్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్లో కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాల ప్రాం గణంలో ఏర్పాటు చేసిన బోనాల వేడుకలకు కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసి న అమ్మవారి చిత్రపటానికి కార్పొరేటర్ తోపాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు బోనం ఎత్తుకొని పుర వీధుల్లో పోతురాజుల (విద్యార్థులు) నృత్యాలు నడుమ ఊరేగింపు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పండుగ విశిష్టత చేయాలని యాజ మాన్యానికి, అధ్యాపక బృందానికి సూచించారు. కరస్పాండెంట్, బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు భాగ్యరేఖ, కృష్ణవేణి, మల్లేశ్వరి, పి.విటల్, సునీల్ తదితరు పాల్గొన్నారు.



కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాలు





నవతెలంగాణ- సుల్తాన్ బజార్

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (రహీంపుర) పాఠశాలలో బోనాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పోతరాజుల విన్యాసాలు చేశారు. బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బన్నీ, ఉపాధ్యాయులు రేణుక, సరిత, ఉమా, దీపిక విద్యార్థులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల సమస్యలు పరిష్కరించండి

- మంత్రి హరీశ్‌రావుకు ఏటీఏఈఈ వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈ) సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ మంత్రి హరీశ్‌రావును కోరింది. శనివారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏఈఈలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి హరీశ్‌రావుకు వివరించగా త్వరలోనే అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. అసోసియేట్ ప్రెసిడెంట్ ఖాజా మొయినుద్దీన్, ట్రెజరర్ సంతోష్ రెడ్డి, జనగాం జిల్లా ప్రెసిడెంట్ సతీష్, మల్లోజి నర్సింహ్మ, మధు, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏటీఎం సెంటర్‌లో దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

- నలుగురు నిందితుల అరెస్టు
- పెప్పర్ స్ప్రే చల్లి రూ.7లక్షలు దోచుకున్న దుండగులు
- నగరంలో సంచలనం రేపిన ఘటన
- రూ.3,25,000 నగదు, కారు, ద్విచక్రవాహనం, నాలుగు సెల్‌ఫోన్ల స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హిమాయత్‌నగర్, లిబర్టీ ప్రాంతంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం సెంటర్‌లో జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేధించారు. నగరంలోని వివిధ ఏటీఎం సెంటర్లలో డబ్బులు డిపాజిట్ చేస్తున్న వ్యక్తిని టార్గెట్ చేసిన నిందితులు పెప్పర్ స్ప్రే చల్లి ఈ నెల 3న దోపిడీకి పాల్పడిన సంఘటన నగరంలో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ.3,25,000నగదు, కారు, ద్విచక్రవాహనంతోపాటు స్ప్రే, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్‌కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రల్‌జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, డీసీపీ రమణా రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కేరళకు చెందిన థాన్సిఫ్ అలీ, మహ్మద్ సహద్ టీవీ, తన్సీ బారిక్కల్, అబ్దుల్ మునీష్ టీఎంలు స్నేహితులు. ప్రధాన నిందితుడు థాన్సిఫ్ అలీ, ముజీబ్ (ఫిర్యాదు దారుడు) గతంలో నగరంలో కలిసి పనిచేశారు. దేశవిదేశాలకు చెందిన కస్టమర్ల నుంచి డబ్బులు తీసుకుని వారు చెప్పిన విధంగా వారి బ్యాంక్ అకౌంట్‌లో ఏటీఎం డిపాజిట్ సెంటర్ల ద్వారా తిరిగి డబ్బులను డిపాజిట్ చేసేవారు. అందుకు కమీషన్లు పుచ్చుకునే వారు. అయితే కొన్నాళ్ల క్రితమే థాన్సిఫ్ ఉద్యోగం మానేసి కేరళకు వెళ్లిపోయాడు. ఇదిలావుండగా ముజీబ్ మాత్రం యథావిధిగా వివిధ ఏటీఏం సెంటర్లలో వివిధ అకౌంట్లకు డబ్బులు డిపాజిట్ చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో రూ.10లక్షలు తీసుకుని ఈ నెల 3న ఆరు ఏటీఎం సెంటర్లలో దాదాపు రూ.3లక్షలను డబ్బులు డిపాజిట్ చేసిన ముజీబ్ హిమాయత్‌నగర్, లిబర్టీ సెంటర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎంలో డిపాజిట్ చేసేందుకు ఏటీఎం సెంటర్‌లోకి వెళ్లాడు. అప్పటికే ముజీబ్ కదలికలను గమనిస్తున్న థాన్సిఫ్ అతని స్నేహితులు కారులో ఇద్దరు, ద్విచక్రవాహనంపై మరో ఇద్దరు సదురు ఏటీఎం సెంటర్ వద్దకు వచ్చారు. ఒక్కసారిగా లోనికి వెళ్లి ముజీబ్ కండ్లలో పెప్పర్ స్ప్రే చల్లారు. అతను ప్రతిఘటిస్తున్నా అతనిపై దాడి చేసిన నిందితులు బ్యాగ్‌లోని రూ.7లక్షలు లాక్కొని పారిపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సెంట్రల్ జోన్, వెస్టుజోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులతోపాటు దోమల్‌గూడా పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల కోసం ఏడు బృందాలను రంగంలోకి దించారు. సీసీ కెమెరాలను పరిశీలించి, టెక్నికల్ ఎవిడెన్స్‌తో నిందితులను అదుపులోకి తీసుకున్నారని డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ముషీరాబాద్ డీఐ ప్రశాంత్, టాస్క్‌ఫోర్సు ఎస్ఐ సీహెచ్ నవీన్ కుమార్, దోమల్‌గూడా పోలీసులు ఈ కేసు ఛేధింపులో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఈ సమావేశంలో చిక్కడ్‌పల్లి ఏసీపీ యాదగిరి, దోమల్‌గూడా ఎస్‌హెచ్‌వో డీ.శ్రీనివాస్, డీఐ కే.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు మహంకాళి ఆలయం సిద్ధం



నవతెలంగాణ-మల్కాజిగిరి

పాత మల్కాజ్‌గిరి ఉజ్జయిని మహంకాళి దేవాలయం బోనాల ఉత్సవాలకు సిద్ధమైంది. ఇక్కడి ప్రజలు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలుస్తుంటారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో వచ్చే బోనాల జాతరను భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తారు. పాత మల్కాజ్‌గిరి ఉజ్జయిని మహంకాళి ఆలయం దాదాపు 80 సంవత్సరాల క్రితం నాటి దేవాలయం. దీనిని 2005 సంవత్స రంలో ఆధునీకరిం చారు. గత 80 సంవత్సరాలుగా అప్పటి కమిటి, వారి వారసులు, ఇంకా కొంత మంది యువత ఈ దేవాల యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతి ఏటా బోనాలు, జాతరను బ్రహ్మాండంగా నిర్వహిస్తు న్నారు. ఇద్దరు పూజారులు అరుణ్ కుమార్ శర్మ, జీఎస్ భాస్కర్, ఉన్నా రు. ప్రతి నెల వీరికి గౌరవ వేతనం అందిస్తు న్నారు. ఏటా రూ. 8 నుండి రూ. 9 లక్షల ఖర్చు అవుతుంది. ప్రభు త్వం ఇచ్చే నగదు ఏ మూలకు సరిపోవడంలేదని ఆలయ కమిటి ఖర్చులను భరిస్తుందని పలువురు చెబుతున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఉత్సవ కమిటి పేరుతో యూత్ వాళ్ల బోనాలు, జాతరను ఆర్గనైజ్ చేస్తున్నారు. ఈ బోనాల జాతరకు మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎంపీ రేవంత్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు కాను న్నారు. 52 సంవత్సరాలుగా పిల్లి శ్రీరాములు పోతరాజు వేషం వేస్తున్నారు. ఆలయ సలహాదారులుగా రామ క్రిష్ణ, రాధ క్రిష్ణ యాదవ్, సత్యనారాయణ గౌడ్, యం. శంకర్, యాదగిరి పర్యవేక్షణలో జాతరను నిర్వహిస్తారు.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD
O. S. No. 4461 of 2022

Between:
Sara Venkatesh& others ...Plaintiffs
And
Mohd. Jeelani & Others ...Defendants
To,
MohdammadJeelani,
S/o Shaik Omer @ Mohammad. Omer, aged 69 years, Occ: Business, R/o H. No. 12-1-1119/26/A, North Lalaguda, Indira Nagar, Hyderabad-500 017.
...Defendant No.1

Please take notice that our Clients (1) Sara Venkatesh S/o Late Sara Pentaiah, (2) Sara Bikshapathi S/o Late Sara Pentaiah, & (3) Sara Nageshwara Rao S/o Late Sara Pentaiah, have filed the above suit vide O. S. No. 4461/2022 against you and Defendant No. 2 & 3 viz., Smt. C. NagalaxmiReddy, W/o.C.VenkatSrinivas Reddy and C. VenkatSrinivas Reddy S/o Late C. Sathi Reddyseeking relief to pass a judgment and decree declaring the Registered Sale Deed Document No. 6166/2022 dated 19-09-2022 executed by you (Defendant No.1) in favour of the Defendant No.2 in respect of the Eastern Part of the Premises bearing H.No. 8-1-300/5/B/1 (PTIN No. 1185501273) admeasuring 400-00 Sq. yards out of the 1694.00 Sq. yards in Survey No. 88 (Old Survey No. 92) situated at BabuJagjivanram Nagar Shaikpet village, Hyderabad and another Sale Deed Document No. 6167/2022 dated 19-09-2022 executed by you (Defendant No.1) in favour of the Defendant No.3 in respect of thewestern Part of the Premises bearing H.No. 8-1-300/5/B/1 (Part) (PTIN No. 1185501273) admeasuring 692-00 Sq. yards out of the 1694-00 Sq. yards in Survey No. 88 (Old Survey No. 92) situated at BabuJagjivanram Nagar Shaikpet village, Hyderabad as null and void and they are not binding on our clients. That our clients have filed a separate Petition vide I.A. No. 1368/2022 seeking relief for grant of Ad-Interim Injunction restraining you and Defendant No. 2 & 3 from selling or alienating the aforementioned properties to any other person or persons pending disposal of the above suit. That the Hon'ble Court was pleased to pass Status quo Order in I.A.No. 1368/2022 and the same is pending. That the above suit is coming up for your appearance on 31-07-2023. In spite of this Publication/Notification, if you failed to attend before the above Hon'ble Court at 10-30 A.M. on 31-07-2023, the Hon'ble Court will be pleased to pass an appropriate order as per the material available on record.

(BY ORDER OF THE HON'BLE COURT)
KANTEM NANDAIAH, Advocate
Shop Nos. 6 & 7, H. No. 1-8-522/36, S.V's Papaiah Estates, Chikkadpally, Hyderabad - 500020, Cell: 9347219248.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, NAMPALLY HYDERABAD
C.C.NO. 208 OF 2023

Between:
Mr. Mir Ishaq Ali S/o Mir Suleman Ali .....Complainant
And
Ahmed Constructions rep.by Ahmed Wasi Uddin & 2 others Opposite Parties
To
1. Ahmed Constructions rep by Ahmed Wasi Uddin S/o Ahmed Raziuddin H.No: 9-4-51/22, Hakeempet, Tolichowki, Shaikpet, Hyderabad 500008
2. Fasihuddin S/o Shaik Mohammed H.No: 8-1-34/1/A/2/A, Viratnagar, Tolichowki, Shaikpet, Hyderabad 500008
3.Mohammed Aslam Khan S/o Mohammed Akram Khan R/o H.No: 9-4-57/A/2, Hakeempet, Tolichowki, Shaikpet. Hyderabad 500008

Please take notice that complaint under section 35 of the consumer Protection Act 2019 against all of you above mentioned vide C.C.No. 208 of 2023 is filed before the Honourable District Consumer Dispute Redressal Commission, Nampally. Hyderabad and the case is posted for your appearance on dated 01-08-2023 ie, 1st August 2023 If all of you do not appear on this date before the commission, then the case would be decided exparte against you all in the interest of justice.

(BY THE ORDER OF THE HON-OURABLE DIST CONSUMER DISPUTE REDRESSAL COMMISSION, HYD)
F.A SULTANA
ADVOCATE
20-3-779, Jalalkulcha, shahgunj, Hyderabad. Phone no 9390303423

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDL.DISTRICT JUDGE CUM M.A.C. TRIBUNAL AT MAHABUBNAGAR
I.S.No of 2023
IN
M.V.O.P.No. 566 of 2019

Between:
K.Ram Babu S/o.Hanmanthu.Age;29 years,Occ;Auto Driver,R/o.H.No.3-7011, Palkonda Village,Mahabubnagar District.T.S.
....Petitioner
And
P.Balaiah S/o.Prakashanna,Age;Driver of R.T.C.Hire Bus,bearing Regn.No.TS-32-T-3159,R/o.H.No.19-04-778/1/A,Kishanbagh,Hyderabad-500064.
......Respondent

NOTICE

ఇందుమూలంగా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా.మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు కాంప్లెక్స్ నందు 3వ అదనపు జిల్లా కోర్టు నందు తేది;08-04- 2019 నాడు జరిగిన యాక్సిడెంట్ బాపతు కేసు పెండి ంగ్‌లో ఉన్నది.కావున శ్రీ బాలయ్య తండ్రి ప్రకాషన్న,వయస్సు 53సం॥లు,వృత్తి;ఆర్.టి.సి.అద్దె బస్సు డ్రైవర్,బస్సు నెం. టియస్-32-టి-3159,ఇంటినెం.19-04-778/ఎ, కిషన్‌బాగ్,హైదరాబాద్-500064 గారిపై క్లేయిమ్ కేసు పెండింగ్‌లో ఉన్నది. కావున తేది;09-08-2023 నాడు ఉదయం 10;30గం ॥లోపు లేదా తదుపరి వాయిదా నాడు గాని పై తెలిపిన కోర్టులో హాజరై తమ ప్రతివాదన వినిపించుకోగలరు. లేనిచో గౌరవ కోర్టు వారు తదుపరి విచారణ కొనసాగిం పుదురు అని కోర్టు ఆర్డర్ ద్వారా పత్రిక ప్రకటన విడుదల చేయడమైనది.

బి.ఆర్ విల్సన్,
న్యాయవాది
మహబూబ్‌నగర్,
సెల్ నెం.9666753537.

IN THE COURT OF THE HON'BLE XXTH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.No. 3465 OF 2023

Between:-
Smt. Ponnala Satyavathi and others .....Plaintiffs
AND
The Branch Manager, State Bank of India, Koti, Hyderabad. & All Concerned .....Defendants
All Concerned

Please take notice that the Plaintiffs herein have filed Suit against the Defendants praying for declaration that they are the Legal heirs of Late Ponnala Ramesh Kumar and consequent Direction to the Defendant No.1 to return the original title document pertaining to the suit schedule property, which is held by the Respondent No. 1. The said Suit is posted on 11-08-2023 before the Hon'ble XXth Junior Civil Judge Court, City Civil Court at Hyderabad for appearance, therefore anybody who is having objection for declaring the Plaintiffs as legal heirs of Late Ponnala Ramesh Kumar is hereby directed to file their objections before the said court on **11-08-2023** either in person or through an advocate, duly instructed at 10.30 A.M. or else the matter will be decided on its merits.

(BY ORDER OF THE COURT)
Sd/-
R.RAJENDRA PRASAD
K.SRINIVAS RAO
M.KIRAN BABU
ADVOCATES
H.No.3-6-69/B/13, Plot No.92, Sri Giri Nilayam, 2nd floor, Avanthinagar, Basheerbagh, Hyderabad-29.
Cell : 9848511569

IN THE COURT OF THE HON'BLE VIIITH ADDITIONAL DISTRICT JUDGE : RANGAREDDY DISTRICT. AT: L.B.NAGAR
O.S.NO. 702 OF 2018

Between:
Mariyada Sathamma and another ....Plaintiffs
AND
Patlolla Laxmamma @ Sunanda & others .....Defendants
To:
V.T.Vijay Kumar S/o. Tulasi Ram, aged about 50 years, Occ:Business, R/o. I.C.129, Erramanzil Colony, Hyderabad - 500082.

Please take notice that, the Plaintiffs have filed a suit against you and others for the relief of Partition and Separate Possession, in respect of the suit schedule property, vide O.S.No.702/2018, and the same is posted on 10-08-2023 at 10:30 a.m. for your appearance and filling of written Statement.

Hence, you have to appear before the Hon'ble VIIIth Additional District Judge Court, Rangareddy District, At. L.B.Nagar, on 10-08-2023, at 10:30 a.m. by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

//BY ORDER OF THE COURT//
MOKILLA SRINIVAS REDDY,
Advocate,
H.No.7-742, Court Road, Ibrahimpatnam, R.R.District.
Cell:9849112283

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (III ADDITIONAL DISTRICT JUDGE-CUM-FAMILY COURT JUDGE) AT NALGONDA
O.P.No. 324 OF 2021

BETWEEN:
Kudithetti Kanthamma and others. ...CLAIMANTS.
AND
Bhukya Sathish and 2 others. ....RESPONDENTS.
To,
(Respondent No.2)
G.Yugandhar Reddy S/o Gopal Reddy, R/o H.No.2-3-214/2, Chikati Garden, S.D.Road, HYDERABAD-500 081, Telangana.(Owner of Mahindra Xylo Car bearing No.AP-10AR-0467).

Take notice that the above named Claimants filed the above claim for grant of compensation against you and the said case is posted to 24-07-2023 for your appearance.

Therefore, you both are hereby informed to be present on 24-07-2023 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against you in absence.

// BY ORDER OF THE COURT //
R.BHUPAL REDDY
PADAM SEENAIAH
Advocates,Nalgonda.
Cell:9440442482.

Nalgonda,
Dt:16.07.2023.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, C.C.NO. 207 OF 2023

Between :-
Mr.Ejaz Ahmed Khan .....Complainant
AND
Ahmed Constructions rep by Ahmed Wasi Uddin & 2 others Opposite Partes
To
1 Ahmed Constructions rep by Ahmed Wasi Uddin S/o. Ahmed Raziuddin H.No 9-4-51/22, Hakeempet, Tolichowki shaikpet, Hyderabad 500008
2. Fasihuddin S/o Shaik Mohammed H.No. 8-1-34/1/A/2/A Viratnagar, Tolichowki, Shaikpet, Hyderabad 500008
3.Mohammed Aslam Khan S/o Muhammed Akram Khan R/o H. No 9-4-57/A/2 Hakeempet, Tolichowki, Shaikpet, Hyderabad S00008

Please take notice that complaint under section 35 of the consumer Protection Act 2019 against all of you above mentioned vide C.C. No 207 of 2023 is filed before the Honourable District Consumer Dispute Redressal Commission, Nampally Hyderabad and the case is posted for your appearance on dated 01-08-3023 i.e.1st August 2015 if all of you do not appear on this date before the interest of justice

(BY THE ORDER OF THE HON-OURABLE DIST CONSUMER DISPUTE REDRESSAL COMMISSION, HYD)
F.A SULTANA
ADVOCATE
20-3-779, Jalalkulcha, shahgunj, Hyderabad. Phone no 9390303423

IN THE COURT OF XII ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD
A.S.No. 44 OF 2022

Between:
Mr. S. Srinivas .....Appellant
AND
Smt. Shamirpet Sattamma and 4 others .....Respondents
To,
Smt. B. Subhadra W/o. B. Mahesh, Age: 45 years, Occ: Household, R/o. H.No. 3-9, Dhoolpally (V), Medchal District.

Please take notice that the Appellant/ Plaintiff herein has filed the above Appeal against you and other Respondents aggrieved by Judgment and Decree dated 24-06-2022 in O.S.No.226/2009 on the file of the Hon'ble III Senior Civil Judge, City Civil Court, Secunderabad and you have been arrayed as Respondent No.4. Notices taken out against you at the above address remained un-served.

Hence, Honourable court ordered substitute service and posted the above Appeal on 20-07-2023 for your appearance. If you fail to appear in person or through your counsel on the above said date at 10.30. A.M., the matter will be decided as per law in your absence by setting you Ex-parte.

// BY ORDERS OF THE COURT //
WASIM AHMED KHAN
ADVOCATE
11-1-777A, "Aziz Enclave", Chilkalguda, Secunderabad. Mobile : 9246362748

IN THE COURT OF THE HON'BLE II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO.461/2021

Between :-
Sunnam Chandra Mohan .....Plaintiff
AND
Smt. Jhelum alias Sushila Bai and others ....Defendants
To,
1.SRI AVINASH MANSABDAR. C/o Sri Devendra Mansabdar. S/o.Late.Chandrakanth Rao. Aged about 53 years, Occ: Business, R/o H.No: 37-115/6, Sri Colony, R.K.Puram, Neredmet X Road, Hyderabad-TS.
.....Defendant no.8
2.SRI SHAILENDRA KUMAR, C/o Sri Devendra Manadabdar, S/o.Mrs.Sharyu Kumar. Aged about 46 Years, Occ: Business, H.No: 37-115/6, Sri Colony, R.K.Puram. Neredmet X Road, Hyderabad-TS
.....Defendant no.10

NOTICE

Take notice that the suit in O.S.No. 461/2021 on the file of Hon'ble II Addl.Chief Judge, City Civil Court at Hyd. is posted for Your appearance before the Hon'ble Court on **26/07/2023 at 10:30 A.M.**, either in person or through an advocate, failing to appear on the said date and time, the matter will be decided by the Hon'ble Court, in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
YOGESHWAR RAJ SAXENA
ADVOCATE
off. at H.No.18-9-277/278, Chandrayangutta, Hyderabad - 500 005, T.S.
Cell : 9347518203

IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S.No. 269 OF 2023

Betweeen:
Mrs. Nampally Bharathi Rao .....Plaintiffs
AND
1. The Commissioner, GHMC, Circle No. 14, Sultan Bazar, Hyderabad, Lower Tank Bund Road, Basheerbagh, Hyderabad.
2. All Concerned
.....Defendants
To
All Concerend.

NOTICE

Please take notice that the plaintiff has filed the above suit for Declaration to Declare her as Absolute owner in respect of suit schedule property i.e., House bearing Municipal No. 4-4-663 & 664, 4-4-663&664/1, 4-4-663&664/2, and 4-4-663&664/3, Old MCH No.686, (Southern Portion) admeasuring 158.81 Sq.yards out of total extent of land admeasuring 317.62 Sq.yards, consisting house Ground, First and Second Floor, PTIN Nos. 1080404535, 1080412735, 1080412736, & 108012737, situated at Sultan Bazaar, Hyderabad, by virtue of Will dated 10-05-2020 executed by her late husband by name N.N.Satyanarayana Rao. The above suit is posted on **22-08-2023 at 10.30 A.M.**, if any body having any objection please approach before the above Hon'ble Court on the said date either in person or through advocate, failing which the matter will be decided as per law.

/// BY ORDER OF THE HON'BLE COURT ///
E.Ramesh & T.Naresh
Advocates
Counsel for Plaintiff
Office: D.No.1-9-295/13/B/1, Street No.7, Masjid Lane, Vidya Nagar, Hyderabad.
Ph.No.9393493905.

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT CUM III ADDL. DISTRICT JUDGE AT: NALGONDA.
I.A.NO. 321 OF 2022.
IN
O.S.NO.58 OF 2016

Between:
Gangidi Laxmi (since deceased)herL.Rs. G. Venkat Reddy and others.
....Petitioners/plaintiffs.
AND
N. Shekar Reddy (since deceased) his L.Rs.
N. Radha and others.
....Respondents/Respondents
To
1. Nannuri Radha W/o Late Shekar Reddy, Aged: 64 years, Occ: House wife.
2. Nannuri Mallikarjun Reddy S/o Late Shekar Reddy, Aged: 40 years,
3. S. Madhulika W/o S. Narsimha Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 44 years,
4. S. Anuradha W/o S. Prasad Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 42 years.
All are R/o R/o 16-11-741/D/86, Shalivahana Nagar colony, Moosaram bagh, Dilsukhnagr, Hyderabad.

Take notice that the petitioners/plaintiffs have filed a petition vide I.A.No. 321/2022 to condone the delay of 2008 days from 12-10-2016 to 11-04-2022 in filing the petition to set aside the abatement to bring the L.Rs. of deceased Respondent/defendant on record as defendants No. 2 to 6 in the main suit. The said case is posted to 31-07-2023 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through an Advocate before the court on 31-07-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
ADVOCATE: NALGONDA
MOBILE NO. 9440335130

Nalgonda,
Dt.16-07-2023.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO. 518 OF 2023

Between:
1. Syeda Kamal Fatima
2. Mohd. Qutubuddin Farooqi
3. Mohd. Rayeesuddin Farooqi
4. Mohd. Imran Ahmed
.....Plaintiffs
And
1. The Tahsildar of Hayathnagar Mandal
2. All Concerned
.....Defendants
To
All Concerned

COURTNOTICE

Please take notice that the above suit is filed for Declaration that the plaintiffs are the legal heirs of Late Mohd.Farooq Ahmed and the same stands posted to **21-07-2023** for the appearance of All Concerned either in person or through an Advocate in the said Court at 10.30 am. Otherwise, the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
SHAIK MADAR (TS/480/1992),
SHAIK LAIQ PASHA (TS/861/2017), Advocates,
H.No.11-13-131/3/2 Upstairs, Road No.2 Centre, Telephone Colony Main Road, Kothapet, Hyderabad - 500 035.
Cell No. 9849601507.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
O.S.NO. 43 OF 2022

Between:
Sri Nagulapalli @ Marri Shekar Reddy and another ....Plaintiffs
And
Sri Nagulapalli @ Marri Prathap Reddy and 3 others ...Defendants
To,
Sri Kunam Raghava Reddy S/o. K.V.Subba Reddy, Aged about 42 years, Occ: Business, R/o. H.No.6-3-609/105, Flat No.302, Khairtabad, Hyderabad.

Whereas the above named plaintiffs have instituted the above suit against you and 3 others seeking for the relief of partition and separate possessions in respect of the below mentioned schedule of property, as such, you are hereby summoned to appear before this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit On 11th August, 2023 at 10:30am., failing which the said matter will be herd and determined exparte with available evidence on record.

SCHEDULE OF PROPERTY
ITEM No.1

The Agricultural Land in Survey No.239/Θ2, admeasuring Ac.2-38gts., situated at Patighanapur village, Patancheru mandal, Sangareddy district.
Bounded by:-
North : Agriculture land of Raji Reddy.
South: Agriculture land of Ch.Narasimha.
East: Agriculture land of V.Ramachandraiah.
West : Agriculture land of Neibhours.

ITEM No.2

The Agricultural Land in Survey No.239/Θ1, admeasuring Ac.2-00gts., situated at Patighanapur village, Patancheru mandal, Sangareddy district.
Bounded by:-
North : Agriculture land of Raji Reddy.
South: Agriculture land of Ch.Narasimha.
East : Agriculture land of V.Ramachandraiah.
West : Agriculture land of Neibhours.

(BY ORDER OF THE COURT)
M.SATISH B.Com., LL.B.
ADVOCATE
Office: Villa No.17, Dev Prime Villas, Patanch eru, Sangareddy district.
Pin: 502 319. Mob: +91 99480 59716
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT CUM III ADDL. DISTRICT JUDGE AT: NALGONDA.
I.A.NO.322 OF 2022.
IN
O.S.NO. 58 OF 2016

Between:
Gangidi Laxmi (since deceased) her L.Rs.
G. Venkat Reddy and others.
....Petitioners/plaintiffs.
AND
N. Shekar Reddy (since deceased) his L.Rs.
N. Radha and others.
..Respondents/Respondents
To
1. Nannuri Radha W/o Late Shekar Reddy, Aged: 64 years, Occ: House wife.
2. Nannuri Mallikarjun Reddy S/o Late Shekar Reddy, Aged: 40 years,
3. S. Madhulika W/o S. Narsimha Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 44 years,
4. S. Anuradha W/o S. Prasad Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 42 years.
All are R/o R/o 16-11-741/D/86, Shalivahana Nagar colony, Moosaram bagh, Dilsukhnagr, Hyderabad.

Take notice that the petitioners/plaintiffs have filed a petition vide I.A.No. 322/2022 to set aside the abatement to bring the L.Rs. of deceased Respondent/defendant on record as defendants No. 2 to 6 in the main suit. The said case is posted to 31-07-2023 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through an Advocate before the court on 31-07-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
ADVOCATE: NALGONDA
MOBILE NO. 9440335130.

Nalgonda,
Dt. 16-07-2023.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, IBRAHIMPATNAM : RANGAREDDY DISTRICT, AT. IBRAHIMPATNAM
O.S.NO. 1850 OF 2009

Between:
Katravath Shanker (Died) and another ....Plaintiffs
AND
Mandava Achaiah & others ....Defendants
To:
The Defendants No. 48 to 50
1. Syndicate Bank, Nampally Branch, represented by its Manager, P.Sreekanth S/o. Venkata Narayana, aged about 39 years, R/o. Nampally, Hyderabad.
2. Kaluva Prabhudhan Reddy, S/o. Venkat Reddy, aged about 60 years, Occ: Business, R/o. H.No. 3-4-1008/1/301, Barkatpura, Hyderabad.
3. Union Bank of India (Earlier Andhra Bank) Kothapet Branch, Hyderabad.

Please take notice that, the Plaintiffs have filed a suit against you and others for the relief of Cancellation of Sale Deeds and perpetual Injunction, in respect of the suit schedule property, vide O.S.No. 1850/2009, and the same is posted on 24-07-2023 at 10:30 a.m. for your appearance.

Hence, you have to appear before the Hon'ble Additional Senior Civil Judge Court, Ibrahimpatnam, Ranga reddy District, At. Ibrahimpatnam, on 24-07- 2023, at 10.30 a.m. by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

//BY ORDER OF THE COURT//
MOKILLA SRINIVAS REDDY,
Advocate,
H.No.7-742, Court Road, Ibrahimpatnam, R.R.District.
Cell:9849112283

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O. S. No: 406 of 2022

Between:
Pole Yaladri & another .....Plaintiffs
And
Nandavarapu Venkata Satya Gopal & 3 others ..... Defendants
To
1. Sri Nandavarapu Venkata Satya Gopal, S/o. Late Peraiah Panthulu, Aged about 61 years, Occ: Private, Flat No.301, Vijaya Sai Residency, Saleemnagar Colony, Malakpet, Hyderabad - 500036 .
.....Defendant No.1
2) M/s. Akella Efficient Energy Services Pvt. Ltd., Represented by its Managing Director, 2nd Floor, Bhupathi Chambers, Sai Enclave Colony, Habsiguda, Hyderabad - 500017.
.... Defendant No.3

Please take notice that the Plaintiffs have filed the above Suit against You for Declaration of Title and Cancellation of Registered Gift Settlement Deed Document Bearing No. 939/2008, Dated 26-03-2008. Whereas in the said Suit, summons were sent to you through process of Court and through R.P.A.D, but could not be served upon you as the same were returned unserved. Therefore as per Orders of the Honourable Court, this notice is published, the said Suit stands posted on **08-08-2023** for your appearance in the said court at 10.30 A.M. and in case you do not appear either in person or through an Advocate, the said suit will be heard and decided in your absence setting you exparte.

(By Order Of The Court)
Podila Hari Prasad
Goturu Krishna Rao
C. Pavani,
Advocates
Flat No. B-401, Moghal Maskan Apartment, Opp.zp Office, Anandnagar Colony, Kairatabahad, Hyderabad-04
Mobile No. 9441342444

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT CUM III ADDL. DISTRICT JUDGE AT: NALGONDA.
I.A.NO. 323 OF 2022
IN
O.S.NO.58 OF 2016

Between:
Gangidi Laxmi (since deceased) her L.Rs.
G. Venkat Reddy and others.
....Petitioners/plaintiffs.
AND
N. Shekar Reddy (since deceased) his L.Rs.
N. Radha and others.
...Respondents/Respondents
To
1. Nannuri Radha W/o Late Shekar Reddy, Aged: 64 years, Occ: House wife.
2. Nannuri Mallikarjun Reddy S/o Late Shekar Reddy, Aged: 40 years.
3. S. Madhulika W/o S. Narsimha Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 44 years,
4. S. Anuradha W/o S. Prasad Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 42 years.
All are R/o R/o 16-11-741/D/86, Shalivahana Nagar colony, Moosaram bagh, Dilsukhnagr, Hyderabad.

Take notice that the petitioners/plaintiffs have filed a petition vide I.A.No. 323/2022 to bring you as the legal heirs of the deceased Respondent/defendant on record as defendants No. 2 to 6 in the main suit. The said case is posted to 31-07-2023 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through an Advocate before the court on 31-07-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
ADVOCATE: NALGONDA
MOBILE NO. 9440335130.

Nalgonda,
Dt. 16-07-2023.

పండగ వేళ జలమండలి తీరు సరికాదు



వి.శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే బోనాల పండుగ వేళ జలమండలి అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు వి.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జలమండలి డీజీఎం మోహన్‌రాజ్‌ను కలిసి ముషీరాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా రోడ్లపై బస్తీలలో డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందని, దానిని వెంటనే పరిష్కరించాలని కోరారు. జలమండలి డీజీఎం స్పందిస్తూ అవసరమైన చోట హెయిర్ టెక్ మిషన్ల సహాయంతో మురుగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాం నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రేషం మల్లేష్, నాయకులు కల్వ గోపి, సిరిగిరి శ్యామ్ కుమార్, నేత శ్రీనివాస్, రమేష్, కార్తికేయాదవ్, సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

సాయి చంద్ సేవలు మరువలేనివి : ప్రముఖ గాయకుడు యశ్పాల్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సాయి చందు సేవలు మరువలేనివి అని ప్రముఖ గాయాకుడు యశ్పాల్ అన్నారు. శనివారం చాదర్ఘాట్ ఆది హిందూభవన్‌లో ఆది హిందూసోషల్ సర్వీస్ లింగ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సాయిచందు సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రముఖ కవి గాయకులు యశ్పాల్, సిటీ కాలేజీ తెలుగు డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త లింగస్వామి, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ జ్ఞాన ప్రకాష్ లు సాయి చందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి చందు మరణం రాష్ట్రానికి తీరని లోటని, రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఆయన పాటలు ఇప్పటికీ మారు మ్రోగుతూనే ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి అజయ్ గౌతమ్. తెలంగాణ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ జాయింట్ డైరెక్టర్ కాకమాను శశి శ్రీ. ట్రస్టు సభ్యులు. గాయకులు రచయితలు. వివిధ వర్గాలకు చెందిన ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ కోర్సు' ప్రారంభం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



నిజాం కాలేజీలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నూ తనంగా బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ కోర్సును పెట్టనున్నట్లు తెలిపారు. దీని కోసం రిటైలర్స్ అసోసియేషన్, స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కమిషనర్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, తెలంగాణ స్టేట్, నిజాం కాలేజ్, ఉస్మానియా యూనివర్శిటీ మధ్య త్రైపాక్షిక అవగాహన మార్పిడి, ఒప్పందం అమలు చేసినట్లు నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.భీమా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీబీఏ కోర్సులో చేరిన విద్యార్థులు వా రం లో మూడు రోజులు షాపింగ్ మా ల్స్, రిటైల్ మార్కెట్‌లకు వెళ్తారని, మిగిలిన మూడు రోజులు కళా శాలలో తరగతులకు హాజరవుతారన్నారు.రిటైలర్స్ అసోసియేషన్, స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విద్యార్థులకు షాపింగ్ మాల్స్‌లో అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌లను కలిగి ఉండటం, సరైన అవసరాల ఆధారిత పాఠ్యాంశాలను అభివృద్ధి చేయడం, ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లు, గెస్ట్ లెక్చర్‌లను నిర్వహి ంచడం మొదలైన వాటిలో సహా యం చేస్తుందని ఆయ న తెలిపారు. ఈ రకమైన కోర్సులు పూర్తిగా కొత్తవి, నైపు ణ్యంలో భాగంగా ప్రారంభిం చామని అవసరాల ఆధా రితమైనవన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి కరుణా వాకాటి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్- ఛైర్మన్, ప్రొఫెసర్ మ హమూద్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫె సర్ పి.లక్ష్మీ నారాయణ, కాలేజీయేట్ ఎడ్యుకేషన్‌కు చెం దిన డాక్టర్ యాదగిరి, జేడీ డా.చారి, బీబీఏ కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ తిరుపతి, రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని
సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



వెంగళరావునగర్ డివిజన్ స్టేట్‌హోమ్‌లోని శిశివిహార్‌లో పనిచేస్తున్న ఆయాలకు వెంటనే జీతాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ప్రధాన కార్యాలయం గేటు వద్ద సుమారు 100 మంది ఆయాలతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ అధ్యక్షులు కే ఈశ్వరరావు, ఆనరబుల్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.అశోక్, జనరల్ సెక్రటరీ ఎం సుజాత పాల్గొని మాట్లాడుతూ, శివహార్‌లోని ఆయాలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చట్టప్రకారం ఇవ్వాల్సిన క్యాజువల్ లీవులు, పండుగ జాతీయ సెలవులు ఇవ్వడం లేదని, 2022 సంవత్సరం నుంచి ఇవ్వాల్సిన లీవులు కూడా ఇవ్వలేదని, రెండు సంవత్సరాల నుంచి యూనిఫామ్ ఇంత వరకు అందలేయలేదని, ప్రతినెల వేతనాలు 20వ తేదీన తర్వాత ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇస్తున్న బస్సు పాసులు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ లీవ్ పెట్టుకున్న కార్మికులకు ఫార్మ్ 37 ఇవ్వటానికి నిరాకరిస్తున్నారని అధ్యక్షులు ఈశ్వరరావు తెలిపారు. వెంటనే శిశు విహార్‌లోని ఆయాల సమస్యలు పరిష్కరించి, వారికి రావలసిన బకాయిలు ఇవ్వాలని, స్టేట్ హోం జాయింట్ కమిషనర్‌కు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు.

జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- సిటీ బ్యూరో



హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి శని వారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆయనకు స్వాగతం పలికారు. డీఆర్ఓ సూర్యలత, లా ఆఫీసర్ సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహసీల్దార్లు , కలెక్టరేట్ సిబ్బంది కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అనుదీప్ భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్‌గా ఉంటూ బదిలీపై హైదరాబాద్ జిల్లాకు కలెక్టర్‌గా వచ్చారు. అనుదీప్ జిల్లాలలో వివిధ హోదాలలో విధులు నిర్వహించి సమర్ధవంతమైన పరిపాలన కొనసాగించారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా కలెక్టర్ సిబ్బందితో మాట్లాడుతూ అందరూ కష్టపడి పనిచేసి జిల్లాను అన్నిం టిలో ముందుండేలా చూడాలని, లబ్దిదారులకు అన్ని సకా లంలో అందే విధంగా పని చేయాలని చెప్పారు. అంతకు ముందు ' హ్యాండ్ బుక్ ఆఫ్ సాటిస్టిక్స్ 'హైదరాబాద్ జిల్లా - 2022ను వారు ఈ సందర్భంగా విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ సురేందర్, నారాయణదాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రచురణ సంకలనంకు ముఖ్య ప్రణాళిక అధికారి, అతని సిబ్బంది కషిని కలెక్టర్ అభినందించారు.

ఆలయాల వద్ద రోడ్డు మరమ్మతు పనులు పూర్తి

నవతెలంగాణ-ముషీరాబాద్



నేడు బోనాల పండుగను పురస్కరించుకొని రాంనగర్ డివిజన్ పరిధిలోని పలు దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బంది కలగకుండా గుడి పరిసర ప్రాంతాలలో పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేయించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులపాటి మోజెస్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ శ్రవణ్ కుమార్ శ్రీధర్ శర్మ సదానంద తదితరులు పాల్గొన్నారు.

తొలి రెమ్యునరేషన్‌ను ఛారిటీకి అందజేశా

- ఘట్టమనేని సితార

నవతెలంగాణ-బంజారాహిల్స్



వాణిజ్య ప్రకటనలో నటించడంతో వచ్చిన తన తొలి పారితోషి కాన్ని ఛారిటీ కోసం ఖర్చు చేశానని సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతల కూతురు ఘట్టమనేని సితార ఘట్ట మనేని అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో తాను నటించిన పీఎంజే జ్యూవెల్స్ యాడ్ ఆవిష్కరించడంతో పాటు తన పేరు మీద ముద్రించిన లుక్‌బుక్‌ను తల్లి నమ్రతాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మీడియాతో ముచ్చటించారు. తనకు సినిమాలంటే ఇష్టమని సినిమాల్లో నటించేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నానన్నారు. తాను నటించిన తొలి యాడ్ పీఎంజే జ్యువెల్స్ చిత్రాలు, వీడియోలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన న్యూయార్క్ టైమ్ స్వేర్‌పై రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ దృశ్యాలను తన తండ్రి మహేష్‌బాబు ఎన్నోసార్లు చూసి ఎంతో ఎమోషనల్ అయ్యారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్ర మంలో పీఎంజీ జ్యువెల్స్ డిజైనర్ దినేష్, నిమేష్, సీమ, శౌర్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజాన్ని చదవాలి



- అసమానతలు లేని నూతన సమాజాన్ని సాధించుకోవాలి
- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

నవతెలంగాణ-అడిక్‌మెట్

విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని కూడా చదవాలని, అసమానతలు లేని నూతన సమా జాన్ని సాధించుకోవాలి అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలి పారు. శనివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యాల యంలో రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పోటు రంగారావు హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం మోడీ పాలన విద్యార్థులకు పూర్తిగా అర్థం కావా లని, పాలకులు అవలంబిస్తున్న విద్యార్థి, ప్రజావ్యతిరేక విధా నాలను అర్థం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల మేధ స్సులో ప్రశ్నించే తత్వాన్ని, వాస్తవాలని తెలియనివ్వకుండా మూఢత్వంతో కూడిన అబద్ధ పు జ్ఞానాన్ని పెంపొందించే విధంగా బీజేపీ దాని అనుబంధ సంస్థలు ప్రణాళిక బద్ధంగా చేస్తున్నాయన్నారు. దీనిని విద్యార్థులు తప్పకుండ అర్థం చేసుకొని మతోన్మాద, మూఢత్వ బీజేపీ విధానాలను వ్యతిరేకించాలని కోరారు. పీడీఎస్‌యూ జాతీయ నాయకులు ఎస్.నాగేశ్వరావు పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, కార్యదర్శి అజాద్, సంధ్య, నర్సింహారావు, స్వాతి, పృథ్వి, అనిల్, సాయి, అఖిల్, ప్రవీణ్, సురేష్, సుమంత్, హరీష్, అజయ్, నరేష్, నరేందర్, వెంకటేష్, గౌస్, బాలు, శ్రీహ రి,మారుతీ, కుమార్, రాజు, పవిత్ర, సతీష్, నవీన్, దీపిక, రంగవల్లి, తిరుపతి, రాకేష్, సంజీవ పాల్గొన్నారు.

'దేశద్రోహం కేసు అప్రజాస్వామికం'

- మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి
- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మణిపూర్ హింసపై నిజ నిర్ధారణ బృందంలో సభ్యులుగా ఉన్న భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నీరాజా, జాతీయ కార్యదర్శి నిషా సిద్దూ, ప్రముఖ న్యాయవాది దీక్షా ద్వివేదిలపై జూలై 8న మణిపూర్, ఇంపాల్‌లో దేశద్రోహం కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం అని, వెంటనే మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్‌ను బర్తరఫ్ చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయా దేవి డిమాండ్ చేశారు. ఇటీవలే మణిపూర్ సందర్శించిన నిజనిర్ధారణ బృందం సభ్యులులపై మణిపూర్ ప్రభుత్వం దేశద్రోహం కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర సమితి శనివారం ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హింసాత్మకమైన మణిపూర్‌ను నిజ నిర్ధారణ బృందం సందర్శించడం నేరమా అని ప్రశ్నించారు. మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి, ఎఫ్ఐఆర్‌లో ఎలాం టి నిజం లేకుండా స్పష్టంగా ప్రతీకారం తీర్చుకోవడానికి దురుద్దేశపూ రితంగా దేహశద్రోహం కేసు నమోదు చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ హింసకు కారణం బీజేపీ విభజన రాజకీయాలేనని ఆమె దుయ్యబట్టారు. శాంతిని స్థాపించాలని కోరే వారిపై తీవ్రమైన క్రిమినల్ నేరాల కేసులు బనాయించడం అన్యాయం అన్నారు.మణిపూర్ ప్రభుత్వం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నేతలపై పెట్టిన నకిలీ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నండూరి కరుణ కుమారి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రమీద, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నళిని, ఉపాధ్యక్షురాలు షహనా అంజుమ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నీలమ్మ, నేతలు పద్మ, వెంకటమ్మ, అనిత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సేవ్ ఓయూ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ఓయూను కాపాడుకుందాం ప్రభుత్వ విశ్వవిద్యాల యాల నిర్వీర్యానికి వ్యతిరేకంగా పోరాడుదాం అంటూ ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్స్ ఆధ్వర్యంలో సేవ్ ఉస్మానియా యూనివర్సిటీ గోడ పత్రికను యూనివర్సిటీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎదుట శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ఒక వైపు ఫీజులు పెంచుతూ మరొక వైపు ఆదరణ ఉన్న కోర్సులను రద్దు చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న పరిస్థితి ఓయూలో నెలకొని ఉందన్నారు. దానికి నిదర్శనమే ఈమధ్య పీహెచ్డీ కోర్స్ ఫీజును రూ.2వేల నుంచి రూ.1,25,000వేలకు, పీజీ కోర్సు, ఎల్.ఎల్.బీ, ఎల్ఎల్ఎం, ఇంజనీరింగ్, కామర్స్, మేనేజ్మెంట్ టెక్నాలజీ ఫీజులను 1000రెట్లకు పెంచారన్నారు. ఆదరణ ఉన్న ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సును రద్దు అన్నారని, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా ప్రైవేటు యూనివ ర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని పరిశోధక విద్యార్థులు తెలిపారు. ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తుందని విద్యార్థులు తెలియజేశారు. ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఓయూలో, తెలంగాణలో ఉన్న అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడుకోవడానికి విద్యార్థులందరూ పెద్ద ఎత్తున ఉద్యమించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ రిసెర్చ్ స్కాలర్ నెల్లి సత్య ఫిలాసఫీ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్ తెలుగు రీసర్చ్ స్కాలర్స్ బొడ్డుపల్లి అఖిల్, చేవెళ్ల యాదగిరి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్స్ మహేష్, కిరణ్, వివిధ విభాగాలకు చెందిన స్కాలర్స్ గోవర్ధన్, పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

- డైరెక్టర్ డా.వినోద వెంకట్ స్వామి

నవతెలంగాణ-ఓయూ



పర్యావరణ పరిరక్షణకు కృషి సమాజంలో అన్ని వర్గాలు కృషి చేయాలని ఐఎస్ఓ ఇంటర్ డిగ్రీ విద్యా సంస్థల డైరెక్టర్ డా.వినోద వేంకట్ స్వామి అన్నారు. శనివారం ఐఎస్ఓ ఇంటర్ డిగ్రీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో తార్నాకలో పర్యావరణ పరిరక్షణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి వెంట ఉన్న షాపింగ్ మాల్స్, షాప్స్, వాణిజ్య సముదాయాలకు మొ క్కలు పంపిణీ చేశారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలని, ప్రతి విద్యార్థి తన పుట్టినరోజుకు గుర్తుగా ఒక మొక్క నాటాలని సూచించారు. తమ విద్యా సంస్థల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయల సంరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో డీన్ మనోహర్, ప్రిన్సిపాల్ ప్రదీప, వైస్ ప్రిన్సిపాల్స్ దివ్యరాజశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



- మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద.కృష్ణ మాదిగ కోరారు. శనివారం సికింద్రాబాద్ పార్సీగుట్ట కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయిన మాట్లాడుతూ ఆగస్టు రెండో వారంలో ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూపం చూపిస్తామని,వర్గీకరణ చేయకపోతే కిషన్‌రెడ్డి ఇంటి ముట్టడితోనే ఉద్యమం ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ వైఖరి ఏంటో రేవంత్‌రెడ్డి వారి అధిష్టానంతో చెప్పించాలని, కేసీఆర్, జగన్ అఖిలపక్షం కేంద్రం వద్దకు తీసుకెళ్లాలని, చంద్రబాబుకు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని కోరారు. ఆగస్టు రెండో వారంలో మాదిగల శక్తిని బీజేపీకి చూపిస్తామని హెచ్చరించారు. విశ్వరూప మహాసభ ఆగస్ట్ రెండో వారంలో హైదరాబాద్ శివారులో మీటింగ్ దక్షిణాదిలో మాదిగలను సమీకరిస్తామని, నభూతో నభవిష్యత్ అనే విధంగా విశ్వరూప మహాసభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఇంఛార్జి రాజు మాదిగ, దయ్యాల నరసింహారావు, రేణుక, నర్సింగ్, శాంసన్, తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై భార్యను హత్య చేసిన భర్త

నవతెలంగాణ-కంటోన్మెంట్

తాగుడికి బానిసై క్షణిక ఆవేశంతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే న్యూ బోయిన్‌పల్లిలోని నూతన్ కాలనీలో భార్య ఝాన్సీలక్ష్మీ, సత్యనారాయణ భార్య భర్తలు ఒక అపార్టుమెంట్‌లో వాచ్‌మేన్‌గా పని చేస్తూ ని వాసముంటున్నారు. సత్యనారాయణ తాగుడుకు బానిసై డబ్బుల కోసం భార్యపై క్షణిక ఆవేశంలో కత్తితో దాడి చేశాడు. మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్య ఝాన్సీ లక్ష్మితో బంధువుల ఇంటివద్ద గొడవపడి కత్తితో ఝాన్సీ లక్ష్మీ మెడపై దాడి చేయడంతో తీవ్ర రక్త స్రావం కావడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. అడ్డుకున్న మరో మహిళపై కూడా దాడి చేశాడు. దాంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సత్యనారాయణ స్వస్థలం అమలాపురం, గతంలో కూడా హత్యానేరం కింద కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న బోయిన్‌పల్లి పోలీసులు మృతదే హాన్ని పోస్టుమార్టం గాంధీ ఆస్పత్రికి తరలించారు.హత్యానంతరం నిందితుడు పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

మా భూమిని కబ్జాకు ప్రయత్నిస్తున్నారు

- మాకు న్యాయం చేయండి భూమి యజమానుల ఆవేదన

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, త మకు న్యాయం చేయాలని శ్రీరామ్ నగర్‌లోని కొంత మంది భూమి యజమానులు కోరుతున్నారు. శ్రీరామ్ నగర్‌లోని సర్వే నెంబర్ 128/2,128/3ని పి.సత్యనారాయణ రాజు నుండి సయ్యద్ మన్సుర్ అలీ 1972లో కొనుగోలు చేశారని, ఆయన వద్ద లే అవుట్ 5/68లో 4ప్లాట్లు 18,18ఎ,19,19ఎ లను తాము కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్నామని స్థల యజమాని మొహ్సిన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. అక్రమంగా తప్పుడు పత్రాలు తయారు చేసుకుని కరోనా కా లంలో తన స్థలంలోకి కొందరు చొరబడాలని చూశార న్నా రు. తాము కోర్టును ఆశ్ర యించగా కోర్టు తమకు అనుకూ లంగా తీర్పు వచ్చినప్పటికి, వాటిని అమలు చేసే అధికా రులు జాప్యం చేశారన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎస్ఆర్‌నగర్ పోలీసులు బోరబండ పోలీసులు దౌర్జన్యం చేస్తు న్న వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయ లేదనిపైగా తమపై వేధింపులు ఆగట్లేదని భూ యజమా నులు ఆవేదన వెలిబచ్చారు. మా భూమిలోనికి తప్పుడు పత్రాలుతో కోర్టులను, పోలీసు అధికారులను, రెవెన్యూ అధికారులను మోసం చేస్తూ,మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమంగా చొరబడాలని చూస్తున్నారని, ఇప్పటికైనా పోలీసు వారు, రెవెన్యూ వారు మా వద్ద ఉన్న పేపర్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మునావర్, బీవీ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో



జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో పనిచేస్తూ సర్వీసులో ఉండి మరణించిన ముగ్గురు ఉద్యోగుల వార సులకు వారి వారి విద్యార్హతలు బట్టి కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఈ నియామక పత్రాలను ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ వారికి శనివారం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేస్తూ బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.

నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- గుంతలమయంతో వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు
- సీపీఐ తార్నాక డివిజన్ సెక్రెటరీ షేక్ లతీఫ్

నవతెలంగాణ-ఓయూ



నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ తార్నాక డివిజన్ సెక్రెటరీ షేక్ లతీఫ్ మాట్లాడుతూ తార్నాక డివిజన్ పరిధిలోని రవీందర్‌నగర్ బస్తీలోకి వెళ్లవలసిన ప్రధాన రహదారి పూర్తిగా గుంత లమయం కావడంతో రోడ్డు మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు తీవ్రమైన ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారని, అ ప్రాంతం యాక్సిడెంట్ జోన్‌గా మారి చాలామంది ఆస్పత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తిలో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి అఖిల్, మహమ్మద్ అడ్డు ఖాన్, అమర్ మస్తాన్, అబ్బి పాల్గొన్నారు.

'ప్రజలకు సరైన సదుపాయాలు కల్పించాలి



ద్రావిడ దేశం అధ్యక్షులు వంటేరు కృష్ణారావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బడుగు, బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు ప్రజలకు న్యా యంగా రావలసిన అన్ని సదుపాయాలను అందించాలనే దృఢ సంకల్పంతో ద్రావిడ దేశం కృషి చేస్తుందని ద్రావిడ దేశం అధ్యక్షులు వంటేరు కృష్ణారావు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ద్రావిడ దేశం రాష్ట్ర విభా గాన్ని త్వరలో ప్రారంభించనున్నట్టు, దీంతో పాటు దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ శాఖలను విస్తరిం చనున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ ఛైర్మెన్ జస్టిస్ ఈశ్వరయ్య, తమిళనాడు డీఎంకే ఎంపీ పి.విల్సన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి దక్షిణ భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజల హక్కుల కోసం చేయవలసిన ప్రణాళికల గురించి విపులంగా చర్చించి నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ద్రావిడ దేశం శాఖలలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేసుకుని ప్రజా సేవ చేయడానికి వారిని కోరామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కాకతీయ హై స్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

రామ్‌నగర్‌లోని కాకతీయ హైస్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థులు పోతరాజు వేషాలు, విద్యార్థినిలు బోనాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హైస్కూల్స్ జోనల్ హెడ్ రమేష్ చంద్ర, కరస్పాండెంట్ గోక నవీన్, ప్రిన్సిపల్ రామరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రమతో కూడిన సాహిత్యం రావాలి



దాసోజు లలిత... శ్రమలోనే పుట్టింది. శ్రమిస్తూ పెరిగింది. అందుకే తన చుట్టూ కన్నీళ్లు పెడుతున్న శ్రమజీవుల బాధ, ఆవేదనని కసిగా ప్రశ్నిస్తున్నది. తన అక్షరాలతో వివక్షను ఖండిస్తుంది. వాస్తవాలను ప్రపంచానికి చాటి చెబుతున్నది. వృత్తిలకు నెలవైనా గ్రామమంటే ఆమెకు ప్రాణం. అందుకే ఆమె రాసే ప్రతి అక్షరంలో ఊరి మట్టి వాసన మనల్ని అప్యాయంగా పలకరిస్తుంది. శ్రమ జీవి ఉత్పత్తి సాధనాలు ఇనుమ, రాయి, కర్ర ఇవే ఆమె రచనా వస్తువులు. శ్రమ జీవులను గౌరవించే సమాజం కోసం నిత్యం తపిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

నేను పుట్టింది నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెంలో. మా నాన్న పిచ్చయ్యాచారి, కమ్మరి పనిచేసేవారు. అమ్మ జంగమ్మ. నాకు ఓ తమ్ముడు ఉన్నాడు. నాన్న ఎడ్ల బండి చక్రానికి ఇనుప పట్టాలు వేస్తుంటే నేను కమ్ములు కాల్చడానికి పిడకలు పేర్చే దాన్ని. పనిలో నాన్నకు నేను కుడిచేయి. అలాంటి శ్రామిక కుటుంబంలో పుట్టిన నాకు శ్రమ కొత్త కాదు. ఇంటర్ చదివేటపుడు కృష్ణమాచారిని పెండ్లి చేసుకుని కొంతకాలం నల్లగొండలో ఉండి, హైదరాబాద్ వచ్చాను. నా సహచరుడు రచయిత, ఉద్యమ కారుడు. దాంతో మా ఇంట్లో సాహిత్య చర్చలు బాగా జరుగుతుండేవి. పెద్దపెద్ద రచయితలు, ఉద్యమకారులు మా ఇంటికి వస్తుండేవారు. వాళ్ళ చర్చల్లో నేనూ పాల్గొనేదాన్ని. అవి విన్న ప్పుడు మహిళల శ్రమకు సంబంధించిన సాహిత్యం చాలా తక్కువ ఉందనిపించింది. అందులోనూ ఉత్పత్తి కులాల గురించి అసలు ఎక్కడా రికార్డు చేయలేదు. ఆలోటు భర్తీ చేయడానికి నేనే ఎందుకు రాయకూడదు అనే ఆలోచన వచ్చింది. ముందు కవిత్వంతో మొదలుపెట్టాను. తర్వాత స్పందిం చిన ప్రతి విషయాన్ని వ్యాసాలుగా రాసి పత్రికలకు పంపించేదాన్ని.



శ్రమ రికార్డు కాలేదు

నేను పుట్టింది ఉత్పత్తి కులంలో. ఆ శ్రమను నేను చేశాను, అనుభ వించాను కాబట్టే రాయగలిగాను. చాలా మంది కవులు, రచయితలు, మేధావులు చాలా రచనలు చేశారు. కానీ చేతివృత్తుల శ్రమలు రికార్డు కాలేదు. ముందు 'ధాతి' కవిత్వంలో చేతివృత్తుల శ్రమకు సంబంధించిన అర్థాలు, శబ్దాలు, ధ్వనులు, వస్తువులను రికార్డ్ చేశాను. ఇంట్లో మహిళ బానిస పని చేస్తూనే వృత్తి పనుల్లో భాగం అవుతుంది. ఆ మహిళ శ్రమనే 'ధాతి' కవిత్వంలో రాశాను. ఉత్పత్తి కులాల శ్రమ గురించి కొంత వరకు కవిత్వ రూపంలో వచ్చింది. అందుకే నేను కథలు, నవలపై దృష్టి పెట్టాను. నేను చదువుకుంది ఇంటర్ మాత్రమే. అయితే భాషపై పట్టు ఉంది. శ్రమ నుండే భాష పుట్టింది. శ్రమ చేశాను కాబట్టే అలాంటి పట్టు వచ్చిందని నేను నమ్ముతున్నాను. నా దృష్టిలో చేతివృత్తులే పెద్ద యూనివర్సిటీలు, కర్మాగారాలు.

శ్రమ దోపిడిని రికార్డు చేయాలని

ఊళ్ళో ఏ ఉత్పత్తి వస్తువు కావాలన్నా మా దగ్గరకే వచ్చేవారు. మా అమ్మ చాలా శ్రమించేది. మాకు కొంత వ్యవసాయం కూడా ఉంది. కొలిమి తిప్పడం అంటే చాలా ఇష్టం. నాన్నకు నేను చేసే పని అంటే ఇష్టం. పని చేసినందుకు మాకు ధాన్యం ఇచ్చే వాళ్ళు. అది కూడా సరిగా ఇచ్చేవారు కాదు. భూస్వాములు చాలా ఇబ్బంది పెట్టేవారు. ఇవన్నీ చూస్తూ పెరిగాను. ఆ శ్రమ దోపిడిని రికార్డు చేయాలనే రచనలు చేస్తున్నాను.



ఆ ఆశయాలు తీరలేదు

ఏ ఆశయాల కోసమైతే ప్రత్యేక తెలంగాణ పోరాటం చేశామో ఆ ఆశయాలు తీరలేదు. ఎంతో మంది విద్యార్థులు అమరుల య్యారు. నీళ్ళు, నిధులు, నియామకం కోసం పోరాటం జరిగింది. కానీ ఇవేవీ పేద ప్రజలకు అందలేదు. ధరలు పెంచారు. బడులు మూసేస్తున్నారు. మద్యం ఏరులై పారుతుంది. లిక్కర్ తాగి పేదలు చాలా మంది అనారోగ్యాల పాలవుతున్నారు. పేదల శ్రమను దోచు కుంటున్నారు. బాగా తాగండంటూ 24 గంటలు బార్లు తెరిచి పెడుతున్నారు. 20,30 ఏండ్లు నిండక ముందే చాలా మంది మహి ళలు భర్తలను, పిల్లలు తండ్రులను కోల్పోతున్నారు. రాష్ట్రంలోనే కాదు కేంద్ర ప్రభుత్వ విధానాలు కూడా ఇలాగే ఉన్నాయి.

ప్రపంచానికి తెలియాలి

ఇప్పటి వరకు రికార్డ్ చేయబడని సాహిత్యం, ప్రజల నాలుకలపై ఆడే సాహిత్యం, సామెతలు చాలా ఉన్నాయి. అవి జీవితాలను ప్రభావితం చేస్తాయి. అవి రికార్డు చేయాలి. అలాగే వృత్తుల్లో దాగి ఉన్న శ్రమను తెలియజేసే శ్రమతో కూడిన సాహిత్యం రావాలి. నా వంతుగా నేను అలాంటి సాహిత్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. అలాగే మహనీయుల జీవిత చరిత్రలు ప్రపంచానికి తెలియాలి. అప్పుడే యువతలో స్ఫూర్తి నిండుతుంది. అలాగే సమాజ మార్పుకై సాహసాలు చేసిన మహిళలు ఎందరో ఉన్నారు. అక్కమహాదేవి, పోతులూరి ఈశ్వరమ్మ, మొల్ల, ఫాతిమాషేక్, సావిత్రీబాయి, సంగెం లక్ష్మీబాయి, సదాలక్ష్మి, రాజ్యాంగం రాసిన వారిలో చాలా మంది మహిళలు ఉన్నారు. వీరందరి గురించి ప్రపంచానికి తెలియాలి. అలాగే మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా వృత్తులు కూడా ఆధునీకరించబడాలి. ఆదరువులు కల్పించాలి. దీనికి దోహదపడే సాహిత్యం రావాలి.

చేయాల్సింది చాలా ఉంది

మహిళలకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలి. దీనికోసం అన్ని రంగాలకు సంబంధించిన మహిళలు ఏకమై సమానత్వం కోసం పోరాడాలి. అలాగే రాజకీయాల్లో కూడా కీలకపాత్ర పోషించాలి. స్త్రీలకు ఆర్థిక స్వతంత్ర్యం వచ్చినపుడే నిజమైన స్వాతంత్ర్యం అని నా అభిప్రాయం. నేనింకా చాలా రచనలు చేయాలి. నా వంతుగా చేయాల్సిన పని చాలా ఉంది. అన్ని రంగాలలో ఉన్న జాతి, వర్గ, కుల వివక్షలను జయించే పరిపూర్ణమైన మహిళా రాజ్యాల కోసం పని చేయాలని నా కోరిక.


నా పుస్తకాలకన్నా...

మొదటిసారి 2014లో 'బతుకమ్మ' అనే సంకలనం తీసుకొచ్చాను. 2015లో కొలిమిపూలు నవల తెచ్చాను. అలాగే వృత్తి మహిళల చేత రాయించి 'ఉమ్మనీరు' అనే కథల పుస్తకం కూడా తీసుకొచ్చాం. 'తాగలం' అనే నా సొంత కథలతో ఓ పుస్తకం తీసుకొచ్చాను. అలాగే 'దాతి' కవితా సంపుటి కూడా వచ్చింది. ఇంకా వ్యాసాలు చాలా ఉన్నాయి. వీటిని పుస్తకంగా తీసుకురావొచ్చు. అయితే నాకు నా సొంత పుస్తకాలకన్నా ఇతర మహిళలు రాసిన వాటిని సంకలనంగా తీసుకురావడమంటేనే ఇష్టం. అందుకే వాటిపై దృష్టి పెడుతున్నాను.

బహుజన మహిళలకు గుర్తింపు రావాలి

తెలంగాణ వచ్చిన తర్వాత సాహిత్య అకాడమీ ఏర్పాటు చేశారు. అందులో మహిళకు ప్రాధాన్యం లేదు. అవార్డులు, గుర్తింపు విషయంలో తెలంగాణ సాహిత్య కారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అలాగే కేంద్ర సాహిత్య అకాడమీ విషయంలో కూడా మహిళలు పెద్దగా ప్రాధాన్యం లేదు. ప్రస్తుతం ఒక మహిళకు అవకాశం ఇచ్చారు. అయితే పల్లె జీవితాలు తెలిసిన వారి గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. యూనివర్సిటీల్లో తెలుగు డిపార్ట్‌మెంట్లు ఉంటాయి. సెమినార్లు పెడుతున్నారు. డిగ్రీ లేదనే ఒకే కారణంతో నాలాంటి వారిని సెమినార్లకు దూరం చేస్తున్నారు. యూనివర్సిటీలే మమ్మల్ని దూరం పెడుతుంటే ఇక అకాడమీలు ఎందుకు దూరం పెట్టవు. అలాగే ఇక్కడ కేంద్ర ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకిస్తూనే అక్కడ అవార్డులు తీసుకుంటున్నారు. ఇదేంటో నాకు అర్థం కాదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వాళ్ళకు తొత్తులుగా ఉంటున్న వారికి మాత్రమే అవార్డులు ఇస్తున్నారు. గడిల చుట్టూ తిరిగి రాస్తే అది కవిత్వం కాదు. వీటన్నింటిలో మార్పు రావాలి. బహుజన మహిళలకు గుర్తింపు రావాలి.

- సలీమ



కొలిమిపూలు

చేతివృత్తుల సమస్యలపై నేను రాసిన నవల కొలిమిపూలు. మూడు తరాల వెనక నుంచి జరిగిన విషయం ఇది. రాబోయే మూడు తరాల వారికి కూడా ఇదో ఉద్యమ పాఠం. ఇందులో పోరాటంతో పాటు త్యాగం, జీవితం, దీర్ఘకాలికమైన ప్రణాళిక కూడా ఉంది. ఒక మహిళ పాత్ర చుట్టూ తిరిగే కథ అయినా ఇది ఎంతో మందిపై ప్రభావం చూపుతుంది. ఎనిమిది నెలలు ఫీల్డ్ వర్క్ చేసి రాసిన నవల ఇది. ఇబ్రహీంపట్నంలో సరితా, మోహనాచారి అనే రైతు దంపతులు ప్రభుత్వ ఆంక్షలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆ సమయంలో రంగాపురం నుంచి ఇబ్రహీంపట్నం వరకు పాదయాత్ర చేశాము. ఆ మధ్యలో ఏడెనిమిది గ్రామాలు ఉన్నాయి. ఆ ప్రజలతో జరిగిన సంభాషణలు, చూసిన దృశ్యాల ఆధారంగానే ఈ నవల రాశాను. ఉత్పత్తి కులాల జీవితాలు ఇందులో కనిపిస్తాయి.

ఎరుక సాహిత్య వేదిక

అక్షరాలను అడ్డగించవద్దు అనే నినాదంతో ఎరుక సాహిత్య వేదిక ఏర్పాటు చేశాం. ఫాసిజాన్ని ఎదుర్కోవడం కోసం ఎనిమిదేండ్ల కిందట ఇది ఏర్పాటు చేశాం. ప్రముఖ సాహిత్య కారులు దీనికి అండగా నిలబడుతున్నారు. దీని ఆధ్వర్యంలో చేతివృత్తులకు సంబంధించిన ఎన్నో పుస్తకాలను ఆవిష్కరించాం. అలాగే అనేక ఉద్యమాల్లో కూడా పాల్గొన్నాం. యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా, ఇంటర్‌బోర్డ్ తప్పిదంపైన, రైతు ఆత్మహత్యలు, ఆర్టీసీకి భరోసాగా, మల్లన్న సాగర్ ప్రాజెక్ట్‌పై ఇలా ఎన్నో పోరాటాలకు మద్దతు ఇచ్చాము.

ఈయూ పార్లమెంట్ చర్చించింది

న్యూఢిల్లీ : హింసాకాండతో మణిపూర్ అట్టుడుకుతుంటే దానిపై ప్రధాని నరేంద్ర మోడీ ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. 'మణిపూర్ తగలబడిపోతోంది. భారత ఆంతరంగిక వ్యవహారంపై యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ చర్చించింది. కానీ ప్రధాని నోటి వెంట ఒక్క మాట కూడా రావడం లేదు. రఫేల్ విమానం టికెట్‌తో ఆయన బాస్టిల్ డే పెరేడ్‌కు వెళ్లారు' అని రాహుల్ శనివారం ట్వీట్ చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం మోడీ ఫ్రాన్స్ వెళ్లిన విషయం తెలిసిందే. అక్కడ గౌరవ అతిథిగా బాస్టిల్ డే పెరేడ్‌కు హాజరయ్యారు. ఈ విషయాన్ని రాహుల్ తన ట్వీట్‌లో ప్రస్తావించారు. కాగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. మణిపూర్ సమస్యను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 'మనం చంద్రుని పైకి వెళ్లగలం. కానీ స్వదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించడానికి ఇష్టపడడం లేదు' అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ మణిపూర్ గురించి మాట్లాడండి

న్యూఢిల్లీ : మణిపూర్‌లో జరుగుతున్న హింసపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మౌనం దాల్చడాన్ని ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ప్రశ్నించాయి. ఈ మేరకు "మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ మణిపూర్ గురించి మాట్లాడండి" అంటూ కోటి ఈ-మెయిల్స్, పోస్టు కార్డులు పంపించేందుకు సిద్ధమయ్యాయి. 15 నుంచి 25 వరకు కోటి ఈ-మెయిల్స్, పోస్టు కార్డులు పంపించాలని ఆయా సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు శనివారం నాడు ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి. సాను, ఎఎ రహీం, వయూక్ బిస్వాస్, హిమఘ్నరాజ్ భట్టాచార్య సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఇకనైనా 'ప్రధానమంత్రి మాట్లాడతారా?" అని ప్రకటనలో ప్రశ్నించారు. "మణిపూర్‌లో అశాంతి నెలకొని రెండు నెలలు దాటింది. పదే పదే ఫిర్యాదులు చేసినప్పటికీ, ఈ కీలకమైన అంశంపై మన ప్రియమైన ప్రధాని మౌనంగా ఉన్నారు' అని పేర్కొన్నారు. తమ ప్రచారంలో పాల్గొని, మణిపూర్‌లో పరిస్థితిని పరిష్కరించడానికి ప్రధానిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ముందుకు రావాలని వ్యక్తులు, సంస్థలు, ప్రజాస్వామ్య పౌర సంఘాలకు విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌కు సంఘీభావంగా నిలుద్దామంటూ పేర్కొన్నారు.

ఏమరపాటొద్దు..ఎక్కడా వెనక్కి తగ్గొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ వరస ప్రకటనలు, ట్వీట్లతో కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తే.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ జంక్షన్‌లో ఏకంగా రాస్తారోకోకు దిగారు. ఆ పరంపరలో జిల్లాల్లో సైతం మంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాసగౌడ్‌తోపాటు మరికొందరు నిరసనలతో హోరెత్తించారు. ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మెన్లు సైతం అదే బాటలో తమకు అప్పగించిన పనులను పూర్తి చేశారు. ఆ తర్వాత మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డితోపాటు దాసోజు శ్రావణ్‌లాంటి నాయకులు సైతం మీడియా సమావేశాలను నిర్వహిస్తూ వచ్చారు. మరోవైపు రేవంత్ వ్యాఖ్యలపై తొలుత ఈనెల 11, 12 తేదీల్లో నిరసనలకు పిలుపునిచ్చి అమలు చేసిన బీఆర్ఎస్.. తాజాగా గ్రామాల్లోని రైతు వేదికల వద్ద సోమవారం నుంచి పది రోజులపాటు చర్చా వేదికలు నిర్వహించాలంటూ సూచించటం గమనార్హం. కొద్ది రోజుల క్రితం ప్రధాని మోడీ పర్యటనకు వచ్చిన సందర్భంలో కూడా మంత్రి కేటీఆర్‌తోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు విభజన హామీల అమల్లో వైఫల్యాలపై, బీజేపీ విధానాలపై విమర్శలతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ బాస్ ఆదేశాల్లో భాగంగానే నేతలందరూ కాంగ్రెస్, బీజేపీలపై ఈ రకమైన ఎదురుదాడి చేస్తున్నారని తెలుస్తోంది. కర్నాటక ఫలితాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతున్నదనే చర్చ కొనసాగుతుండటం, అధికారంలోకి రాలేకపోయినా నడ్డా, మోడీలను రప్పించటం ద్వారా హడావుడి చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుండటం తదితర పరిణామాల నేపథ్యంలోనే కేసీఆర్ ఈ రకమైన వ్యూహాన్ని రచించారని బీఆర్ఎస్‌కు చెందిన ఓ సీనియర్ నేత తెలిపారు. 'శాసనసభ ఎన్నికల దాకా ఈ ఎదురుదాడిని రోజూ కొనసాగించాల్సిందేనంటూ సారు చెప్పారు...' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పుడు నేతలంతా అదే పనిలో పడటం గమనార్హం.

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంపు

(మొదటిపేజీ తరువాయి)

చోటు చేసుకున్న అభ్యసన సంక్షోభాన్ని నివారించి తరగతి వారీగా బాషా, గణితాల సామర్థ్యాలను సాధించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు ఈ ఏడాది ప్రత్యేకంగా వార్షిక ప్రణాళికను విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఉన్న కనీస సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా రాష్ట్రస్థాయి అచీవ్‌మెంట్ సర్వే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ సర్వే ఫలితాల ఆధారంగా భవిష్యత్‌లో చర్యలు చేపడతామని వివరించారు.

పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు చర్యలు చేపట్టాలి

పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. పరీక్షలు సమీపించిన తర్వాత తొందర పడటం కంటే, ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని కోరారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు. రూ.కోటి కన్నా ఎక్కువ వ్యయమయ్యే పనులను పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ)లకు అప్పగించి పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు. పలు జిల్లాల్లో విద్యార్థులకు యూనిఫారాలు ఇంకా అందలేదన్న ఫిర్యాదులు వస్తున్నాయనీ, మరో వారం రోజుల్లోగా అందజేయకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల గోడు

(మొదటిపేజీ తరువాయి)

కార్మికులు వంటావార్పు చేసుకున్నారు. బాసరలో ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని కార్మికులు కలిసి వినతిపత్రం అందజేశారు. కెరమెరిలో జీపీ కార్మికుల ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు.

వికారాబాద్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు సీపీఐ(ఎం), కేవీపీఎస్, సీఐటీయూ, రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు మద్దతు తెలిపారు. కార్మికులతో కలిసి మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. బొంరాస్‌పేట, దుద్యాల, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల కార్మికులు తరలివచ్చారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజాద్, కొడంగల్ మాజీ సర్పంచ్ రమేష్‌బాబుకు మెమోరండం అందించారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో చేపట్టిన దీక్షలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు పాల్గొని మాట్లాడారు. కందుకూర్ మండల కేంద్రంలో జీపీ కార్మికులు వంటావార్పు చేసి నిరసన తెలిపారు.

మోదానీ నుంచి దేశాన్ని కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

మోడీ ప్రభుత్వం సహించలేకపోతున్నదని విమర్శించారు. చార్‌ధామ్ యాత్ర పేరుతో సహజ వనరులు, పర్యావరణాన్ని పూర్తిగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారనీ, దాని పర్యవసానంగానే ఇప్పుడు ఉత్తరాఖండ్‌లో వరదలు, విధ్వంసాన్ని చూస్తున్నా మని ఉదహరించారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి, ఓట్లను రాబట్టుకొనే దుర్మార్గ రాజకీయం నడుస్తున్నదనీ, దీన్ని కచ్చితంగా అడ్డుకోవల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ కూడా సకాలంలో న్యాయాన్ని అందించలేకపోతున్నదన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే సామాన్య, పేద ప్రజలే తీవ్రంగా నష్టపోతున్నారనీ, దీనికి కోర్టు తీర్పుల జాప్యం కూడా కారణమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల్ని పట్టించుకోకుండా దేశంలోని కరెన్సీ నోట్లపై వినాయకుడి ఫోటోలు ముద్రించాలా... శ్రీకృష్ణుడి ఫోటోలు ముద్రించాలా... అనే చర్చను జనంలో పెడుతున్నారనీ, ఇంతకంటే తిరోగమనం ఏమున్నదని అన్నారు. దేశంలో రోజుకు రెండువేల మంది రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారనీ, జీఎస్టీ దెబ్బకు చిరు వ్యాపారులు బిత్తరపోతున్నారని అన్నారు. కేంద్రంలోని పాలకులు దేశాన్ని ఎటు తీసుకెళ్తున్నారని ప్రశ్నించారు. ఒడిశాకు చెందిన ప్రముఖ పర్యావరణ వేత్త ప్రఫుల్ల సమాంతర మాట్లాడుతూ ఇప్పటి ప్రజా ప్రతినిధులు పార్టీలు మారడాన్ని తప్పుగా భావించట్లేదనీ, జనం గోసకంటే వ్యక్తిగత స్వార్థాలు రాజకీయాల్లో పెరిగిపోయాయని అన్నారు. కేంద్రంలో జనతా ప్రభుత్వ హయాంలో క్లాస్‌లెస్ రైలును ప్రవేశపెట్టిన ఘనత సోషలిస్టులదేనని తెలిపారు. దేశం రాజకీయ విలువలను కోల్పోతున్నదనీ, అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్నదని చెప్పారు. 2024లో ఫాసిజాన్ని నియంత్రిస్తూ తీర్పు వస్తే, అదే మధు లిమాయే, మధు దండావతేలకు అసలైన నివాళి అని అన్నారు. కార్యక్రమానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి బీ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. న్యాయవాది రఘుకుమార్ పుస్తకపరిచయం చేశారు. మాజీ ఎమ్మెల్సీ కే యాదవరెడ్డి, సమాజ్‌వాదీ పార్టీ మాజీ ఎమ్మెల్యే సునీలం, రామనోహర్ లోహియా సమతాన్యాస్ మేనేజింగ్ ట్రస్టీ అక్షయ్ ఎస్ పిట్టి తదితరులు మాట్లాడారు.

కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్తు రద్దే

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే ఉచిత విద్యుత్తు రద్దు చేస్తుందన్న మాటను ప్రజాబాహుళ్యంలోకి మరింతగా తీసుకువెళ్లేందుకు, 'బీఆర్ఎస్ పార్టీ మూడు పంటలు కావాలా?, కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు కావాలా' అనే నినాదంతో కదం తొక్కాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ కుట్రల గురించి ప్రతి గ్రామంలో, ప్రతి రైతు ఇంట్లో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతన్నల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువచ్చేందుకు రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని తెలిపారు. రైతుల పట్ల వ్యవసాయ రంగం పట్ల గుడ్డి వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్తు అనుచితమంటూ మాట్లాడిందన్నారు. 2001లో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు వ్యాఖ్యలను ప్రస్తావించిన కేటీఆర్, ఈరోజు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబు శిష్యుడే అని, అందుకే రైతు, వ్యవసాయ వ్యతిరేక ఆలోచన విధానంతోనే ఉచిత విద్యుత్తుపైన అడ్డగోలుగా మాట్లాడారని వివరించారు. అందుకే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలుగు కాంగ్రెస్, చంద్రబాబు కాంగ్రెస్ అన్న విషయాన్ని ప్రజలకు తెలియచెప్పాలని సూచించారు.

రేవంత్ వ్యాఖ్యలు రైతాంగ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, అందుకే తెలంగాణ రైతన్నలు కాంగ్రెస్‌కు పెద్ద ఎత్తున వ్యతిరేకంగా స్పందించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ పార్టీ కుట్రల గురించి ఈనెల 17 నుంచి పది రోజులపాటు రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల వద్ద రైతు సమావేశాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. ప్రతి రైతు వేదిక వద్ద కనీసం వెయ్యి మంది రైతులకు తగ్గకుండా ఈ సమావేశాన్ని నిర్వహించాలని, ఈ సమావేశ నిర్వహణ బాధ్యతను స్వయంగా పార్టీ ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానాలు చేయాలన్నారు. ఒక ఎకరానికి ఒక గంట విద్యుత్ సరిపోతుందంటూ, 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగాన్ని అవమానించడమేనని, అందుకే కాంగ్రెస్ పార్టీ వెంటనే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ సమావేశాల్లో తీర్మానం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా సమావేశాల్లో కాంగ్రెస్ పాలనలో ఉన్న కరెంటు కష్టాలను, భారత రాష్ట్ర సమితి పాలనలో అందుతున్న కరెంటు పరిస్థితులను రైతులకు వివరించాలన్నారు.

ఆ మసీదులో నమాజ్ చేయకూడదట!

ముంబయి : అది ఉత్తర మహారాష్ట్రలోని 800 సంవత్సరాల నాటి పురాతన జుమ్మా మసీదు. జలగావ్ జిల్లాలోని ఎరండల్ తాలూకాకు చెందిన ముస్లిం మైనారిటీలు ప్రతి రోజూ ఆ మసీదుకు వచ్చి ఐదుసార్లు ప్రార్థనలు చేస్తారు. అయితే ఇప్పుడు ఆ కార్యక్రమం ఆగిపోయింది. మసీదులో ప్రార్థనలు చేయరాదంటూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన తాత్కాలిక ఆదేశాలే దీనికి కారణం. కరడుకట్టిన మతోన్మాద హిందూ సంస్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ కలెక్టర్ దొరవారు ఈ ఆకస్మిక నిర్ణయం తీసుకున్నారు. మసీదు ప్రాంగణంలో ప్రార్థనలు చేయకుండా అక్కడ 144వ సెక్షన్ కూడా విధించి, పోలీసులను మోహరించారు. మసీదును స్వాధీనం చేసుకోవాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. ఈ మసీదు 'వివాదం'లో ఉన్నదని సాకు చూపారు. కాగా కలెక్టర్ ఆదేశాలను జుమా మసీదు ట్రస్ట్ సభ్యుడు అస్లాం బాంబే హైకోర్ట్ ఔరంగాబాద్ బెంచ్‌లో సవాలు చేశారు. కలెక్టర్ ఇచ్చిన అసాధారణ ఆదేశాలు మతపరమైన విద్వేషాలకు కారణమవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వివాదం ఎందుకు?

శతాబ్దాల కాలం నాటి మసీదు ఒక్కసారిగా వివాద స్థలం ఎందుకైంది? ఊరూ పేరూ లేని పాండవ్‌వాడ సంఘర్ష్ సమితి అనే మతోన్మాద సంస్థ ఇచ్చిన ఫిర్యాదే దీనికి కారణం. ఈ సంస్థకు చెందిన ప్రసాద్ మధుసూదన్ దండావతే అనే వ్యక్తి మేలో జలగావ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఆయన ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సంస్థలలో కూడా సభ్యుడే. హిందూ ప్రార్థనా స్థలాన్ని కూల్చి మసీదును నిర్మించారని ఆయన ఆరోపణ. దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జమా మసీదు ట్రస్ట్ చట్టవిరుద్ధంగా ఆ స్థలాన్ని ఆక్రమించిందని కూడా దండావతే ఆరోపించారు.

మసీదు ట్రస్ట్, వక్ఫ్ ఏమన్నాయి?

అయితే ఈ విషయాలేమీ తమకు తెలియవని మసీదు ట్రస్ట్ తెలిపింది. కలెక్టర్ కూడా విచారణ జరిపారని, అయితే తమ వాదనలు వినిపించేందుకు తగినంత సమయం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసింది.

రెగ్యులరైజ్‌పై సీఎం హామీని నిలబెట్టుకోవాలి

- యూనివర్సిటీస్ కాంట్రాక్టు అధ్యాపకుల డిమాండ్
- ఉన్నత విద్యామండలి ముట్టడి
- పలువురు అరెస్ట్

నవతెలంగాణ-ఓయూ

తమ సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనివర్సిటీల కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల నుంచి తరలివచ్చిన కాంట్రాక్ట్ అధ్యాపకులు కౌన్సిల్ ఆఫీసులోకి దూసుకెళ్లి తమను రెగ్యులర్ చేసే వరకు కదిలేది లేదని అక్కడే బైటాయించి నినదించారు. సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని జైల్, డీఎల్, పీఎల్‌లను రెగ్యులర్ చేసినట్టుగా యూనివర్సిటీ అధ్యాపకులను కూడా చేయాలని కోరారు. పోలీసులు వారిని అరెస్టు నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ.. ఈ అక్రమ అరెస్టులు ఖండిస్తున్నామన్నారు. అనేక సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకుండా విస్మరించడం బాధాకరమన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికైనా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. జేఏసీ స్టేట్ చైర్మెన్ డా.వేల్పుల కుమార్, ఓయూ జేఏసీ చైర్మెన్ డా. ఈ. ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.వెంకటేశం, జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్రారాజు, ఓయూ కన్వీనర్ స్రవంతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణయ్య అరెస్టయిన వారిలో ఉన్నారు.







బోనాల ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

నేడే హైదరాబాద్ బోనాల జాతర

● అంబర్‌పేట మహంకాళి ఆలయంలో అన్ని ఏర్పాట్లు

నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. ఆషాఢమాస జాతరలో భాగంగా ఈ ఆదివారం సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో బోనాల జాతర జరగనుంది. అలాగే సోమవారం రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు.



అంబర్‌పేట మహంకాళి దేవాలయం చరిత్ర

జంటనగరాలలో బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకొనే దేవాలయాలలో అంబర్‌పేట్ మహంకాళి దేవాలయం ప్రముఖ స్థానాన్ని సంతరించుకొన్నది. అటువంటి అంబర్‌పేట్ మహంకాళి దేవాలయానికి ఏడు దశాబ్దాల చరిత్ర కలిగి ఉన్నది. 1948వ సంవత్సర ప్రాంతంలో ప్రజలు కలరా, ప్లేగ్ను వ్యాధి మొదలగు అనేక రకాల అంటువాధ్యులతో మృత్యువాత పడుచుండటంతో అమ్మవారికి బోనాల జాతర ద్వారా వాధ్యులు నయమౌతాయని భావించి, అమ్మవారికి బోనాలు జాతర నిర్వహించడానికి గ్రామపెద్దలు పూనుకున్నారు. అప్పటి గ్రామ పాలన వ్యవస్థ అంబర్‌పేట దేవస్థాన సేవాసమతి అను సంస్థను స్థాపించి 1950వ సంవత్సరంలో అంబర్‌పేట గ్రామం నడిబడ్డున మహంకాళి దేవాలయ నిర్మాణాన్ని చేపట్టింది. అమ్మవారి పంచలోహ విగ్రహం సింహవాహిని (అమ్మవారి సింహ వాహనం తల ఎడమవైపునకు ఉండడం ప్రత్యేకత) ఖడ్గధారిపై రక్తపాత్ర చేత ధరించి ధర్మ సంరక్షణార్థం అవతరిస్తానంటూ ప్రతిజ్ఞ చేస్తున్న రీతిలో అమ్మవారి విగ్రహం సర్వాంగ్న సుందరంగా తీర్చిదిద్ది... పాదరసముతో యంత్ర ప్రతిష్ఠాపనచేసి విగ్రహాన్ని 1953 సెప్టెంబర్ 3వ తేదీన ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా 70 సంవత్సరాలుగా బోనాలు ఉత్సవాలు అత్యంత వైభవంగా నేటికీ కొనసాగ్నుతున్నాయి.

2004వ సంవత్సరంలో అంబర్‌పేట్ దేవస్థాన సేవాసమితి అధ్యక్షులు కుచ్చలకంటి దుర్గాప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి పంజాల గిరిధర్ గౌడ్ ఆధ్వర్యంలో భవ్యమైన ఆలయాన్ని పునః నిర్మించడం జరిగింది. అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారిని దర్శించనిదే అంబర్‌పేట్ పరిసర ప్రాంతాలలో ప్రతి ఇంటిలోనూ ఏ శుభకార్యము ప్రారంభము కాదు. భక్తులకు అమ్మవారిపై ఉన్న నమ్మకానికిదే ప్రత్యేక నిదర్శనం.

ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రి శ్రీనివాస్ యాదవ్, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి, మాజీ గవర్నర్‌లు రోశయ్య, వి. రామారావు, మాజీ కేంద్రమంత్రులు ఎ. నరేంద్ర, తదితరులు ప్రముఖులు వివిధ సందర్భాలలో సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

White fibres are made up of:

Srinivas Arla
M.Sc,B.Ed
ZOOLOGY Lecturer
9492195725



1. Study of tissues is called:
(A) Anatomy (B) Cytology (C) Morphology (D) Histology

2. Term "Histology" to separate branch for study of tissues as given by:
(A) None of these (B) Mayer (1819)
(C) Marcello Malpighi (1628 - 1694) (D) Bichat (1771 - 1802)

3. Term "Epithelia" was introduced by:
(A) Bichat (B) Mayer
(C) Marcello Malpighi (D) Ruysch

4. Who coined the term protoplasm?
(A) Purkinja (B) Dujardin (C) None of these (D) Von Mohl

5. Exchange of materials between blood and tisue cells occurs through:
(A) Tissue fluid (B) Plasma (C) Lymph (D) Water

6. Mast cells are present in:
(A) Muscular tissue (B) Areolar tissue
(C) Epithelial tissue (D) Nervous tissue

7. Stratified epithelium is found in:
(A) Liver (B) Trachea (C) Stomach (D) Skin

8. Epithelium by origin is:
(A) All of these (B) Endodermal (C) Ectodermal (D) Mesodermal

9. Cuboidal epithelium is found in:
(A) Sweat gland (B) Gonads
(C) Uriniferous tubules (D) All of these

10. Transitional epithelium is:
(A) Adapted for none of these functions
(B) Adapted for distension of the organ where it is present
(C) Adapted for ultrafiltration
(D) Adapted for providing strength

11. Lumen of stomach and intestine has:
(A) Squamous epithelium (B) Columnar epithelium
(C) Specialized epithelium (D) Cuboidal epithelium

12. Mixed glands which release both serous and mucous secretions are represented in our body by:
(A) None of these (B) Submandibular salivary glands
(C) Both of these (D) Most gastric glands

13. Which of the following glands are apocrine in nature:
(A) Intestinal glands (B) Mammary glands
(C) Goblet cells (D) Sebaceous glands

14. Secretory units are rounded in:
(A) Tubular glands (B) Acinus glands
(C) Alveolar glands (D) None of these

15. Connective tissue in our body constitutes:
(A) 50% of body mass (B) 30% of body mass
(C) 60% of body mass (D) 80% of body mass

16. Aging in our body is associated with deterioration in our:
(A) None of these (B) Connective tissue
(C) Epithelia (D) Bones

17. Muscular tissues are more active than others, which organelles are expected to be more numerous in the cells of this tissue:
(A) Centriole
(B) Mitochondria
(C) Nuclei (D) Nucleoli

18. Mast cells areolar tissue secretel:
(A) Serotonin (B) All of these (C) Haparin (D) Histamine

19. One of the following substances acts as a vasoconstrictor to arrest bleeding and also to increase blood pressure is:
(A) Serotonin (B) None of these
(C) Histamine (D) Heparin

20. Which of the following cells of areolar tissue form antibodies:
(A) Mast cells (B) Fibrocytes
(C) Plasma cells (D) Macrophages

21. White fibres are made up of:
(A) None of these (B) Elastin (C) Reticulin (D) Collagen

22. Excessive stretching of ligaments results in:
(A) None of these (B) Sprue (C) Fracture (D) Sprain

23. Wharton's jelly is made up of:
(A) Reticular connective tissue (B) Mucous connective tissue
(C) Adipose connective tissue (D) None of these

24. Cells of squamous epithelium are:
(A) Flat and tile-like (B) Tall with elongated nuclei
(C) Cube-like (D) Columnar or cuboidal

25. Chondrin is found in the matrix of:
(A) Nerve fibre (B) Bone (C) Cartilage (D) Muscle

26. Ligaments join:
(A) Bones to muscles (B) Bones to bones
(C) Muscles to cartilages (D) Muscles to muscles

27. Ear pinnae, epiglottis and bronchiolar cartilages are:
(A) Fibro (B) Hyaline (C) None of these (D) Yellow elastic

28. Mammalian bones differ with those of frog in having:
(A) Haversian canals (B) Ependymal cells
(C) Chondroytes (D) None of these

29. Haversian canals during life may contain:
(A) A vein, an artery, a nerve and some bone cells
(B) Only an artery, vein and nerve
(C) Only an artery and a vein
(D) Only a lymphatic vessel and some bone cells

30. Which of the following minerals is maximum in the bone:
(A) Calcium sulphate
(B) Calcium chloride
(C) Calcium carbonate
(D) Calcium phosphate

Answers

1.D	2.B	3.D	16.B	17.B	18.B
4.C	5.D	6.B	19.A	20.C	21.D
7.D	8.D	9.D	22.D	23.B	24.A
10.B	11.B	12.C	25.C	26.B	27.A
13.B	14.B	15.B	28.A	29.C	30.D

కరెంట్ అఫైర్స్

- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545



1. **అరుదైన చేప:** ఇటీవల శాస్త్రవేత్తలు జపాన్‌కు దక్షిణంగా వున్న ఇజు - ఒగాసవారా ట్రెంచ్‌లోని లోతైన ప్రాంతంలో హడల్ జోన్ (చీకటి ప్రాంతం) లో ఒక అరుదైన చేపను గుర్తించారు. వెస్టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం, టోక్యో వర్శిటీ ఆఫ్ మెరైన్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తల బృందం పరిశోధనలో భాగంగా గుర్తించారు. అత్యంత లోతైన ప్రాంతం సముద్ర ఉపరితలానికి సుమారు 5 మైళ్ల లోతు (27,349 అడుగులు) 800 - 1000 రెట్ల అధిక పీడనంలో ఈ చేప జీవించగలగడం అరుదైన విషయంగా రికార్డులకెక్కింది. దీనికి 'నత్త చేప'గా శాస్త్రవేత్తలు నామకరణం చేశారు. దీనికి చీకటిలో వెలుతురు వెదజల్లే లక్షణం కూడా వున్నట్లు గుర్తించారు.



2. **డిపెండింగ్ ఛాంపియన్** భారత పురుషుల కబడ్డీ జట్టు ఆసియా ఛాంపియన్ షిప్ టైటిల్‌ను నిలబెట్టుకొంది. ఫైనల్‌లో భారత్ 42 - 32 తో ఇరాన్ పై ఘన విజయం సాధించింది. భారత్‌కు ఇది 8వ ఆసియా టైటిల్ కావడం విశేషం.

3. **తుషార్ మెహతా కొనసాగింపు :** సీనియర్ న్యాయవాది తుషార్ మెహతా భారత సొలిసిటర్ జనరల్‌గా మళ్లీ నియమితులయ్యారు. 2018 లో మొదటిసారిగా సొలిసిటర్ జనరల్‌గా నియమితులైన తుషార్ మెహతా పదవీ కాలాన్ని ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పొడిగించింది. తాజాగా 3వ సారి మరో మూడేళ్ల ఆయన్ను నియమిస్తూ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనతో పాటు సుప్రీం కోర్టు 6 అదనపు సొలిటర్ జనరల్ ను మూడేళ్ల కాలానికి పునర్నియమించింది. వీరు విక్రమ్ జీత్ బెనర్జీ, కె.ఎం. నటరాజ్, ఒల్బీర్ సింగ్, ఎస్.వి. రాజు, ఎన్.వెంకటరామన్, ఐశ్వర్య బాట.


4. **అత్యంత ఖరీదైన చిత్రం : లేడీ విత్ ఎ ఫ్యాన్.** ఆస్ట్రియా కళాకారుడు గుస్తావ్ క్లిమ్ట్ గీసిన లేడీ విత్ ఎ ఫ్యాన్ చిత్రం లండన్‌లోని సోత్ బీ లో ఇటీవల జరిగిన వేలంలో రూ.8854 కోట్లు పలికింది. యూరప్‌లో ఇప్పటి వరకు అమ్ముడైన అత్యంత ఖరీదైన చిత్రంగా రికార్డులకెక్కింది.



5. **భారత్ చర్యలకు ప్రశంసలు :** చిన్న పిల్లలు సాయుధ పోరాటాల వైపు వెళ్లకుండా కట్టడి చేసినందుకు గాను ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ వార్షిక నివేదిక నుంచి భారత్ పేరును తొలగించినట్లు యూ.ఎన్. సెక్రటరీ జనరల్ అంటొనియో గుటెరస్ తెలిపారు. సాయుధ ఘర్షణల ప్రభావం పడకుండా చిన్నారులు మెరుగైన సంరక్షణ కోసం భారత్ తీసుకున్న చర్యలను గుటెరస్ ప్రశంసించారు. 2010 నుంచి భారత్ పేరు ఈ నివేదికలో వుంటూ వచ్చింది. బాలల హక్కుల పరిరక్షణకు కశ్మీర్‌లో ఒక మిషన్‌ను ఏర్పాటు చేయడంపై గుటెరస్ హర్షం వ్యక్తం చేశారు. బాలల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలతో చత్తీస్‌గఢ్, అసోం, జార్ఖండ్, ఒడిశా, జమ్ము కాశ్మీర్ లలో బాలల సంరక్షణ మెరుగుపడిందని ఈ నివేదికలో వెల్లడించింది.

6. **ఫ్రాన్స్‌లో జనాగ్రహం :** పారిస్‌కు సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ అతిక్రమించినందుకు, కారు ఆపమన్నప్పుడు ఆపనందుకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని నేరానికి 17 ఏళ్ల నల్లజాతి టీనేజర్‌ను ఓ పోలీస్ అతి సమీపం నుంచి తుపాకీ తో కాల్చి చంపిన వీడియో ప్రజాగ్రహం పెల్లుబికేలా చేసింది. పాశవిక చర్యకు పాల్పడిన ఆ పోలీస్‌పై చర్య తీసుకోకపోవడంతో యువత వీధుల్లోకి వచ్చి కార్లు తగులబెట్టి, స్కూళ్లు, ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్ల పై దాడి చేసి, లూటీ చేసే పరిస్థితి తెచ్చింది. శాంతిభద్రతల పునరుద్ధారణకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ వేలాది భద్రతా సిబ్బందిని బరిలోకి దించడం జరిగింది.

7. **నెల్లూరు జాతి ఆవు 35 కోట్లు :** నెల్లూరు జాతికి చెందిన తెల్ల ఆవు బ్రెజిల్‌లో ఇటీవల జరిగిన వేలంలో 35.30 కోట్లు పలికి ప్రపంచంలో అత్యంత ఖరీదైన ఆవుగా రికార్డులకెక్కింది. 'వియాటినా - 19 ఎఫ్ 4 మారా ఇమ్‌విస్' అనే నాలుగున్నర ఏళ్ల ఆవు 3వ వంతు యాజమాన్య హక్కు రూ.11.82 కోట్లకు అమ్ముడుపోయింది. గతేడాది ఈ ఆవు సగం యాజమాన్య హక్కు రూ.6.5 కోట్లు పలకడం అప్పట్లో రికార్డు సృష్టించగా ఇప్పుడు ఆ రికార్డు బద్దలైంది. మొత్తం మీద ఈ ఆవు విలువ 35.30 కోట్ల రూపాయలు పలికింది. బ్రెజిల్‌లో 16.70 కోట్ల నెల్లూరు జాతి ఆవులు వున్నాయి. మొత్తం ఆవుల సంఖ్యలో ఇవి 80 శాతం కావడం విశేషం.



బిజినెస్

గృహ రుణాల ప్రాసెసింగ్ ఫీజుపై రాయితీ

- ఎస్‌బీఐ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ దిగ్గజ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) గృహ రుణ ప్రాసెసింగ్ ఫీజుపై డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ప్రాసెసింగ్ ఫీజులో 50-100 శాతం వరకు తగ్గింపును ఇస్తున్నట్లు పేర్కొంది. ఈ ఆఫర్ ఆగస్ట్ 31 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించింది. సాధారణ గృహ రుణం, టాప్ అప్ రుణాలకు 50 శాతం వరకు రాయితీ అందిస్తున్నట్లు పేర్కొంది. కనీస ప్రాసెసింగ్ ఫీజు రూ.2వేలు, గరిష్ఠంగా రూ.5వేలు ఉంటుంది. రీసేల్, రెడీ టు మూవ్ ప్రాపర్టీలకు అయితే 100 శాతం వరకు రాయితీ పొందవచ్చని తెలిపింది. అదే విధంగా గృహ రుణాలపై వడ్డీ రేటులోనూ తగ్గింపును ఇస్తున్నట్లు వెల్లడించింది. సిబిల్ స్కోర్ ఆధారంగా గరిష్ఠంగా 45 బేసిస్ పాయింట్లు రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపింది.

డిమార్ట్‌కు రూ.659 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : ప్రముఖ రిటైల్ చెయిన్ డిమార్ట్ మాతృసంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 2.46 శాతం వృద్ధితో రూ.658.71 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. వస్త్రాలు, సాధారణ ఉత్పత్తుల అమ్మకాల్లో తగ్గుదల మార్జిన్లపై ప్రభావం చూపిందని ఆ సంస్థ పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.642 కోట్ల లాభాలు ఆర్జించింది. గడిచిన ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 18.20 శాతం పెరిగి రూ.11,86544 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం వ్యయాలు 19.74 శాతం పెరిగి రూ.11,006.92 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో కొత్తగా మూడు స్టోర్లను తెరవడంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 327కు చేరాయి.

పోరాట కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా

- ఐదు స్థానాల్లో మూటింట గెలుపు

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్షాలు గతంతో పోలిస్తే బాగా పుంజుకున్నాయి. పోరాటాల కేంద్రంగా నిలిచిన పంచమి హటగఛ బొగ్గు క్షేత్రం (పిహెచ్‌సిబి) పరిధిలో ఎర్రజెండా రెపరెపలాడింది. పిహెచ్‌సిబి పరిధిలో ఆదివాసీలకు కేటాయించిన మొత్తం 5 గ్రామ పంచాయితీ స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు 3 స్థానాల్లో విజయం సాధించారు. అలాగే మరో పోరాట క్షేత్రమైన భర్కత గ్రామ పంచాయత్‌లో 17 స్థానాలకు గాను 6 స్థానాల్లో సిపిఎం గెలుపొందింది. పాలకపక్షాలు ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా ఐక్య ప్రజా పోరాటాలదే అంతిమ విజయమని సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ ఈ సందర్భంగా ప్రజలకు అభినందనలు తెలిపింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆ పార్టీ ఒక పోస్టు చేసింది.

కాలుష్య కారక వాయువులపై యావత్ ప్రపంచం దాడిచేయాలి

- యుఎన్ వాతావరణ చర్చల విభాగ చీఫ్ పిలుపు

బ్రస్సెల్స్ : ప్రపంచంలోని అన్ని ప్రాంతాలు, రంగాల్లో కాలుష్యకారక వాయువులను తగ్గించడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ సమస్యను పరిష్కరించాలని ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి వాతావరణ చర్చల విభాగ అధిపతి సుల్తాన్ అల్ జబర్ ప్రభుత్వాలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు పిలుపిచ్చారు.

తొలి కక్ష్యను పెంచే విన్యాసం విజయవంతం

చంద్రయాన్ 3 : ఇస్రో శాస్త్రవేత్తల వెల్లడి

బెంగళూరు / తిరువనంతపురం : చంద్రయాన్-3 అంతరిక్ష నౌక తొలి కక్ష్యను పెంచే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించినట్టు ఇస్రో శనివారం తెలిపింది. అంతరిక్ష నౌక ఆరోగ్యం అంతా భేషుగ్గా ఉందని ఇస్రో సోషల్ మీడియా పోస్టులో పేర్కొంది. మలి ఘట్టంలో వ్యోమనౌకలోని థ్రస్టర్లను బెంగళూరులోని ఇస్రో కేంద్రం నుంచి మండించారు. చంద్రయాన్ ఇప్పుడు 73క్ష్మ41,726 కి.మీ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ఉందని అది తెలిపింది. అన్ని సజావుగా సాగితే 41 రోజులు ప్రయాణం అనంతరం ఆగస్టు 23న చంద్రుడిపై రోవర్ ప్రజ్ఞాన్ పరుగులు తీయనుంది. చంద్రయాన్ 3 వ్యోమనౌక పనితీరు 'మహాద్భుతం'గా ఉందని విక్రమ్ సారాబాయి అంతరిక్ష కేంద్రం (విఎస్‌ఎస్‌ఎస్) డైరెక్టర్ ఎస్ ఉన్నికృష్ణన్ నాయర్ చెప్పారు. తిరువనంతపురంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రయాన్ 3కి అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ 'అత్యంత కచ్చితత్వం'తో సమకూర్చారని తెలిపారు. 'నేడు (శనివారం) థ్రస్టర్లను మండించాం. చంద్రయాన్ 3 దిగ్విజయంగానే ముందుకు సాగుతోంది. ఆగస్టు 23న చంద్రుడిపై సజావుగానే దిగుతుంది' అని నాయర్ విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా సతీష్ దావన్ అంతరిక్ష కేంద్రం నుంచి దూసుకెళ్లిన ఎల్‌విఎం3 - ఎం4 వ్యోమనౌక చంద్రయాన్3ని 17 నిమిషాల్లోనే లక్షిత కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

యూఏఈతో రూపాయితో వాణిజ్యం

- ఆర్‌బీఐ, సీబీయూఏఈ ఒప్పందం
- ఇరు దేశాల మధ్య స్థానిక కరెన్సీలతో లావాదేవీలు

న్యూఢిల్లీ : భారత్, యునైటెడ్ అరబ్ ఎమరేట్స్ (యూఏఈ) దేశాల మధ్య ఇకపై స్థానిక కరెన్సీలో వాణిజ్యం సాగనుంది. ఇందుకోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యుఎఇ మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఇరు దేశాల మధ్య జరిగే వాణిజ్య వ్యవహారాలకు భారతీయ రూపాయి, యుఎఇ దిర్హమ్ (ఏఈడీ)లతో చెల్లింపులు చేయడానికి వీలుగా ఇరు సెంట్రల్ బ్యాంక్‌లు శనివారం అబుదాబిలో కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. దీంతో సరిహద్దు లావాదేవీలను మెరుగుపరచడం, చెల్లింపులను క్రమబద్ధీకరించడం, రెండు దేశాల మధ్య బలమైన ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటనలో పేర్కొంది.

భారత ప్రధాని నరేంద్ర మోడీ, యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ సమక్షంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యుఎఇ గవర్నర్ ఖలీద్ మహ్మద్ బలమా ఈ అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. కరెంట్ ఖాతా లావాదేవీలు, అనుమతించబడిన మూలధన ఖాతా లావాదేవీలను కవర్ చేసే లోకల్ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్ (ఎల్‌సిఎస్‌ఎస్)ను అమలు చేయడం దీని లక్ష్యం. రూపాయి, దిన్హార్‌తో విదేశీ మారకపు మార్కెట్‌ను సృష్టించడం, పెట్టుబడులను సులభతరం చేయడం, రెండు దేశాల మధ్య చెల్లింపులను క్రమబద్ధీకరించడం అంతిమ ఉద్దేశ్యం. యుఎఇలో నివసిస్తున్న భారతీయుల చెల్లింపులతో సహా, స్థానిక కరెన్సీల వాడకం లావాదేవీల ఖర్చులు, లావాదేవీల కోసం సెటిల్మెంట్ సమయాన్ని తగ్గిస్తుంది." అని ఆర్‌బిఐ పేర్కొంది.



ప్రధాని నరేంద్ర మోడీ, యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ సమక్షంలో ఒప్పందాలు మార్చుకుంటున్న శక్తికాంత దాస్, ఖలీద్ మహ్మద్ బలమా.

"భారత్‌లోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ), యుఎఇ యొక్క ఇన్‌స్టంట్ పేమెంట్ ప్లాట్‌ఫారమ్ (ఐపిపి) వంటి ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్స్ (ఎఫ్‌పిఎస్‌ఎస్) యొక్క ఏకీకరణతో సహా వివిధ అంశాలలో సహకరించడానికి కట్టుబడి ఉన్నాయి. భారతదేశం యొక్క స్ట్రక్చర్డ్ ఫైనాన్సియల్ మెసేజింగ్ సిస్టమ్ (ఎస్‌ఎఫ్‌ఎంఎస్) వంటి వారి చెల్లింపుల మెసేజింగ్ వ్యవస్థలను యుఎఇ యొక్క మెసేజింగ్ సిస్టమ్‌తో లింక్ చేసే అవకాశాన్ని అన్వేషిస్తూనే, రూపే స్విచ్, యుఎఇ స్విచ్ కనెక్ట్ చేయాలి." అని ఇరు సెంట్రల్ బ్యాంక్‌లు భావించాయి.

యుపిఐ-ఐపిపి లింకేజ్ ఏ దేశంలోనైనా వినియోగదారులకు వేగంగా, సౌకర్యవంతంగా, సురక్షితంగా, ఖర్చుతో కూడుకున్న క్రాస్-బోర్డర్ ఫండ్స్ బదిలీలను చేయడానికి వీలు కల్పిస్తుంది. కార్డ్ స్విచ్‌ల అనుసంధానం దేశీయ కార్డ్‌ల పరస్పర అంగీకారాన్ని, కార్డ్ లావాదేవీల ప్రాసెసింగ్‌ను సులభతరం చేస్తుంది. మెసేజింగ్ వ్యవస్థల అనుసంధానం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక అంశాలను సులభతరం చేయడానికి ఉద్దేశించబడింది." అని ఆర్‌బిఐ పేర్కొంది.

తుపాకీ లైసెన్సులలో యూపీ, జమ్మూ కాశ్మీర్ టాప్

- ఆర్టీఐ సమాచారంలో వెల్లడి

న్యూఢిల్లీ: దేశంలో తుపాకీ లైసెన్సులు యూపీ, కేంద్ర పాలిత ప్రాంతం (యూటీ) జమ్మూ కాశ్మీర్‌లలో అధికంగా ఉన్నాయి. లైసెన్స్ పొందిన తుపాకీ హోల్డర్ల విషయంలో యూపీ మొదటి స్థానంలో నిలవగా, జమ్మూకాశ్మీర్ రెండో స్థానంలో ఉన్నది. దేశంలో జారీ చేయబడిన తుపాకీ లైసెన్స్‌ల సంఖ్యలో కూడా ఇవి ముందుండటం గమనార్హం. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద ఈ విషయం వెల్లడైంది.

అత్యధిక తుపాకీ లైసెన్స్‌దారులతో పంజాబ్ మూడో స్థానంలో ఉన్నది. 2016 నుంచి 2023 మధ్య కాలంలో అత్యధిక సంఖ్యలో తుపాకీ లైసెన్స్‌లను జారీ చేసిన 10 రాష్ట్రాలు, యూటీలలో.. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, యూపీ, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర, మణిపూర్, నాగాలాండ్‌లు ఉన్నాయి. 2016లో యూపీ, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, కర్నాటక, మహారాష్ట్ర, బీహార్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు అత్యధిక సంఖ్యలో తుపాకీ లైసెన్సులను కలిగి ఉన్నాయి.

జమ్మూకాశ్మీర్‌లో తుపాకీ లైసెన్స్‌ల జారీపై 2018లో నిషేధం విధించగా.. 2023లో దీన్ని ఎత్తివేశారు. రాజస్థాన్ పోలీసుల యాంటీ టెర్రర్ స్క్వాడ్ (ఏటీఎస్) జరిపిన దర్యాప్తులో గన్ లైసెన్స్ రాకెట్ వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో నిషేధం విధించబడింది. అయినప్పటికీ 2016 నుంచి 2023 మధ్య కాలంలో జారీ చేసిన తుపాకీ లైసెన్స్‌ల సంఖ్య 1,30,914తో దేశంలోనే అగ్రగామిగా ఉండటం గమనార్హం. ముఖ్యంగా నిషేధం అమలులో ఉన్నందున, లైసెన్సులు 2016 నుంచి 2018 మధ్య తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు మాత్రమే జారీ చేయబడ్డాయి. ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో తుపాకీ లైసెన్సు హోల్డర్ల సంఖ్య 5,00,105గా ఉన్నది. ఈ ఏడాది జూన్ 20 నాటికి దేశవ్యాప్తంగా 37.7 లక్షల యాక్టివ్ తుపాకీ లైసెన్స్‌లు ఉన్నాయని తేలింది. దేశంలో అత్యధిక సంఖ్యలో తుపాకీ లైసెన్సులు ఉన్న ఏకైక కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ కాగా, లక్షద్వీప్‌లో జీరో లైసెన్స్‌లు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ తర్వాతి స్థానంలో (ఈ ఏడాదికి సంబంధించి) చండీగఢ్, ఢిల్లీ, లఢఖ్, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ లు ఉన్నాయి.

యూపీలో ప్రస్తుతం 1,329,584 మంది లైసెన్స్‌దారులు ఉన్నారు. అంతకముందు ఈ సంఖ్య 1,277,914గా ఉన్నది. దీనిలో పెరుగుదల 51,670 కావటం గమనార్హం. యూపీలో యోగి హయాంలో, ఉ 51,670 లైసెన్సులు జారీ చేయబడ్డాయి. యూపీలో లైసెన్సుల జారీని 2018 వరకు నిషేధించారు.

రాష్ట్రంలో రాష్ట్ర పోలీసు బలగాలు కలిగి ఉన్న ఆయుధాల సంఖ్య కంటే వ్యక్తులకు జారీ చేయబడిన ఆయుధాల లైసెన్సుల సంఖ్య ఐదు రెట్లు ఎక్కువ అని కోర్టు ఒక సందర్భంలో వెల్లడైంది. యూపీలో ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నదని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, దేశంలో బీజేపీ పాలనలోనే ఈ గన్ సంస్కృతి ఎక్కువగా పెరిగిపోయిందని చెప్పారు.

విద్యార్థులకు యూనిఫాం కష్టాలు

- బడులు మొదలై 3 నెలలైనా తప్పని తిప్పలు
- పుస్తకాల కోసమూ ఎదురు చూపులే
- యూపీలోని ప్రభుత్వ బడుల్లో ఇబ్బందులు
- యోగి సర్కారు తీరుపై చిన్నారుల తల్లిదండ్రుల ఆగ్రహం

లక్నో: యూపీలో ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు కష్టాలు తప్పటం లేదు. యూనిఫాం, పుస్తకాలు వారికి అందలేదు. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు యూనిఫాం లేకుండానే తరగతులకు హాజరవుతుండటం గమనార్హం. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రాథమిక పాఠశాలలకు కొత్త అకడమిక్ సెషన్ ఏప్రిల్ 1న ప్రారంభమైంది. అయినప్పటికీ, యోగి సర్కారు ప్రాథమిక పాఠశాలలు (1 నుండి 5 తరగతులు), ప్రాథమికోన్నత పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలకు డబ్బును బదిలీ చేయడంలో విఫలమైంది. ఇదిలా ఉంటే మొదటి టర్మ్ పరీక్షలు ఇంకా నెలరోజులు మాత్రమే ఉండటం గమనార్హం.

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల జాతీయ స్థాయి సంస్థ రాష్ట్రీయ షేక్‌శిక్ మహాసంఘ్ (ఆర్‌ఎస్‌ఎం) జాతీయ ప్రతినిధి వీరేంద్ర మిశ్రా మాట్లాడుతూ.. "ఈ పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం పంపే డబ్బు కోసం ఎదురు చూస్తున్నారు. కానీ దాని గురించి ఎటువంటి సమాచారమూ లేదు" అని అన్నారు. 2021లో షర్టులు, ప్యాంటు (రెండు సెట్లు), స్వెటర్లు, షఉలు, సాక్స్‌లు, స్కూల్ బ్యాగ్‌తో సహా యూనిఫాంల కొనుగోలు కోసం విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలకు రూ.1,200 జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే నేటికీ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ బదిలీ కోసం ఎదురుచూస్తున్నారు.

శీతాకాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు.. నిధుల కొరత కారణంగా స్వెటర్లు, బూట్లు, సాక్స్ లేకుండా తరగతులకు హాజరుకావలసి వస్తున్నది. రాష్ట్రంలోని ఈ పిల్లలలో ఎక్కువ మంది పేద కుటుంబాలకు చెందినవారే కావటం గమనార్హం. కాగా, రాష్ట్రంలోని లఖింపూర్, బహ్రైచ్, సీతాపూర్, బల్లియా, అజంగఢ్‌లతో సహా అనేక పాఠశాలలకు కొత్త సెట్‌ల పుస్తకాలు చేరలేదు. కొత్త పుస్తకాలు లేకపోవడంతో గతేడాది విద్యార్థులు ఇచ్చిన కొన్ని పాత పుస్తకాలను ఉపాధ్యాయులు వినియోగించుకుంటున్నా చాలా వరకు చిరిగిపోయాయి. కొత్తగా పాఠాలు బోధించడం ఇబ్బందిగా మారిందని ఉపాధ్యాయులు వెల్లడించారు.

ప్రాథమిక విద్యా శాఖ రికార్డుల ప్రకారం.. యూపీలోని 1.58 లక్షల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సుమారు 1.87 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ జరిగేలా చూడాలని ఆ శాఖ అధికారులు, ప్రచురణకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేదీ వరకు గడువు విధించింది. అయితే గడువులోగా ప్రచురణకర్తలు విఫలమవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో యోగి సర్కారు నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సూపుడు వేలు సూర్యుడు

ఓటంటే ?
అక్షరం దిద్దని ఏలి ముద్రనా ?
ప్రయాణం అయిపోయినంక
పనికిరాకుండా పోయే ఎర్రబస్సు టికెట్టునా?
కాదు!
ఓటంటే ఆపద సమయంలో
అండగా నిలిసే కర్ణుడి కవచం...

ఆనాడు శ్రీ కృష్ణుడెత్తిన గోవర్ధన పర్వతం
ఎన్ని ప్రాణాలకు రక్షణగా నిల్చిందో
తెలియదు కాని
ఈనాడు బాబా సాహెబ్ చేతిలోని రాజ్యాంగం
ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిల్చింది...

ఎవరి బతుకులు ఎట్ల మొలిసినయో
మా కుటుంబమయితే ఓటర్ లిస్టులో
పేర్లు నమోదు జేస్కునప్పటి నుండే
పూత పూసి కాతగాసింది...

బల్బాగా బల్సిన దొడ్డుపలుకుల కాయకే కదా
ఎక్కువ డిమాండ్! ఎట్లంటావా ?

పాలేరుగాళ్ళు కోటల అడుగువెట్టుడే నిషేధం
అట్లాంటిది మీ కోడెవొచ్చి
మాయావు మీద ఎక్కుతదా
దానికి ఎన్ని గుండెర్రా అని
వొళ్ళంతా వాతలు వెట్టి,
కారం సల్లిన గా దొరగాడు
గీ పొద్దు ఓట్లకై మా ఇంటి గడప దొక్కిండు
మా బతుకులు మారినయి



మా యాల్విషన్ పెరిగిందని సెప్పడానికి
గింతకంటే గొప్ప ఇషయం ఏముంటది సెప్పు?

బ్రహ్మ రాసిన రాతల్ని
తిప్పిరాయగల అస్త్రం ఒక్క ఓటు హక్కేనని
కొటింట్ల బతికే మట్టి బుర్రలకు
ఇంకెప్పుడు ఎలుగుతదో...

ఓటుతోని
ఏలెత్తిసూపే ధైర్యం తెచ్చుకుంటరనుకుంటే
ఆస్థానపు తెల్ల కుందేళ్ళ దగ్గర
వేలుని ఐదేండ్ల వరకు కుదవవెట్టింర్రు
బతుకంతా ఎంగిలి మెతుకులు
ఏర్కతినుడుతోనే సరిపోయింది.!
మరీ వొండుకతినేదెన్నడు ?

ఓటంటే నలిపితే నలిగే కాగితపు ముక్క కాదు
దేశ బహుటాను ఎగరేసే నీలిరంగు పిట్ట అని
సాటింపేయా ఊరూర సూపుడు వేలు
సూర్యుడై ఉదయించాలి...

- తలారి సతీష్ కుమార్



రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. అయ్యతో కలిసి మేకలు కాసేటోడు. అంతలోనే తండ్రి మరణంతో దుర్భర జీవితం. తల్లి కూలికెళ్తేనే అన్నం. బడిలో ఇచ్చే మూడు కిలోల బియ్యం కోసం ఎనిమిదేండ్ల వయసులో తొలిసారి బడి బాట పట్టిండు. ఆ బియ్యం కడుపు నింపితే... బడిలో నేర్పిన అక్షరం నేడు బతుకు నింపుతోంది. సమాజాభివృద్ధికి అత్యంత కీలకమైనవి విద్య, వైద్యం. చదువుకోవడానికి తాను పడ్డ కష్టం మరొకరు పడకూడదని, చదవాలన్న ఆసక్తి ఉండి ఆర్థిక స్తోమత లేని వారికి ఇప్పుడు అతడు ఓ చేయూత.. ఆసుపత్రి పెట్టి ఎందరో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాడు. మరెందరికో ఉపాధి మార్గమవుతున్నాడు. మరికొందరికి తానే ఉపాధి అవుతున్నాడు. సమాజానికి ఉపయోగ పడితేనే తన చదువుకు సార్థకత అంటున్న వట్టిమర్తి యువకుడు నర్రా సుఖేందర్ రెడ్డి పరిచయం అతని మాటల్లోనే..



నిరుపేదల నేస్తం

నర్రా సుఖేందర్ రెడ్డి

narra fundation

మాది నల్గొండ జిల్లా వట్టిమర్తి. అమ్మ సుజాత, నాయన రామిరెడ్డి, నేను... ఇదే నా కుటుంబం. ఒకే ఒక్క గది ఉన్న రెకులిల్లు... అలుకు నేల. కరెంట్ కూడా లేదు. మాతో పాటు మా మేకల మంద కూడా ఆ గదిలోనే ఉండేవి. నాయనతో పాటు నేను కూడా మేకలు కాసేటోడ్ని. ఎనిమిదేండ్లు వచ్చే వరకు బడి అంటే ఎరుగను. అప్పుడు మా ఊళ్లో అనంతరెడ్డి అనే ఉపాధ్యాయుడు రోజు మేకల మందును అదిలిస్తూ తిరిగే నన్ను చూసి... చదువు విలువ చెప్పి ప్రభుత్వ పాఠశాలకు పంపారు. అప్పట్లో బడికి పోయె పిల్లలకు మూడు కిలోలు బియ్యం ఇచ్చేటోళ్లు. ఆ బియ్యం మా కుటుంబం ఆకలి తీర్చేవంటే ఎవరూ నమ్మరు. కానీ, అదే వాస్తవం. కరెంట్ కూడా లేకపోవడంతో వీధి దీపాల వెలుగులో చదువుకున్నాను. ఐదో తరగతి సర్వేల్ గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. అక్కడ 7వ తరగతిలో 551 మార్కులు తెచ్చుకొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాను. అక్కడ ఉపాధ్యాయులు అందించిన సహకారం మరువలేనిది. అక్కడే క్రీడల్లో శిక్షణ ఇచ్చారు. ఎన్.సీ.సీ క్యాండిడేట్‌గా మంచి గుర్తింపు వచ్చింది. జాతీయ స్థాయిలో 100 మీ. అథ్లెటిక్స్ ప్రథమ స్థానం. టెన్నికాయిట్‌లో నేషనల్ లెవెల్‌లో గోల్డ్ మెడల్ సంపాదించుకున్న. అదే సమయంలో చదువును ఏ మాత్రం నిర్లక్ష్యం చేయలేదు. మరింత పట్టుదల పెరిగింది. దానితో పదో తరగతిలో కూడా 557 మార్కులతో ప్రభుత్వ గురుకుల పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించాను. మంచి మార్కులు రావడంతో నల్గొండలో ఉన్న గౌతమి జూనియర్ కళాశాల నాకు ఇంటర్మీడియట్‌కు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇచ్చారు. ఇంటర్‌లో కూడా మంచి మార్కులు రావడంతో పాటు, ఎంసెట్‌లో కూడా మంచి ర్యాంకు వచ్చింది. బిటెక్, ఎంటెక్ కూడా ఎలాంటి ఆర్థిక భారం పడకుండా పూర్తి చేశాను. హైదరాబాద్‌లో చదువుకుంటూనే అమీర్‌పేట, మైత్రీవనం, ఎస్.ఆర్.నగర్ కోచింగ్ సెంటర్ల దగ్గర కరపత్రాలు పంచే వాణ్ని. దీనితో పాటు ట్యూషన్స్ చెప్పడం, చిన్న చిన్న జాబ్స్ చేసుకుంటూ నా కాళ్ళపై నిలబడ్డాను. నేను ఏడో తరగతిలో ఉండగానే నాన్న అకాలమరణం చెందడంతో అమ్మపై కుటుంబ భారం పడింది. నేను హాస్టల్‌లో ఉండి చదువుకున్నా, అమ్మ కూలీకి వెళ్లక తప్పని పరిస్థితి. అలా ఆమె జీవితం ఆమె బతికింది.

అమ్మ

చిన్నప్పుడే నాన్న చనిపోవడంతో నాకు అమ్మ... అమ్మకు నేనుగానే బతికాం. తాను విస్తా అనే కంపెనీలో కూలీ పని చేసేది. జీవితాంతం తాను సంపాదించుకొని బతికిందే తప్ప ఎవరిపైనా ఆధారపడింది లేదు. చివరి వరకు ఒకరికి భారం కాకుండానే గతేడాది డిసెంబర్‌లో మాకు దూరమైంది. నా భార్య కూడా అమ్మను అమితంగా ప్రేమించేది. ఆమె మరణం మా కుటుంబానికి పెద్ద లోటు. నేడు నేనే ఒకరికి పెట్టే స్థితిలో ఉండటం చూసి అమ్మ చాలా సంతోషపడుతుండేది.





జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనడానికి నా జీవితమే ఒక ఉదాహరణ. చిన్నప్పటి నుంచి చదువులో ముందుండే నేను... ఆ చదువునే ఆయుధంగా చేసుకుని సమాజంలో అల్లుకున్న చీకట్లను చీల్చుకుంటూ విద్యా వంతులను సమాజానికి అందించాలన్న సంకల్పంతో ముందుకు అడుగేశాను. ఎంటెక్ పూర్తిచేసి ఎవీసీఆర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జాయిన్ అయ్యాను. అలా నేను సంపాదించిన ప్రతి రూపాయిలో సగం విద్య, వైద్యంకు ఖర్చు పెట్టాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. ఆ ప్రకారమే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకున్నాను.

కొత్త ఉషస్సు

చదువుకుంటూనే పిల్లలకు ట్యూషన్లు చెప్పడం, కరపత్రాలు పంచడం చేస్తూ నా ఖర్చులు నేనే సంపాదించుకున్న. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మరొకరి చదవుకు సహాయం చేసేవాణ్ణి. అక్కడ ఉద్యోగం చేస్తూనే పసిఫిక్ సొల్యూషన్స్ అనే చిన్న కోచింగ్ సెంటర్ పెట్టుకున్నా... అతి తక్కువ ఫీజు తీసుకుని కంప్యూటర్ లాంగ్వేజ్ కోర్సు, సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చే వాణ్ణి. ఒక్కొక్క బ్యాచ్‌లో 150 మందికి పైగా విద్యార్థులుండేవారు. క్రమంగా కోచింగ్ సెంటర్‌కు ఆదరణ పెరిగింది. విద్యార్థులు దాదాపు 300 మంది అయ్యారు. దానితో ఉద్యోగం వదిలేసి ఇదే సెంటర్‌ను కొంతకాలం నడిపాను. 2016లో బిజినెస్ చేయాలన్న ఆలోచన వచ్చింది. నేను కూడబెట్టుకున్న సొమ్ముతో పాటు బ్యాంకు లోను తీసుకుని బిజినెస్ ప్రారంభించాను.

బిజినెస్ మ్యాన్

బిజినెస్ ప్రారంభించాలని ఆలోచనైతే ఉంది కానీ, ఏం చేయాలి? ఎలా చేయాలన్న సందేహాలు వెంటాడేవి. ఆ సమయంలో తరుణి సూపర్ మార్కెట్ అధినేత శాస్త్రిగారు సూపర్ మార్కెట్ పెట్టమని సలహా ఇచ్చారు. ఆయన సూచనల మేరకు ఈ బిజినెస్ ప్రారంభించాను. ఆయన నన్ను చాలా గైడ్ చేశారు. అలా 2016లో చర్లపల్లిలో సూపర్ మార్కెట్ ప్రారంభించాను. దాని ద్వారా పది మందికి ఉపాధి కల్పిస్తున్నాను. అక్కడితోనే సంతృప్తి పడలేదు. యువకులుగా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమని నా విశ్వాసం. అందుకే ఈ ఒక్క బ్రాంచ్‌తో సంతృప్తి పడలేదు. ఆ తర్వాత మౌలాలి, సీతాఫల్‌మండిలలో మరో రెండు బ్రాంచీలు ప్రారంభించాను. మంచి నాణ్యమైన సరుకులు అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నాం. ఈ మూడు బ్రాంచ్ లలో దాదాపు ముప్ఫై మంది పని చేస్తున్నారు. నాచారంలో రిషిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పెట్టి నిరుపేదలకు రాయితీ ఇస్తూ వైద్యం అందిస్తున్నాం.

కుటుంబం

2015లో రిషితతో వివాహం జరిగింది. మేమే ఒకరిని ఒకరం ఇష్టపడ్డాం. పెద్దలకు చెప్పి అందరి అంగీకారంతో పెండ్లి చేసుకున్నాం. తాను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం. నన్నే కాదు.. నా ఆశయాలను కూడా ఆమె ప్రేమిస్తోంది. వాటిని సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు సలహాలు సూచనలు ఇస్తూ, నాతో పాటు కలిసి నడుస్తోంది. మాకు ఇద్దరు పిల్లలు హిమాన్ష సుహన్ష. వాళ్లిద్దరి బాధ్యత కూడా ఆమె చూసుకుంటుంది.

సేవా కార్యక్రమాలు

నడిచి వచ్చిన దారి మర్చిపోకూడదు అన్నది ఫిలాసఫీ. జీవితంలో ఉన్నతంగా ఎదగడమంటే మన వల్ల మరో పది మందికి మేలు చేయడమే. అలా చేయలేనప్పుడు మనసు ఉన్నతంగా లేనట్లే. అందుకే మా నాన్న పేరు మీద నర్రా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాను. పేద విద్యార్థులకు చదువుకు కావాల్సిన సహాయసహకారాలు అందిస్తున్నాను. ప్రతియేటా దాదాపు మూడు లక్షల రూపాయలు ఇలా ఫీజులు కట్టడానికి ఉపయోగిస్తాం. దానితో పాటు పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, ఇతర అవసరాలు తీరుస్తున్నాం. కరోనా సమయంలో నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశాం. ఆ సమయంలో పోలీసులకు కూడా వాటర్ సప్లయ్ చేశాం. మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశాం. మెడికల్ క్యాంపులు పెట్టి పేదలకు ఉచిత వైద్యం, మందులు అందజేస్తున్నాం.

కృష్ణానగర్ కాలనీ ప్రెసిడెంట్‌గా

కృష్ణానగర్ కాలనీ ప్రెసిడెంట్‌గా 2019లో ఎన్నికయ్యాను. నాటి నుంచి నేటి వరకు స్థానిక శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం. కాలనీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు నా శాయశక్తులా కృషి చేస్తున్నాను. వరదల సమయంలో కాలనీలోని పేదలకు సరుకులు పంపిణీ చేశాం.

- మోహన్

ఆసుపత్రి

నా జీవిత భాగస్వామి రిషిత పేరుతో 2019లో నాచారంలో 25 బెడ్స్‌తో ఒక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ కట్టించాను. అందులో 13 మంది డాక్టర్లు వైద్యసేవలు అందిస్తున్నారు. మరో ఇరవైఐదు మంది స్టాఫ్ పని చేస్తున్నారు. అందులో పేదలకు వైద్యంతో పాటు, మందులు కూడా రాయితీ ఇస్తున్నాం. మా హాస్పటల్‌లో డెలివరీ అయి ఆడపిల్ల పుడితే వారికి 50 శాతం ఫీజు మాత్రమే తీసుకుంటాం. ఈ హాస్పటల్ నిర్వహణ మొత్తం మా శ్రీమతి రిషితానే చూసుకుంటారు.



మనసులో పొంగే పవిత్ర భావం ప్రేమ, పెద్దలను ఒప్పించే ధైర్యం లేక విలువల బంధంలో ఓడిపోతుంది. ప్రేమిస్తే చావేనా..? అనే తరహాలో ఈ మధ్య పరిస్థితులు కలవరపరుస్తున్నాయి. ఓవైపు చాలా మంది ప్రేమికులు జీవితంలో ఒక్కటై ప్రేమైక జీవనాన్ని అందుకుంటుంటే.. ఇంకొందరు. తమ ఇష్టాన్ని చిన్న చిన్న కష్టాలు దాటి గెలువలేక. కోరి తనువు చాలిస్తున్నారు. ప్రేమ బంధంలో తమ విలువను తెలియజెప్పేలా వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. అనాలోచితంగా, ఆవేశపూరితంగా తీసుకుంటున్న నిర్ణయాలతో కన్నవారికి కడుపుకోతను మిగులుస్తున్నారు. ప్రేమ పెండ్లీలపై విస్పష్టమైన అవగాహనలేని వయసులోనే దాని వెంట పరుగులు పెడుతూ బంగారుమయ జీవితాల్ని అర్థాంతరంగా ముగిస్తున్నారు. పరిణితి లోపించిన మనసుతో వీరు తీసుకునే నిర్ణయాలు అటు వ్యక్తిగత జీవితానికి కుటుంబాలకు దూరమయ్యే దుస్థితిని కల్పిస్తున్నాయి. యువత దృక్పథంలో రావాల్సిన మార్పులు.. తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల తీరుపై నవతెలంగాణ జోష్ కథనం.

మనసులు గెలవాలి

ఆందోళనకరమే..

ప్రేమ పండితే మంచిదే. వికటిస్తే జీవితాలను ముంచేస్తుంది. చదువు, ఉపాధి, ఉద్యోగంలో స్థిరపడ్డాక అనుభవించేది అసలైన లవ్వంటే నమ్మాల్సిందే. రెండు దశాబ్దాల కిందట అరుదైన సంఘటనలుగా కనిపించిన ప్రేమ వివాహాలు ఇప్పుడు నిత్యకృత్యాలుగా మారుతున్నాయి. ఇదే స్థాయిలో అఘాయిత్యాల పరంపర పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గడిచిన రెండేళ్లుగా అనేక ప్రేమజంటలు ఆత్మ హత్యలకు పాల్పడటం పరిస్థితి తీవ్రత తెలియజేస్తోంది.

ఓ యువకుడు వీడియోకాల్లో తాను ప్రేమించిన అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని కలత చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఒకరినొకరు ప్రేమించుకున్న ఈ ప్రేమికులు తమ పెండ్లికి పెద్దల అంగీకారం ఉండటం లేదనే సాకుతో ఒకరి తరువాత ఒకరు ప్రాణాల్ని వదలడం వారి కుటుంబాల్లో తీరని బాధనే మిగిల్చింది. లోకం పోకడ తెలుసుకునే వయస్సులోనే నిండు నూరేళ్లను నింపుకొన్నారు.

తల్లిదండ్రుల బాధ్యత ఇలా..

యుక్త వయస్సుకు వస్తున్న పిల్లల మనస్తత్వాలపై కన్నేసి ఉంచాలి. ప్రేమ పేరుతో ఉజ్వల భవిష్యత్తు పెడదారి పడుతున్న తీరుపై అవగాహన కల్పించాలి. స్నేహితుల ప్రభావం కారణంగా పెడదారులు పట్టే అవకాశం కౌమారదశలో ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి స్నేహితులతో మాట్లాడుతున్నారనే విషయమై గమనించాలి. ఉద్రేకంలో తీసుకున్న నిర్ణయాలతో ఎదురయ్యే ఇక్కట్లను గుర్తెరిగేలా పిల్లలకు మంచి మాటలు చెప్పి భవిష్యత్తులో స్థిరపడేలా లక్ష్యాల్ని నిర్దేశించాలి.

ధైర్యంగా నిలబడాలి

మానసిక పరిపక్వత లోపం వల్లనే ప్రేమికులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ప్రేమించిన వ్యక్తి దొరకాలనే భావోద్వేగంలో విపరీతమైన నిర్ణయాల్ని తీసుకుంటున్నారు. ప్రేమను గెలిపించుకునేలా ధైర్యం ఉండాలి. ఇన్నాళ్లు నీ ఎదుగుదలకు తోడ్పడిన కన్న తల్లిదండ్రుల దగ్గర కూడా నీ ప్రేమ నిలబడాలి.



పంచవలసిన రొట్టెలు!

రంగులెలిసి పోతున్న గోడల మీద
పెచ్చులూడుతున్న జ్ఞాపకాలు

లోయలోకి జారిన జ్ఞాపకాల్లో
నిశ్శబ్దంగా ప్రతిధ్వనిస్తూ
నిన్నా మొన్నటి ఉత్సవాల చప్పట్లూ...
ఉద్యమ నినాదాలూ...

నిశి రాత్రులకు వ్యతిరేకంగా పోరాడిన
దీపాల కళ్ళకింద
ముసురుకుంటున్న చీకటి వలయాలు

వసంతాలు పూసిన వాకిలి నిండా
నిర్లిప్తంగా
రాలిపడుతున్న ఎండుటాకులు

దూరం పెరుగుతున్న
ఉదయాస్తమయాల మధ్య
దిగులు మబ్బుల నీడలు

కంటి గూటిని ఖాళీ చేసి
వెళ్లిన పోయిన
కలల పిట్టలు

క్యాలెండర్‌కు నీరసంగా వేలాడుతూ
రోజులూ... నెలలూ...
కీళ్ళ నొప్పులతో కదలలేక
అవస్థపడుతున్న గోడ గడియారం

లేచి నిలబడడానికే
శక్తిని కూడగట్టుకుంటున్న ప్రవాహం
ఇసుక దిబ్బ మీద
ఆయాస పడుతున్న జీవనది

రేవులో ఎదురుచూస్తున్న
నిస్సహాయ ప్రయాణికుల దాకా
చేరుకోలేక తల్లడిల్లుతున్న నావ

ఒక్కొక్క అవయవం
ఆయుధాన్ని జారవిడుస్తున్నా
ఓటమికి తలవంచని ఊపిరి
పొయ్యిని రాజేస్తూనే ఉంది
ఇంకా పంచాల్సిన రొట్టెల కోసం!

- రహీమొద్దీన్, 9010851085